RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :255 శుక్రవారం , జనవరి 09, 2026, పేజీలు -20 వెల :5/-



# ఉపాధి పథకం రద్దు దుర్మార్గ చర్య

## పేదల పొట్టకొట్టే యత్నం చేసిన మోడీ

●అధికారం ఉందని మోడీ ఇష్టారీతి నిర్ణయాలు

●ఉపాధితో పేదరిక నిర్మూలనకు అడుగులు

●పంచాయితీ ఎన్నికల మాదిరే మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం

●కార్యకర్తలకు సిఎం రేవంత్ రెడ్డి పిలుపు



తెలంగాణ పత్రిక ప్రతినిధి : పేదలపై కక్షతో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్నే మారుస్తారా అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. నిబంధనల మార్పు ముసుగులో పథకాన్ని శాశ్వతంగా సమాధి చేయడానికి కుట్ర చేస్తున్నారన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన పీసీసీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. అధికారం ఉందని మోదీ ప్రభుత్వం ఇష్టారీతిన వ్యవహరిస్తామంటే అంగీకరించం అని అన్నారు. మెజారిటీ ఉందని చట్టసభలను వినియోగించి పేదలను అణచివేస్తామంటే కుదరదు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రను అడ్డుకోవాల్సిన సమయమిదని అన్నారు. ఈ పథకంతో ఎన్నో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. 2024 ఎన్నికల్లో 400 సీట్లు ఇవ్వాలని -మిగతా2లో



# మహిళా మంత్రులకు కెసిఆర్ ఆత్మీయ స్వాగతం

చీరసారెతో దంపతుల సత్కారం

యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న కెసిఆర్

మేడారం ఆహ్వాన పత్రికి అందచేసిన మంత్రులు

తెలంగాణ పత్రిక ప్రతినిధి : ఎర్రవెల్లిలోని తన నివాసానికి వచ్చిన మహిళా మంత్రులను భారత రాష్ట్రసమితి అధినేత కేసీఆర్ ఆత్మీయంగా పలకరించారు. అతిథి మర్యాదలతో పసుపు, కుంకుమ, చీర, తాంబూలాలతో సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర మంత్రులు సీతక్క, కొండా సురేఖ గురువారం కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి.. మేడారం జాతర ఆహ్వాన పత్రికను అందజేశారు. మేడారం ప్రసాదం అందజేసి.. మరి కొద్ది రోజుల్లో ప్రారంభం -మిగతా2లో

# మున్సిపల్ ఎన్నికలతో కాంగ్రెస్ సన్నద్ధం

●మరోమారు ప్రజల్లోకి వెళ్లేలా ప్రణాళికలు

●ఉమ్మడి జిల్లాల్లో భారీ బహిరంగ సభలకు ప్లాన్

●ఫిబ్రవరి 3 నుంచి 9 వరకు సభల నిర్వహణ

●సభల నిర్వహణ బాధ్యత మంత్రి పొంగులేటికి అప్పగింత

తెలంగాణ పత్రిక ప్రతినిధి : రాష్ట్రవ్యాప్తంగా మూడు దశల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. మరికొన్ని రోజుల్లో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో సైతం ప్రభంజనం సృష్టించాలని కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అలాగే ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టే లక్ష్యంతో అధికార కాంగ్రెస్ పార్టీ సంచలన నిర్ణయం తీసుకుంది. తెలంగాణలోని తొమ్మిది ఉమ్మడి జిల్లాల్లో భారీ బహిరంగ సభలు నిర్వహించనుంది. ఫిబ్రవరి 3 నుంచి 9వ తేదీ వరకు ఈ బహిరంగ -మిగతా2లో

# హెచ్‌టి పత్తి విత్తనాలను అడ్డుకోండి

రాష్ట్రంలోకి రాకుండా చర్యలు తీసుకోండి

టాస్క్ ఫోర్స్ టీమ్‌లతో నిఘా ఏర్పాటు

అధికారులకు మంత్రి తుమ్మల దిశానిర్దేశం




తెలంగాణ పత్రిక ప్రతినిధి : రాష్ట్రంలో అనధికారకంగా, అనుమతిలేని పత్తి విత్తనాల ప్యాకెట్ల అమ్మకాలను అరికట్టాలని మంత్రి తుమ్మల నాగేశ్వర

# దమ్ముంటే ఖమ్మం జిల్లాలో పోటీ చెయ్

## కేటీఆర్ కు పొంగులేటి సవాల్



నిన్న ఖమ్మం జిల్లాలో పర్యటించిన కేటీఆర్

ఖమ్మం జిల్లాలో గెలవడం మీ నాన్న వల్లే కాలేదని ఎద్దేవా

మీ ఇంట్లో ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని వ్యాఖ్య

తెలంగాణ పత్రిక ప్రతినిధి : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఛాలెంజ్ విసిరారు. దమ్ముంటే ఖమ్మం జిల్లాలో పోటీ చేయాలని సవాల్ చేశారు. జిల్లా పర్యటనకు వచ్చి గొప్పలు చెప్పడం మానుకోవాలని చెప్పారు. కేటీఆర్ నిన్న ఖమ్మం జిల్లాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఈ పర్యటనపై పొంగులేటి స్పందిస్తూ కేటీఆర్ పై విమర్శలు గుప్పించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గెలవడం మీ నాన్న తరం కాలేదు... నీ వల్ల ఏమవుతుందని -మిగతా2లో

# కృష్ణా జలాలపై పదేపదే రాజకీయాలు

●పాలమూరు-రంగారెడ్డికి విభజన చట్టంలో ప్రతిపాదన ఏదీ ●పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని తోడితే కెసిఆర్ ఏం చేశారు ●కెసిఆర్ 229 టిఎంసిలు చాలని సంతకం పెట్టలేదా? ●బేసిన్లు లేవు..భేషజాలు లేవన్నదే కెసిఆర్ ●జగన్‌తో కలసి ఏం మాట్లాడారో బయటపెట్టాలి ●ఆనాడు మేం నిలదీస్తే విమర్శలు చేశారు ●మీడియా సమావేశంలో బండి సంజయ్ ఘాటు వ్యాఖ్యలు -వివరాలు2లో-



# మోకిల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

-చెట్టును ఢీకొన్న విద్యార్థుల కారు

-నలుగురు ఇక్ఫయ్ విద్యార్థుల దుర్మరణం

తెలంగాణ పత్రిక ప్రతినిధి : రంగారెడ్డి జిల్లాలో గురువారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టి బోల్తాపడటంతో నలుగురు విద్యార్థులు మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. హైదరాబాద్ ఇక్ఫాయి యూనివర్సిటీ విద్యార్థులు శ్రీ నిఖిల్, సూర్యతేజ, సుమిత్, రోహిత్, నక్షత్ర కలిసి కోకాపేటలో పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నారు. -మిగతా2లో




## లబ్దిదారులకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందించిన గుత్తా

-వివరాలు2లో-

# నకిలీ ప్రభుత్వ ఉద్యోగాలతో మోసం

ఆరు రాష్ట్రాల్లో ఏకకాలంలో ఇడి దాడులు

ఇడి దాడులపై మండిపడ్డ బెంగాల్ సిఎం మమత



తెలంగాణ పత్రిక ప్రతినిధి : ఒక వ్యవస్థీకృత ముఠా నిర్వహిస్తున్న నకిలీ ప్రభుత్వ ఉద్యోగాల కుంభకోణానికి సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గురువారం ఆరు రాష్ట్రాల్లో సోదాలు జరిపింది. బీహార్‌లోని ముజఫర్‌పూర్, మొతిహారి, పశ్చిమబెంగాల్‌లోని కోల్‌కతా-మిగతా2లో

# భారత్‌పై పేలనున్న మరో బాంబ్

ఏకంగా 500 శాతం సుంకాల వింధింపునకు రెడీ

బిల్లును సిద్ధం చేసిన అమెరికా



తెలంగాణ పత్రిక ప్రతినిధి : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై మరో బాంబు వేసేందుకు రెడీ అవుతున్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందనే కారణంతో భారత్‌పై ఏకంగా 500 శాతం సుంకాలు విధించేందుకు సుముఖత వ్యక్తం చేశారు. -మిగతా2లో

# నిరుద్యోగులపై దమనకాండ దారుణం

2

## కాంగ్రెస్‌కు ఎటిఎంగా సింగరేణి

సింగరేణిని పరిరక్షించుకోవాలి

టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షుడు కొప్పుల ఈశ్వర్

తెలంగాణ పత్రిక ప్రతినిధి : సింగరేణి సంస్థను కాంగ్రెస్ ప్రభుత్వం ఏటీఎంగా వాడుకుంటూ నిధుల దుర్వినియోగానికి పాల్పడుతుందని టీబీజీకేఎస్ గౌరవ



అధ్యక్షుడు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. తెలంగాణ ప్రజల ఉజ్వల భవిష్యత్‌కు

2

## దమ్ముంటే ఖమ్మం జిల్లాలో పోటీ చెయ్: కేటీఆర్ కు పొంగులేటి సవాల్

**-మొదటిపేజీ తరువాయి :** రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఆరు నెలలకే ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు ప్రయత్నించారని పొంగులేటి మండిపడ్డారు. ప్రభుత్వం జోలికి వస్తే కాంగ్రెస్ పార్టీ పవర్ ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు. కేటీఆర్ మతి భ్రమించి రాహుల్ గాంధీ, గాంధీ కుటుంబంపై మాట్లాడుతున్నారని, సూర్యుడి పైకి ఉమ్మితే అది తిరిగి తన ముఖం మీదే పడుతుందని గమనించాలని అన్నారు. అవినీతి, దోపిడీలకు పేటెంట్‌గా ఉన్న కల్వకుంట్ల ఫ్యామిలీ గాంధీ కుటుంబం గురించి మాట్లాడటం సరికాదని మండిపడ్డారు. జాతీయ నాయకుడిని విమర్శిస్తే తాను కూడా జాతీయ నాయకుడినవుతానని తాపత్రయపడటంలో తప్పులేదు కానీ ఆశకు హద్దు ఉండాలని అన్నారు. ఎన్నికల్లో వరుసగా దెబ్బలు తిన్నా బుద్ధి తెచ్చుకోకుండా అవాకులు చెవాకులు పేలుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. "మీరు రెఫరెండం అని చెప్పిన ఎన్నికల్లోనే ప్రజలు గూబ గుయ్యిమనిపించారు. జూబ్లీహిల్స్, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తీర్పు ఇచ్చారు. ఇప్పుడు రాబోయే మున్సిపల్ ఎన్నికలను సెమీ ఫైనల్స్ అంటున్నారు... దేనికి సెమీ ఫైనల్?" అంటూ ప్రశ్నించారు.

## లబ్దిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందించిన గుత్తా

**-మొదటిపేజీ తరువాయి :** నల్లగొండ క్యాంప్ కార్యాలయంలో 41 మంది లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా మంజూరు అయిన రూ.12.50 లక్షల విలువ గల చెక్కులను తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గురువారం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందన్నారు. సీఎంఆర్ఎఫ్ పథకం చాలా ఉపయోగకరమైన పథకమని, ఈ పథకం ద్వారా పేద ప్రజలకు ఎంతో లబ్ది చేకూరుతుందన్నారు. అర్హులైన వారందరు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు.

## నకిలీ ప్రభుత్వ ఉద్యోగాలతో మోసం

**-మొదటిపేజీ తరువాయి :** బీహార్‌లోని ముజఫర్‌పూర్, మొతిహరి, పశ్చిమబెంగాల్‌లోని కోల్‌కతా, కేరళలోని ఎర్నాకులం, పండలం, అదూర్ మరియు కోడూర్, తమిళనాడులోని చెన్నై, గుజరాత్‌లోని రాజ్‌కోట్, ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్, ప్రయాగ్‌రాజ్ మరియు లక్నోలోని 15 ప్రదేశాల్లో సోదాలు కొనసాగుతున్నట్లు ఇడి అధికారులు తెలిపారు. భారతీయ రైల్వేలో మొదట ఈ కుంభకోణాన్ని గుర్తించినప్పటికీ, అటవీ, పోస్ట్, ఐటి, హైకోర్టు, ప్రజా ప్రనుల శాఖ, బీహార్ ప్రభుత్వం, ఢిల్లీ అభివృద్ధి అథారిటీ, రాజస్థాన్ సెక్రటేరియట్, ఇతర ప్రభుత్వ సంస్థలు సహా 40కి పైగా విభాగాల్లో ఈ స్కామ్ జరిగినట్లు దర్యాప్తులో తేలిందని అన్నారు. ఈ ముఠా ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్‌లను అనుకరిస్తూ నకిలీ ఇమెయిల్ ఖాతాలను వినియోగించి మోసపూరిత జాయినింగ్ లెటర్స్ పంపిందని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులుగా నమ్మించేందుకు రైల్వేలు, ఇతర సంస్థల్లో నియమించిన కొంతమంది బాధితులకు ఈముఠా రెండు నుండి మూడు నెలల వరకు జీతాల చెల్లింపులు కూడా చేశాయని అన్నారు. ÷రిళిల్‌కతాలో కొనసాగుతున్న ఇడి దాడులపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడులు రాజకీయ ప్రేరేపితమని, రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. ఐ-ప్యాక్ చీఫ్ ప్రతీక్ జైన్ నివాసంలో జరిగిన సోదాల్లో ఇడి అధికారులు టిఎంసి హార్డ్ డిస్క్‌లు, అంతర్గత పత్రాలు, రహస్య డేటాను స్వాధీనం చేసుకునేందుకు యత్నిస్తున్నారని అన్నారు. జైన్ నేతృత్వంలోని కన్‌స్టలెన్సీ సంస్థ ఇండియన్ పొలిటికల్ యాక్షన్ కమిటీ కార్యాలయంలో కూడా సోదాలు కొనసాగుతున్నాయి. తృణమూల్ కాంగ్రెస్‌కి చెందిన ఐటి సెల్‌ను కూడా ఐ-ప్యాక్ నిర్వహిస్తోంది. అధికార పార్టీ అంతర్గత వ్యూహం, అభ్యర్థుల జాబితాలు, గోప్యమైన డిజిటల్ మెటీరియల్‌ను ఇడి యాక్సెస్ చేసేందుకు యత్నిస్తోందని, ఆ సమాచారానికి, ఆర్థిక దర్యాప్తుతో సంబంధం లేదని అన్నారు. తమ పార్టీ వ్యూహం, ప్రణాళికలకు సంబంధించిన హార్డ్ డిస్క్‌ను తీసుకునేందుకు యత్నిస్తున్నారని అన్నారు. రాజకీయ పార్టీల అంతర్గత పత్రాలను సేకరించడం ఇడి పనా అని కేంద్రాన్ని నిలదీశారు. ఈ పక్రియు బెదిరింపుగా అభివర్ణించారు. ఇది చట్ట అమలు సంస్థ కాదని, రాజకీయ ప్రతీకారమని అన్నారు. హోంమంత్రి దేశాన్ని రక్షించే వ్యక్తిలా కాకుండా అత్యంత దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

## భారత్‌పై పేలనున్న మరో బాంబ్

**-మొదటిపేజీ తరువాయి :** రష్యాపై ఆంక్షలు విధించే బిల్లుకు అధ్యక్షుడు ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని, ఈ బిల్లుపై వచ్చే వారం ఓటింగ్ జరగనుందని వెల్లడించారు. ఉక్రెయిన్‌లో పుతిన్ చేస్తున్న దారుణాలకు రష్యా నుంచి చమురు కొనడం ద్వారా భారత్, చైనా, బ్రెజిల్ దేశాలు పరోక్షంగా మద్దతు ఇస్తున్నాయని గ్రాహం ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజా బిల్లు ప్రకారం ఆయా దేశాలపై 500 శాతం సుంకాలు విధించే అధికారం అమెరికాకు ఉంటుందని గ్రాహం తెలిపారు బిల్లు ఆమోదం పొందితే రష్యా నుంచి ఇతర దేశాలు చమురు కొనడం తగ్గుతుందని లిన్స్ గ్రాహం ఆశాభావం వ్యక్తం చేశారు. రష్యా నుంచి చమురు కొంటున్న దేశాల్లో ప్రస్తుతం చైనా మొదటి స్థానంలోనూ, భారత్ రెండో స్థానంలోనూ ఉన్నాయి. రష్యా నుంచి చమురు కొనడాన్ని ఆపించడానికి ట్రంప్ ఎన్నో ప్రయత్నాలు చేశారు. అందులో భాగంగానే భారత ఉత్పత్తులపై 50 శాతం సంకాలు విధించారు.

## నిరుద్యోగులపై దమనకాండ దారుణం

**-మొదటిపేజీ తరువాయి :** నిరుద్యోగుల న్యాయమైన డిమాండ్లపై రేవంత్ సర్కారు సాగిస్తున్న దమన కాండపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా మండిపడ్డారు. నిన్న దిల్‌సుఖ్‌నగర్, నేడు అశోక్ నగర్‌లో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న నిరుద్యోగులపై పోలీసులు క్రూరంగా విరుచుకుపడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ నేతలు ఎన్నికలకు ముందు అశోక్ నగర్ లైబ్రరీ చుట్టూ చక్కర్లు కొట్టి పొర్లుదండాలు పెట్టి నిరుద్యోగులను రెచ్చగొట్టి పబ్బం గడుపుకున్నారు. వారి ఉద్యోగ కాంక్షను ఆసరా చేసుకొని, వారిని కాంగ్రెస్ కార్యకర్తలుగా మార్చుకొని ఇంటింటికి తిప్పి ప్రచారానికి వాడుకుని.. అధికార పీఠం ఎక్కగానే అదే నిరుద్యోగ గొంతులపై ఉక్కు పాదం మోపి తొక్కుతున్నారని హరీష్ రావు ఆరోపించారు. ఇవాళ తెలంగాణలో నిరంకుశత్వం రాజ్యమేలుతున్నది. పోలీసు రాజ్యం నడుస్తున్నది. ఓడ దాటే దాకా ఓడ మల్లన్న, ఓడ దాటినాక బోడ మల్లన్న అన్నట్లు ఇప్పుడు నిరుద్యోగులకు లాఠీ చార్జీలు, అరెస్టులు, సంకెళ్లను బహుమతిగా ఇస్తున్నారని హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలని మోసం చేశారు. నిరుద్యోగ భృతి పేరిట నయవంచన చేశారని మండిపడ్డారు. రెండేళ్లలో 10 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా 60వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నవు..నీ తప్పుడు ప్రచారంపై కడుపు మండిన విద్యార్థులు, నిరుద్యోగులు ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తున్నవు. నెలల తరబడి విద్యార్థులు, నిరుద్యోగులు నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తుంటే నువ్వు ఢిల్లీకి చక్కర్లు కొడుతూ కాలం వెళ్లదీస్తున్నవని సీఎం రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రంథాలయాల్లో పోలీసులు లాఠీ చార్జీలు జరిపించిన అరాచక చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది. విద్యార్థులు, నిరుద్యోగుల వీపులు పగుల గొట్టిన అమానుష పాలన కాంగ్రెస్ ప్రభుత్వానిది. ఆంక్షలతో, నిషేధాలతో నిరుద్యోగుల హృదయాల్లో రగులుతున్న నిరసన జ్వాలలను చల్లార్చలేరు. ఈ రోజు గాయపడిన ప్రతి నిరుద్యోగికి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పి తీరాలి. దాడికి బాధ్యులైన పోలీసు అధికారులపై తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. నిర్బంధాలను ఆపి నిరుద్యోగుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలన్నారు. నిరుద్యోగులను లాకప్ హింసకు గురిచేసినా, బెదిరింపులకు పాల్పడినా బిఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. అరెస్టు చేసిన నిరుద్యోగ సోదరులను భేషరతుగా తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# ఉపాధి పథకం రద్దు దుర్మార్గ చర్య

**-మొదటిపేజీ తరువాయి :** 2024 ఎన్నికల్లో 400 సీట్లు ఇవ్వాలని భాజపా నేతలు ప్రచారం చేశారు. అన్ని సీట్లు వచ్చి ఉంటే రాజ్యాంగాన్నే మార్చేసేవారు. తద్వారా పేదల హక్కులను కాలరాయాలని చూశారు. కార్పొరేట్లకు దేశాన్ని అప్పగించే ప్రయత్నం చేశారు. ప్రజలను కాంగ్రెస్ అప్రమత్తం చేయడంతో భాజపా 240 సీట్ల వద్ద ఆగిపోయింది. దీంతో రాజ్యాంగాన్ని మార్చాలనే ఆలోచన వాయిదా పడింది. ఓట్లను తొలగించేందుకు ఎస్ఐఆర్ తీసుకొచ్చారు. దీని వెనుక పెద్ద కుట్ర ఉందని రేవంత్‌రెడ్డి అన్నారు.ఉపాధి హామీ పథకం వల్ల వెట్టిచాకిరి ఆగిపోయిందని, గ్రామాల నుంచి వలసలు తగ్గాయన్నారు. అలాగే పనికితగ్గ వేతనం డిమాండ్ చేసే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. దేశంలో 80 శాతం మంది ఈ ఉపాధి హామీపై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రపన్నుతోందని సీఎం రేవంత్ ఆరోపించారు. పథకం పేరు మార్పు వెనుక ప్రధాని మోదీ కుట్ర ఉందని ఆయన ఆరోపించారు. ఎస్ఐఆర్ వెనుక పెద్ద కుట్ర ఉందని.. వీబీ జీ రామ్ జీ (వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్) చట్టాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేశామన్నారు. ఉపాధి హామీని రద్దు చేస్తే మళ్లీ వలసలు ప్రారంభ మవుతాయని హెచ్చరించారు. కార్పొరేట్ కంపెనీలకు లాభం చేకూర్చేందుకు, అదానీ-అంబానీలకు ప్రజలను కూలీలుగా మార్చేందుకు ఉపాధి హామీని రద్దు చేస్తున్నారని విమర్శించారు. వికసిత్ భారత్ కాదు.. సంక్షోభ భారత్‌ను సృష్టిస్తున్నారని మండిపడ్డారు. నల్ల చట్టాల విషయంలో క్షమాపణ చెప్పే వరకు వదల్లేదని.. ఇప్పుడు ఉపాధి హామీ విషయంలోనూ క్షమాపణ చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు. అధికారం ఉందని మోదీ ప్రభుత్వం ఇష్టారీతిన వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ ఆరోపించారు. ఈ సమావేశంలో పార్టీ కార్యకర్తల పాత్రను ముఖ్యమంత్రి రేవంత్ కొనియాడారు. కార్యకర్తల కష్టం, త్యాగాలతోనే అధికారంలో ఉన్నామని.. వచ్చిన పదవులన్నీ కార్యకర్తలు ఇచ్చినవేనని చెప్పారు. అందుకే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ ఎన్నికల్లో 66 శాతంపైగా కాంగ్రెస్ గెలిచిందని, మున్సిపల్ ఎన్నికల్లోనూ గెలవాలని ధీమా వ్యక్తం చేశారు. కష్టపడినవాడు ఎప్పుడూ నష్టపోడని తెలిపారు. కాంగ్రెస్ మంత్రులంతా కష్టపడి పైకొచ్చినవారేనని, పార్టీ అవకాశం ఇస్తే తనతోపాటు ఎవరికైనా గుర్తింపు వస్తుందని

# మహిళా మంత్రులకు కెసిఆర్ ఆత్మీయ స్వాగతం

**-మొదటిపేజీ తరువాయి :** ఈ సందర్భంగా.. తన ఇంటికి వచ్చిన ఆడబిడ్డలను ఆత్మీయంగా పలకరించి.. సాదరంగా ఆహ్వానించిన కేసీఆర్ దంపతులు సాంప్రదాయ పద్ధతిలో సత్కరించారు. కేసీఆర్ దంపతులు ఇచ్చిన తేనీటి విందు స్వీకరించిన మంత్రులు.. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తొలుత, ఎర్రవెల్లి నివాసానికి చేరుకున్న మహిళా మంత్రులకు మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ ఆహ్వానం పలికారు. తన ఇంటికి వచ్చిన రాష్ట్ర మహిళా మంత్రులను 'బాగున్నరా అమ్మ' అంటూ ఆత్మీయంగా పలకరించారు. వారికి సాదర స్వాగతం పలికారు. కేసీఆర్, ఆయన సతీమణి శోభమ్మ వారికి అతిథి మర్యాదలు చేశారు. సంప్రదాయం ప్రకారం పసుపు కుంకుమలు, చీర, తాంబూలాలతో ఆ ఆడబిడ్డలను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి ఆహ్వాన పత్రికను అందజేశారు. అదేవిధంగా మేడారం ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ దంపతులు అందించిన తేనీటి విందును మహిళా మంత్రులు స్వీకరించారు. కాసేపు పరస్పర యోగక్షేమాల గురించి వారు మాట్లాడుకున్నారు. ఇష్టాగోష్టి అనంతరం మహిళా మంత్రులు తిరుగు ప్రయాణం అయ్యారు. అంతకుముందు మహిళా మంత్రులు ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసం దగ్గర వాహనాలు దిగగానే మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ వారికి పుష్పగుచ్ఛాలు అందించి సాదరంగా ఆహ్వానించారు.

# మున్సిపల్ ఎన్నికలతో కాంగ్రెస్ సన్నద్ధం

**-మొదటిపేజీ తరువాయి :** నిర్వహించనుంది. ఫిబ్రవరి 3 నుంచి 9వ తేదీ వరకు ఈ బహిరంగ సభలు నిర్వహించాలని తేదీలను ఖరారు చేసింది. ఈ బహిరంగ సభల సమన్వయ బాధ్యతను రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అప్పగించింది. కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశంలో మున్సిపల్ ఎన్నికలపైనా చర్చించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు తమ పరిధిలో గెలుపు బాధ్యతలు తీసుకునేలా దిశానిర్దేశం చేశారు. వీటిని పర్యవేక్షించే బాధ్యతను రాష్ట్ర పార్టీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌తోపాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు కట్టబెట్టింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగు వేదికగా నిర్వహించే బహిరంగ సభకు పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలను ఆహ్వానించాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం భావిస్తోంది. మండలాల్లో సైతం ఈ సభలను విస్తృతంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఇప్పటికే ఒక మండలం బాధ్యతను తాను తీసుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదంటూ ప్రధాన ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీలు ఆరోపిస్తున్నాయి. అలాగే ఏపీ ప్రభుత్వం అక్రమ నీటి ప్రాజెక్టులు నిర్మించేందుకు సన్నాహాలు చేస్తోందని.. ఈ వ్యవహారంలో రేవంత్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందంటూ బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలు వరుసగా విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ విమర్శలు తిప్పికొట్టేందుకు ఈ భారీ బహిరంగ సభలు నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. అంతేకాకుండా ఈ సభల వేదిక మీద నుంచి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత.. ఆరు గ్యారంటీలు, రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, మహాలక్ష్మీ తదితర పథకాలు అమలును వివరించడం ద్వారా ప్రతిపక్ష విమర్శలు తిప్పికొట్ట వచ్చనే లక్ష్యంలో ఈ కీలక నిర్ణయాన్ని ఆ పార్టీ తీసుకుంది. అంతేకాకుండా.. ఆయా జిల్లాల్లోని స్థానిక సమస్యలతోపాటు పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసే దిశగా తమ ప్రభుత్వం ముందుకు వెళ్తుందంటూ ఈ సందర్భంగా ప్రజలకు స్పష్టమైన హామీ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. ఇంకోవైపు రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వ తీరును ఎండగడతామంటూ బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. ఇందుకోసం భారీ బహిరంగ సభలు నిర్వహిస్తామంటూ ఆయన ఇప్పటికే మీడియా వేదికగా స్పష్టమైన ప్రకటన చేశారు. అలాంటి వేళ బీఆర్ఎస్ పార్టీ కంటే ముందే భారీ బహిరంగ సభలు నిర్వహించడం ద్వారా ప్రజల్లోకి వెళ్లాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఆ దిశగా ఆ పార్టీ అగ్రనాయకత్వం వడివడిగా అడుగులు వేస్తోంది.

## హెచ్‌టి పత్తి విత్తనాలను అడ్డుకోండి

**-మొదటిపేజీ తరువాయి :** కేంద్ర ప్రభుత్వ అనుమతిలేని హెచ్‌టి పత్తి విత్తనాలను రాష్ట్రంలో అమ్మకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పత్తి రకాన్ని అమెరికాకు చెందిన మోన్సాంటో కంపెనీ కనుగొన్నప్పటికి, ఫీల్డ్ ట్రయల్స్ లో ఫెయిల్ అవడం మరియు దీనివలన పర్యావరణానికి కలిగే అనర్థాలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం ఈ పత్తి రకానికి అనుమతులు ఇవ్వలేదని మంత్రిగారు తెలిపారు. అయినప్పటికి కొందరు దళారులు తమ ప్రయోజనాల కోసం రైతులకు ఊ÷ు పత్తి విత్తనాలను అనధికారకంగా రైతులకు అంటగడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 20 అధీకృత పత్తి విత్తన కంపెనీలు విత్తనోత్పత్తి చేస్తుండగా, ప్రభుత్వం సర్టి÷డ్ చేసిన మరో 40 వివిధ కంపెనీలు రాష్ట్రానికి పత్తి విత్తన ప్యాకెట్లను సరఫరా చేస్తున్నాయన్నారు. గత సంవత్సరం ఈ కంపెనీల ద్వారా సరఫరా అయిన 1.10 కోట్ల పత్తి విత్తన ప్యాకెట్లను రైతుల కొనుగోలు చేశారన్నారు. కొందరు దళారులు కేంద్ర ప్రభుత్వం బ్యాన్ చేసిన హెచ్‌టి విత్తనాలతో పాటు కల్తీ విత్తనాలను మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల నుంచి తీసుకొచ్చి తెలంగాణ సరిహద్దు ప్రాంతాలలోని రైతులకు అమ్ముతున్నట్టు గుర్తించామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 52 లక్షల ఎకరాలలో పత్తి సాగయ్యే అవకాశం ఉందని, దీనిని ఆసరా చేసుకొని దళారులు ఊ÷ు విత్తనాలు మరియు కల్తీ విత్తనాలను రాష్ట్రంలోకి తెచ్చే అవకాశం ఉన్నందున, ఈ నెల నుంచే సరిహద్దు ప్రాంతాలలో టాస్క్ ఫోర్స్ టీంలను ఏర్పాటు చేసిన పత్తి విత్తనాల అక్రమ రవాణాలను అరికట్టే విధంగా నిఘా ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అదేవిధంగా కో-మార్కెటింగ్ కు సంబంధించి విధివిధానాలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ రకం పత్తి విత్తనాలను రైతులు కొనకుండా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా కలుపును తట్టుకుంటుందని, అధిక దిగుబడి వస్తుందని పత్తి విత్తనాలను కొనవద్దని ఈ సందర్భంగా మంత్రి రైతులను కోరారు. ఈ విత్తనాలను వాడటం వలన అధికంగా కలుపు మందు వాడాల్సి వస్తుందని, దీంతో పర్యావరణానికి హాని కలగడంతోపాటు జీవ వైవిధ్యం దెబ్బతిని, ఇతర పత్తి హైబ్రిడ్ లు కూడా కలుషితం అవుతాయని వివరించారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ సంచాలకులు డా.గోపితో పాటు వ్యవసాయశాఖ అధికారులు మరియు విత్తన కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కృష్ణా జలాలపై పదేపదే రాజకీయాలు

**-మొదటిపేజీ తరువాయి :** కృష్ణా జలాల అంశంలో ప్రజలను కేసీఆర్ పదేపదే మోసం చేశారని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 571 టీఎంసీలు రావాల్సి ఉంటే.. 299 టీఎంసీలకే ఆయన ఎందుకు అంగీకారం తెలిపారని ప్రశ్నించారు. కరీంనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సంజయ్ మాట్లాడారు. పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని తరలించినప్పుడు ఎవరూ స్పందించ లేదన్నారు. వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు నదీ జలాల అంశాన్ని తెరపైకి తెచ్చాయని మండిపడ్డారు.. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను పూర్తిగా వాడుకోలేదు. అవసరం ఉన్నప్పటికీ వినియోగించుకోలేదు. అప్పటికే నిర్మాణంలో ఉన్నవాటికి అభ్యంతరం చెప్పొద్దని ఏపీ పునర్విభజన చట్టంలో ఉంది. ఆ చట్టంలో పాలమూరు-రంగారెడ్డికి పేరే లేదు. పోతిరెడ్డిపాడు ద్వారా 4 టీఎంసీల నీటిని ఏపీకి తరలించారు. దీన్ని గతంలో అడ్డుకోలేదు. కాంగ్రెస్, కేసీఆర్ చేసిన మోసాలు చూస్తే నాకు ఆశ్చర్యం వేసిందని బండి సంజయ్ అన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో గోదావరి, కృష్ణా జలాల విషయంలో రెండు రాష్ట్రాల్లో్ చర్చ జరుగుతుంది.. ప్రజల దృష్టి మరల్చడానికే కాంగ్రెస్, బీఆర్ఎస్ పొలిటికల్ డ్రామా ఆడుతున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు.ముఖ్యమంత్రి ఇరిగేషన్ విషయంలో అసెంబ్లీ వేదికగా పచ్చి అబద్దాలు మాట్లాడారన్నారు. మేము నదీజలాలపై కొట్లాడినప్పుడు కాంగ్రెస్ పార్టీ ఫీల్డ్ లో లేదు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి అండగా ఉందన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ తామే ప్రారంభించామని కాంగ్రెస్ అంటోంది.. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పాలమూరు రంగారెడ్డి పేరు ఎందుకు లేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రానికి ఇది మరణశాసనం. వాళ్లే జాతీయ హోదా ఇవ్వలేదు అని లొల్లి చేస్తూన్నారన్నారు. రీ ఆర్గనైజ్ యాక్ట్ లో 6 ప్రాజెక్ట్ లు మాత్రమే ఉన్నాయి.. పునర్విభజన చట్టంలో లేని పాలమూరు ప్రాజెక్ట్ కు జాతీయ హోదా ఎలా ఇస్తారు..? అని నిలదీశారు. కృష్ణా జలాల విషయంలో అన్యాయం జరిగిందన్నారు.. పోతిరెడ్డిపాడు విషయంలో ఆ రెండు పార్టీలు నోరు మెదపలేదు. కేసీఆర్ ప్రకటనలకు పరిమితం అయ్యారని బండి సంజయ్ అన్నారు.. కృష్ణా నది మీ జాగీరా? అణు బాంబు అయితా అన్నాడు కేసీఆర్.. అణుబాంబు కాదు తోక పటాక్ కూడా కాలేదు. ఉమాభారతి సమక్షంలో జరిగిన మీటింగ్ లో 299 టిఎంసిలు కృష్ణా నదిలో వాటా చాలు అన్నారు. దానికి కేసీఆర్ వద్ద సమాచారం లేదు. తెలంగాణకు కృష్ణా జలాల్లో అన్యాయం చేసింది కేసీఆర్? ఈ విషయాన్ని నేనే బయట పెట్టాను.. వెంటనే నేను అన్నది తప్పు అన్నారు కేసీఆర్. ఆంధ్ర వాళ్ళతో కమిట్ అయ్యి.. ఇక్కడ ఉల్టా డైలాగులు కొట్టారు. కాళేశ్వరం అని రూ. లక్ష కోట్లు మింగి కూలేశ్వరం కట్టారు. రెండవ దఫాలో కృష్ణా మీద కన్నేసి.. పాలమూరు రంగారెడ్డి కి సిద్ధమయ్యారు. రూ. 80వేల కోట్ల అంచనాతో మొదలు పెట్టి రూ. 20 వేల కోట్లు ఖర్చు చేశారు.

# మోకిల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**-మొదటిపేజీ తరువాయి :**
అనంతరం ఓ స్నేహితుడిని డ్రాప్ చేసి తిరిగి మోకిల నుండి హైదరాబాద్ నగరానికి వస్తుండగా గురువారం తెల్లవారుజామున రంగారెడ్డి జిల్లా మోకిల పరిధిలోని మిర్జాగూడ వద్ద కారు అదుపుతప్పి రోడ్డు డివైడర్‌ను ఢీకొట్టింది.. కారు వేగం ఎక్కువగా ఉండటంతో అదుపు తప్పి చెట్టును ఢీ కొట్టింది. దీంతో వాహనం బోల్తాపడింది. ఈ ప్రమాదంలో నలుగురు విద్యార్థులు అక్కడికక్కడే మృతి చెందారు. నక్షత్ర అనే యువతికి తీవ్రగాయాలయ్యాయి. అప్రమత్తమైన స్థానికులు వెంటనే యువతిని అత్యవసర చికిత్స ఆసుపత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘోర ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.మృతదేహాలను పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు.

# భిక్కనూరు మనుగడ పై పారిశ్రామిక గండం: అభివృద్ధి ముసుగులో వినాశన హేల?

**- త్వరలో 16 పరిశ్రమల స్థాపనకు నిర్ణయం**

భిక్కనూరు,జనవరి 08 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూరు మండల కేంద్రం సమీపంలో పరిశ్రమల స్థాపనపై మండల ప్రజలు, రైతులు, యువకులు ఆందోళన చెందుతున్నారు, ఈ ప్రాంతం రైతులు చెరుకు పంట సాగులో ముందుండి నల్ల బెల్లం వండిన రైతులు ఇప్పుడు వస్తున్న పరిశ్రమల నుండి వస్తున్న కాలుష్యం చిమ్మే విషగాలితో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు, దీనిపై జిల్లా ఉన్నతాధి కారులు స్పందించకుండా కొత్త పరిశ్రమలకు ఏర్పాటుకు వత్తాసు పలుకుతున్నారు, ఇదే విధంగా జరుగుతే మునుమందు భిక్కనూరు మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామలు, ఆ పచ్చని పొలాలు రేపు శవాల దిబ్బలుగా మారబోతున్నాయా? గుక్కెడు స్వచ్ఛమైన గాలి కోసం, చుక్క మంచి నీటి కోసం భిక్కనూరు మండల ప్రజలు అలమటించాల్సిన దుస్థితి రాబోతుందా? ఇటీవల జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ సమావేశంలో వెలుగులోకి వచ్చిన వాస్తవాలు వింటుంటే ఒళ్ళు గగుర్పొడుస్తోంది, భిక్కనూరు మండలం ఒక పారిశ్రామిక విషవలయంలో చిక్కుకో బోతుందా అన్న భయం ప్రతి గుండెను పిండేస్తోంది.

**దాదాపు 16 పరిశ్రమల స్థాపన - భిక్కనూరు శవాల దిబ్బగా మారనుందా?**

విశ్వసనీయ సమాచారం ప్రకారం,ఇప్పటికే దాదాపు 16 పరిశ్రమలు భిక్కనూరు పరిసరాల్లో నెలకొల్ప డానికి అనుమతులు పొంది సిద్ధంగా ఉన్నాయి,ఇవన్నీ ఒకేసారి కార్యకలాపాలు ప్రారంభిస్తే, వెలువడే రసాయన వ్యర్థాలు, విషవాయువులతో, కాలుష్యం చిమ్మె విషవాయువు భిక్కనూరు మండలం ఒక "శవాల దిబ్బ"గా మారే ప్రమాదం పొంచి ఉందని పర్యావరణ ప్రేమికులు హెచ్చరిస్తున్నారు, గతంలో పారిశ్రామిక వాడలుగా మారిన పటాన్‌చెరు లేదా జీడిమెట్ల వంటి ప్రాంతాలను గమనిస్తే,అక్కడ భూగర్భజలాలు పూర్తిగా విషతుల్యమై,క్యాన్సర్ వంటి వ్యాధులు ప్రబలడం మనం చూశాం, 16




పరిశ్రమలంటే అది సామాన్యమైన విషయం కాదు, అది భిక్కనూరు పర్యావరణ వ్యవస్థపై జరిగే సర్జికల్ స్ట్రైక్ వంటిది.

**అంటుచిక్కని వ్యాధులకు నిలయం**

పరిశ్రమల నుంచి వెలువడే రసాయన ఉద్గారాలు గాలిలో కలిసిపోవడం వల్ల,ప్రజలు తెలియకుండానే విషాన్ని పీల్చాల్సి వస్తుంది.దీనివల్ల రానున్న కాలంలో వింత వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది.ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలపై దీని ప్రభావం తీవ్రంగా ఉంటుంది. శ్వాసకోశ వ్యాధులు, ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లు, కిడ్నీ వైఫల్యాలు ఇంటింటికీ విస్తరించే ప్రమాదం ఉంది. వైద్యానికి అయ్యే ఖర్చు భరించలేక సామాన్యులు ప్రాణాలు వదలాల్సిన పరిస్థితి వస్తుంది.

**రైతులు కూలీలుగా మారుతున్న వైనం**

"ఉద్యోగాలు ఇస్తాం.. జీవితాలు మారుస్తాం" అని నమ్మబలికిన యాజమాన్యాలు,భూములు తీసుకున్న తర్వాత రైతులకు కేవలం వాచ్‌మెన్లుగానో, రోజువారీ కూలీలుగానో మారుస్తున్నాయి. ఎకరాల యజమాని అయిన రైతు, నేడు అదే భూమిలో గేటు దగ్గర సెల్యూట్ కొట్టే పరిస్థితి రావడం సామాజిక విషాదం. కంపెనీల్లో వచ్చే అరకొర జీతం పెరిగిన ఖర్చులకు సరిపోక,అటు భూమి లేక, ఇటు గౌరవం లేక అన్నదాత ఆత్మగౌరవం దెబ్బతింటోంది.

**ప్రజా ప్రతినిధుల స్వార్థం: గ్రామలకి ఉరితాడు**

అభివృద్ధి పేరిట కొందరు ప్రజా ప్రతినిధులు తమ సొంత లాభాల కోసం కంపెనీలకు వత్తాసు పలుకుతున్నారనే ఆరోపణలు మిన్నంటుతున్నాయి. ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చే నాయకులు, ఇప్పుడు ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి కంపెనీల నుండి కమీషన్లు తీసుకోవడం గ్రామలకు ఉరితాడు బిగించడమే అవుతుంది. స్వార్థ రాజకీయాల కోసం పల్లెలను బలిపెట్టడం ఎంతవరకు న్యాయం? ఈ నాయకులు రేపు వ్యాధులు వచ్చినప్పుడు ప్రజలను ఆదుకుంటారా.

**పట్టణాల్లో అనుమతులు.. పల్లెల్లో విధ్వంసం**

నగరాల్లో కాలుష్య నియంత్రణ మండలి నిబంధనలు కఠినంగా ఉంటాయనే నెపంతో,కంపెనీలు తమ కార్పొరేట్ కార్యాలయలను పట్టణాల్లో చూపిస్తూ, ప్లాంట్లను మాత్రం అమాయక పల్లెల్లో ఏర్పాటు చేస్తున్నాయి.పట్టణ ప్రజల ఆరోగ్యానికి లేని ముప్పు, పల్లెటూరి ప్రజలకు ఎందుకు? పల్లె ప్రజల ప్రాణాల కు విలువ లేదా? పట్టణాల సౌకర్యాల కోసం పల్లెల ను కాలుష్య కూపాలుగా మార్చడం ముమ్మాటికీ వివక్షే.

**చైతన్యం రాకపోతే చరిత్రలో కలిసిపోవడమే!**

భిక్కనూరు మండల ప్రజలు ఇప్పటికైనా ఒక్కతాటిపైకి రాకపోతే,రాబోయే తరాలకు మనం ఇచ్చే ఆస్తి కేవలం "కలుషితమైన గాలి, విషపూరితమైన నీరు" మాత్రమే. ప్రజల్లో చైతన్యం రాకపోతే, మండల ఉనికి మ్యాప్ నుంచి తుడిచిపెట్టుకుపోయి కేవలం ఒక 'ఇండస్ట్రియల్ జోన్'గా మిగిలిపోయే ప్రమాదం ఉంది.

**సమయం ఆసన్నమైంది...**

మన ఊరిని,మన భూమిని, మన పంటలను, మన భవిష్యత్తును కాపాడుకోవడానికి పార్టీలకు అతీతంగా పోరాడాలి. పర్యావరణ ప్రేమికుల ఆందోళనను ప్రతి ఒక్కరు తమ ఆందోళనగా భావించాలి. "రేపటి తరానికి పచ్చని ప్రకృతిని అందిద్దాం.. పారిశ్రామిక విషం నుండి భిక్కనూరు ని కాపాడుకుందాం.

# వన సంపదను కాపాడుకుందాం అక్రమాలకు అడ్డుకట్ట వేద్దాం

తెలంగాణ పత్రిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జనవరి 8 :

వన్యప్రాణుల సంరక్షణ పై అటవీశాఖ చైతన్య సదస్సులు జన్నారం మండలంలోని అడవుల రక్షణ, వన్యప్రాణుల మనుగడ మానవజాతికి అత్యంత అవసరమని అటవీశాఖ అధికారులు నొక్కి చెప్పారు. గురువారం మండలంలోని కలమడుగు, ఇంధన్‌పల్లి గ్రామాల్లో అటవీశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు, ప్రజలకు వన పరిరక్షణ పై అవగాహన కల్పించారు.

**ప్రమాదకరమైన చైనా మాంజాను విడనాడాలి**

తొలుత కలమడుగులోని వివేకానంద పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. నిషేధిత చైనా మాంజా వల్ల పక్షులు మృత్యువాత పడటమే కాకుండా, మానవుల ప్రాణాలకు కూడా ముప్పు పొంచి ఉందని హెచ్చరించారు. అడవుల్లో మంటలు పెట్టడం వల్ల అరుదైన వనమూలికలు, చిన్న చిన్న జీవరాశులు కాలి బూడిదవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యాహ్నం ఇంధన్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వన్యప్రాణుల ప్రాముఖ్యతపై సదస్సు నిర్వహించి, జీవవైవిధ్యాన్ని కాపాడాలని



పిలుపునిచ్చారు.

**దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు**

అనంతరం ఇంధన్‌పల్లిలోని వివిధ దుకాణాలను అటవీ అధికారులు తనిఖీ చేశారు. ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజాను విక్రయించడం చట్టరీత్యా నేరమని వ్యాపారులకు స్పష్టం చేశారు. ఒకవేళ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

**సమాచారం ఇస్తే తగిన బహుమతి**

అటవీ రేంజ్ అధికారి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. అడవిని, వన్యప్రాణులను కాపాడేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. చైనా మాంజా అమ్మేవారి గురించి, అడవిలో మంటలు పెట్టే దుండగుల



గురించి అధికారులకు తెలపాలని కోరారు. అలాగే కలప, ఇసుక అక్రమ రవాణా చేసే వారి వివరాలు లేదా వన్యప్రాణులను వేటాడే వేటగాళ్ల సమాచారాన్ని గోప్యంగా ఉంచి, అక్రమార్కులపై ఉక్కుపాదం మోపుతామని ప్రకటించారు.

**పాల్గొన్న వారు:**

ఈ కార్యక్రమంలో కలమడుగు పాఠశాల ప్రధానో పాధ్యాయులు సతీష్, ఇంధన్‌పల్లి ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, అటవీ రేంజ్ అధికారి లక్ష్మీనారాయణ, సెక్షన్ అధికారులు రవి, తన్వీర్, రాజేశ్వర్, పోచయ్య మరియు బీట్ అధికారులు పాల్గొన్నారు.

# నల్గొండ కలెక్టర్‌గా పదోన్నతి పై వెళ్లిన బి.చంద్రశేఖర్‌కు ఘనంగా ఆత్మీయ సత్కారం

**- బదిలీ పై వెళ్తున్న అధికారులకు జిల్లా యంత్రాంగం వీడ్కోలు సన్మానం**

సంగారెడ్డి, జనవరి 08 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి....

సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్‌గా సమర్థవంతమైన సేవలందించి ప్రజల మన్ననలు పొందిన బి.చంద్రశేఖర్ నల్గొండ జిల్లా కలెక్టర్‌గా పదోన్నతి పై బదిలీ కావడంతో జిల్లా యంత్రాంగం ఆయనకు బుధవారం కలెక్టరేట్లోని ఆడిటోరియంలో ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బదిలీ పై వెళ్తున్న జిల్లా యువజన క్రీడల అధికారి (డీవైఎస్ఓ) ఖాసీం బేగ్, జిల్లా అటవీ శాఖ అధికారి శ్రీధర్ రావులను కూడా ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. జిల్లా అభివృద్ధిలో వీరందరూ కీలక పాత్ర పోషించారని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, చంద్రశేఖర్ గత రెండున్నర సంవత్సరాలుగా జిల్లా అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ సంగారెడ్డి జిల్లా అభివృద్ధికి విశేష సేవలందించారని ప్రశంసించారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికలను పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించడంలో ఆయన పాత్ర అత్యంత



కీలకమని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో అన్ని శాఖల అధికారులతో సమన్వయం సాధిస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి కృషి చేశారని అన్నారు. అలాగే డీవైఎస్ఓ ఖాసీం బేగ్, అటవీ శాఖ అధికారి శ్రీధర్ రావు అందించిన సేవలు ప్రశంస నీయమని పేర్కొన్నారు. సన్మాన కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొని బదిలీ పై వెళుతున్న అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలువురు అధికారులు మాట్లాడుతూ. బి.చంద్రశేఖర్ తన పరిపాలనా జీవితంలో క్రమ శిక్షణ, సమన్వయం, ప్రజాప్రయోజనాల పట్ల నిబద్ధత కు ప్రతీకగా నిలిచారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణ



నిర్ణయాలు తీసుకోవడం ఆయన ప్రత్యేకతగా గుర్తింపు పొందదారని అన్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ జిల్లాతో తనకు ఎంతో అనుబంధం ఏర్పడిందని, ఎన్నో మధుర జ్ఞాపకాలు జిల్లాతో ముడిపడి ఉన్నాయని తెలిపారు. అన్ని శాఖల అధికారుల సహకారంతో జిల్లా ప్రజలకు సేవలందించగలిగానని, అధికారులతో కలిసి పనిచేస్తూ ఎంతో నేర్చుకున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలోఅడిషనల్ కలెక్టర్లు పాండు, మాధురి, సబ్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా అధికారులు, వివిధ శాఖల ఉద్యోగులు, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఈవీఎం గోదామ తనిఖీ చేసిన కామారెడ్డి జిల్లా కలెక్టర్



కామారెడ్డి , జనవరి 8,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్రతి నెల నిర్వహించే తనిఖీల్లో భాగంగా గురువారం కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జిల్లా కేంద్రంలోని ఈ బియ్యంగోదాంను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాంలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాల పనితీరును పరిశీలించి, సంబంధిత రిజిస్టర్‌లో సంతకం చేశారు. ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీఓ వీణ, తహసిల్దార్ జనార్ధన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# పరుగుల వీరుడు సతీష్‌కు ఘన సన్మానం.

**- ఎండి. సలీం షరీఫ్, మండల విద్యాధికారి కోదాడ.**



కోదాడ : జనవరి 08(తెలంగాణ పత్రిక)

పీఎంశ్రీ జిల్లా పరిషత్ బాలర ఉన్నత పాఠశాలలో ఇటీవల జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో 100 మీటర్ల పరుగు పందెంలో గోల్డ్ మెడల్ సాధించిన పాఠశాల పూర్వ విద్యార్థి సతీష్‌కు ఘనంగా అభినందన సన్మానం చేయడం జరిగింది. కోదాడ మండల విద్యాధికారి పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎండి. సలీం షరీఫ్, పాఠశాల మాజీ రిటైర్డ్ హెడ్మాస్టర్ ముత్తవరపు రామారావు సారధ్యంలో అభినందన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.ఇటీవల నేపాల్ లో జరిగిన అంతర్జాతీయ 100 మీటర్స్ రన్నింగ్ లో గోల్డ్ మెడల్ సాధించిన పరుగుల వీరుడు జడ్పిహెచ్ఎస్ బాయ్స్ స్కూల్ పూర్వ విద్యార్థి అనంతగిరి మండలం, వెంకట్రామపురం గ్రామ వద్దేబోయిన సతీష్ కి గోల్డ్ మెడల్, మెమొంటో, సర్టిఫికెట్, పుష్పగుచ్ఛం శాలువాలతో క్రీడాకారులు ఉపాధ్యాయులు విద్యార్థుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. మారుమూల గ్రామమైన వెంకట్రాం పురంలో జన్మించి జాతీయ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదిగి 100 మీటర్ల రన్నింగ్ పోటీలో గోల్డ్ మెడల్ సాధించటం విద్యార్థి తల్లిదండ్రులకు గ్రామానికి చదువుకున్న పాఠశాలకు రాష్ట్రానికి దేశానికి గర్వకారణం అని ముఖ్య అతిథి ముత్తవరపు రామారావు తెలిపారు. నేపాల్ లో జరిగిన అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనటానికి ఆర్థిక సహాయం అందజేసిన కత్రం ఫౌండేషన్ శ్రీకాంత్ రెడ్డి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ముత్తవరపు రామారావు, వెంకట్రాంపురం సర్పంచ్ జయరాజు అందించారని గోల్డ్ మెడల్ విజేత సతీష్ తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు , అభిరుచి గల క్రీడలలో రాణించాలని అంతర్జాతీయ స్థాయిలో పథకాలు సాధించాలని, ఈ సన్మాన కార్యక్రమాన్ని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని ఎండి.సలీం షరీఫ్ కోరారు. సన్మాన కార్యక్రమంలో జాతీయ క్రీడాకారులైన కళ్యాణ్,, సాయిరాజ్, నామ నరసింహారావులను సన్మానించారు .ఈ కార్యక్రమంలో క్రీడాకారులు బాగ్దాద్ ,,ఎలెక్స్ ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, రామకృష్ణ, వీర బ్రహ్మచారి,కాజా మియా, పాండురంగ చారి, బడుగుల సైదులు, సునీల్, కనకమ్మ, జాఫర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత మహోత్సవాలలో భాగంగా బోధన్ లో బైక్ ర్యాలీ నిర్వహించిన పోలీసులు

తెలంగాణ పత్రిక బోధన్ మండలం.



నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని బోధన్ పోలీసులు ఈరోజు రోడ్డు భద్రత మహోత్సవలో భాగంగా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాము ఆచన్ పల్లి చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు బోధన్ ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని ప్రమాదాలు నిత్యం జరగడం వలన రోడ్డు భద్రోత్సవ కార్యక్రమామ్ హెల్మెట్ ప్రాముఖ్యతపై అవగాహన ప్రజలకు కల్పించారు అనంతరం ఆర్టీవో శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించాలని హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తే జరిమానా తప్పనిసరి విధిస్తామని అన్నారు బోధన్ టౌన్. సీఐ వెంకట నారాయణ మాట్లాడుతూ రోడ్డు భద్రత మహోత్సవాల్లో భాగంగా బోధన్ పట్టణంలో హెల్మెట్ అవగాహన కార్యక్రమం ఈరోజు నిర్వహిస్తు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి రోడ్డు ప్రమాదాలకు ఎంతోమంది గురవుతున్నారని అలాగే ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోధన్ ఎసిపి శ్రీనివాస్ బోధన్ టౌన్ సీఐ వెంకటనారాయణ ఆర్టీవో సీఐ శ్రీనివాస్.రూరల్ టౌన్ ఎస్ఐ మచందర్ రెడ్డి మరియు బోధన్ పోలీస్ శాఖ వారందరూ ప్రైవేట్ విద్యాసంస్థల.ప్రిన్సిపల్ కొడాలి కిషోర్ కుమార్ హరీష్ ఈ కార్యక్రమంలో పాల్గొని ర్యాలీ నిర్వహించడం జరిగింది.

## జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవ బైక్ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జనవరి 8

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం 2026 బైక్ ర్యాలీని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే లక్ష్యమని, ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపరాదని హెచ్చరించారు. అధిక వేగం ప్రమాదాలకు కారణమని,లైసెన్స్ లేకుండా వాహనం నడపకూడదన్నారు .వాహన పత్రాలు సక్రమంగా ఉంచుకోవాలని,రోడ్ సేఫ్టీ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ ర్యాలీ కలెక్టరేట్ నుండి కొత్త బస్టాండ్ వరకు కొనసాగింది. హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత, జిల్లా అధికారులు,రవాణా శాఖ, పోలీస్, కలెక్టరేట్ సిబ్బంది, వివిధ స్థాయిల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవం లో పాల్గొనేందుకు దివ్యాంగులకు కలెక్టర్ హామీ



సంగారెడ్డి జనవరి తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లాలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు అనుమతి కోరుతూ కండరా సీనిత వ్యాధి బాధితుల సంఘం ప్రతినిధులు జిల్లా కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు. సంఘం ప్రతినిధి మడపతి రవికుమార్ నేతృత్వంలో ఈ వినతి పత్రం అందజేయగా, సానుకూలంగా స్పందించిన కలెక్టర్, వారికి అవకాశం కల్పిస్తామని ఆమె ఇచ్చారు. భారతదేశంలో పుట్టిన ప్రతి వ్యక్తికి జాతీయ గణతంత్ర దినోత్సవంలో పాల్గొని ఎందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. దీనిపై దివ్యాంగులు కృతజ్ఞతలు తెలిపారు.

## పంట నష్టపోకుండా మత్తడి పునః నిర్మాణం చేపట్టాలి

- ఇందిరా భవన్ లో మాజీ మంత్రి జీవన్ రెడ్డిని కలిసిన రైతులు.



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జనవరి 8

జగిత్యాల లోని కండ్లపల్లి చెరువు మత్తడి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని నీరు వృథా అవుతుంది రైతులందరం నష్టపోతాం అని జీవన్ రెడ్డికి తెలిపారు. మాజీ మంత్రి అధికారులతో ఫోన్ లో మాట్లాడుతూ కండ్లపల్లి చెరువు క్రింద 100ల ఎకరాల భూమిలో రైతులు పంట నారు వేసుకున్నారని గుర్తు తెలియని వ్యక్తులు చెరువు మత్తడిని ధ్వంసం చేశారు వారి పైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఒక వేళ ఇరిగేషన్ సిబ్బంది మరమ్మతు చేసిన, రైతులకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఎలా చేస్తారు అని అడిగారు. రైతులు నారు పోసుకున్నారు. పంట నష్టపోకుండా వెంటనే మత్తడి పునః నిర్మాణం చేయించాలి. మత్తడి మరమ్మతులు ప్రధానం కానీ రైతులకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా చేయవద్దు అన్నారు. మార్చి నెలలో పొలాలు అయిపోయిన తర్వాత చేయాలని, వెంటనే మత్తడి పూడ్చాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి శోభను మరింత పెంచిన ఫిల్మ్ ఫెస్టివల్

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 8 తెలంగాణ పత్రిక



గీతం 70 ఎంఎం ఇతివృత్తంతో, ది ఫిల్మ్ మేకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక సినీ పండుగను కూడా ఈ సందర్భంగా నిర్వహించి, సృజనాత్మక ప్రక్రియలపై విలువైన పరిచయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ చిత్ర దర్శకుడు, సినీ పరిశ్రమ నిపుణులు ఒకే వేదికపై నిలిచి, విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. ప్రధాన ఆకర్షణగా, ప్రఖ్యాత దర్శకుడు వెంకీ అట్లూరితో ప్రత్యేక ముఖాముఖి నిర్వహించారు. దీనికి అదనంగా, స్క్రిప్ట్ రైటింగ్ వర్క్ షాపులో గోపి మోహన్ (రెడీ, దూకుడు, రేసుగుర్రం), ఎడిటింగ్ వర్క్ షాపులో సాయి మురళి (అరణ్య, వ్యూహం, శివరపల్లి) ప్రధాన వక్తలుగా వ్యవహరించారు. వీటన్నింటి ద్వారా విద్యార్థులు నేటి సినిమా పరిశ్రమపై ప్రత్యక్ష అవగాహనను పొందడగమే కాకుండా, కథ చెప్పే కళను ఒక దర్శకుడి దృష్టికోణం నుంచి అర్థం చేసుకున్నారు. ఈ కార్యక్రమాలను విద్యార్థి ప్రణయ్ మూల సమన్వయం చేశారు.

# జిల్లా కలెక్టర్ కి డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసుల వినతిపత్రం

- మౌలిక సదుపాయాల కల్పన కోసం వినతి పత్రం అందించిన కాలనీ వాసులు.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జనవరి 8



జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ గారికి డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు వినతి పత్రం సమర్పించారు. జగిత్యాల మున్సిపాలిటి పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ అర్బన్ కాలనీలో మౌలిక సదుపాయాల కల్పన, ప్రత్యేక అధికారిని నియామకం చేయాలనీ వినతి పత్రంలో తెలిపారు. కాలనీ వాసులు మాట్లాడుతూ జగిత్యాల మున్సిపాలిటి పరిధిలోని డబుల్ బెడ్రూం అర్బన్ కాలనీ విలీనం జరిగిన త్రాగునీరు సరిగా అందకపోవడం, రోడ్లు అసంపూర్తిగా ఉండడం, మురికికాలువల నీరు వీధుల్లోనే నిలిచిపోవడం వల్ల కాలనీ ప్రజలు రోజు వారీగా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. వీధి దీపాలు,చెత్త సేకరణ, పారిశుద్ధ్య నిర్వహణ వంటి కనీస మౌలిక సదుపాయాలు కూడా ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో అమలు కాలేదన్నారు. దీనివల్ల ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. అర్బన్ కాలనీ మున్సిపాలిటి పరిధిలో ఉన్నప్పటికి కాలనీ అభివృద్ధి నిర్వహణ,సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక మున్సిపల్ ప్రత్యేక అధికారి నియమించకపోవడం వల్ల సమస్యలు పరిష్కారం కాకుండా కొనసాగుతున్నాయని తెలిపారు. స్మశాన వాటిక,కబ్రస్తాన్ ఏర్పాటు అంశం కూడా పెండింగ్ లో ఉందన్నారు. ఈ కాలనీ మున్సిపాలిటిలో కాలనీ ప్రజలు ఓటు హక్కులు ఇంతకుముందు ఉన్న వార్డుల్లోనే కొనసాగడంతో ఓటు వేసిన తర్వాత తమ సమస్యలను తెలియజేయడానికి బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధిని సంప్రదించే పరిస్థితి లేక పోవడం వల్ల ప్రజలు గందరగోళంలో ఉంటున్నామని అందువల్ల జిల్లా యంత్రాంగం తక్షణమే జోక్యము తీసుకొని డబుల్ బెడ్రూం కాలనీలో అవసరమైన మౌళిక సదుపాయాలను, కాలనీ అభివృద్ధి, నిర్వహణ, సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక మున్సిపల్ ప్రత్యేక అధికారిని నియమించవల్సిందిగా,మౌళిక సదుపాయాల అమలుకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను గడువులతో ప్రకటించవల్సిందిగా కలెక్టర్ ని కోరారు. సత్వర చర్యలతో కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం అవుతాయని వారు ఆశిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

# గీతంలో సంక్రాంతి సంబరాలు

- సంప్రదాయాల సాంస్కృతిక గొప్పతనాన్ని ప్రదర్శించిన విద్యార్థులు

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 8 తెలంగాణ పత్రిక





హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గురువారం సంక్రాంతి సంబరాలను ఉల్లాసంగా, ఉత్సాహంగా నిర్వహించారు. మన దేశ గొప్ప వ్యవసాయ వారసత్వాన్ని ఈ వేడుకలు ప్రతిబింబించాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణల సంక్రాంతి సంప్రదాయాల సాంస్కృతిక గొప్పతనాన్ని ప్రదర్శించాయి. మొత్తంమీద పంటల వేడుక యొక్క రంగులు సంప్రదాయాలు పండుగ స్ఫూర్తిని సజీవంగా నిలిపాయి. పలు విభాగాల విద్యార్థులు, అధ్యాపకుల మధ్య ఐక్యత, సామరస్యాన్ని సూచిస్తూ భోగి మంటలను వెలిగించడంతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. గొబ్బెమ్మలతో అలంకరించిన సాంప్రదాయ రంగోలి (ముగ్గు) డిజైన్లు, గాలిపటాలు ఎగురవేయడం, సంప్రదాయ దుస్తులలో విద్యార్థులు చేసిన ఆకర్షణీయమైన జానపద, శాస్త్రీయ నృత్య ప్రదర్శనలతో ప్రాంగణమంతా ఉత్సాహభరితమైన సాంస్కృతిక ప్రదేశంగా మారింది. ఈ వేడుకలలో ముఖ్యాంశాల లో ఒకటి, వ్యవసాయంలో రైతుకు అండదండలుగా నిలిచే పశువుల పట్ల కృతజ్ఞతను సూచించే తెలుగు రాష్ట్రాల విలక్షణమైన సంక్రాంతి ఆచారమైన సాంప్రదాయ గంగిరెద్దులు, పండుగ శోభను మరింత ఇనుమడింపజేశాయి. నేటి యువతకు పురాతన పంటల సంప్రదాయాలను పరిచయం చేయడానికి గాను ఎడ్ల బండి సవారీలు కూడా నిర్వహించారు. అరటి ఆకుల పై వడ్డించే సాంప్రదాయ బంతి భోజనం, దీనికి అదనంగా చెరుకు రసం ఈ వేడుకలలో కీలక ఆకర్షణగా నిలిచాయి. గీతంలోని ఇంజనీరింగ్, మేనేజ్ మెంట్, సైన్స్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్, హ్యూమానిటీస్.. ఇలా అన్ని విభాగాల విద్యార్థులంతా ఉత్సాహంగా పాల్గొని, పండుగ అనుభవాన్ని మరుపురాని జ్ఞాపకంగా పదిలం చేసుకున్నారు. తెలుగు సంస్కృతి సారాన్ని ప్రతిబింబించే శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి. ఉల్లాసభరితమైన సాంస్కృతిక ప్రదర్శనలు ప్రాంగణ వాతావరణాన్ని ఉత్సాహభరితంగా మార్చాయి. సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడటానికి, సమగ్ర ప్రాంగణ వాతావరణాన్ని ప్రోత్సహించడంలో గీతం యొక్క నిబద్ధతను ఈ వేడుకలు పునరుద్ఘాటించాయి. ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టరేట్ పర్యవేక్షణలో, విద్యార్థి క్లబ్ అన్వేషణ ఈ సంక్రాంతి సంబరాలను నిర్వహించింది.

# సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న యువ నాయకుడు హరిప్రసాద్

- బూజునూరు గ్రామానికి గర్వకారణంగా నిలుస్తున్న ఎన్ఆర్ఐ

హుజురాబాద్ జనవరి 08 (తెలంగాణ పత్రిక)





ఇల్లంతకుంట మండలం బూజునూరు గ్రామానికి చెందిన యువ నాయకుడు, ఎన్ఆర్ఐ సరిగోమ్ముల హరిప్రసాద్ సేవా భావంతో ముందుకు సాగుతూ గ్రామ ప్రజల మనసులు గెలుచుకుంటున్నారు. విదేశాల్లో స్థిరపడినా, తన మట్టి మీద ప్రేమను మరచిపోకుండా ఎన్నో సామాజిక కార్యక్రమాల్లో ముందుండి నడుస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. గ్రామంలోని నిరుపేద కుటుంబాలు, నిరుద్యోగ యువతకు భరోసాగా నిలుస్తూ, పేద విద్యార్థులకు సైకిళ్లు, స్కూల్ బ్యాగులు, పుస్తకాలు పంపిణీ చేసి వారి చదువుకు ప్రోత్సాహం అందిస్తున్నారు. అలాగే ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేద కుటుంబాలకు తన వంతు ఆర్థిక సహాయం అందిస్తూ మానవత్వానికి అర్థం చెబుతున్నారు. గ్రామాభివృద్ధి, ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న హరిప్రసాద్‌ను గ్రామ ప్రజలు ప్రశంసిస్తున్నారు. మాటలకే పరిమితం కాకుండా చేతలతో సేవ చేస్తున్న యువ నాయకుడిగా హరిప్రసాద్ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు సాగాలని గ్రామస్తులు ఆకాంక్షిస్తున్నారు.

## మున్సిపల్ ఎన్నికలలో ఎన్నికల సంఘం నియమాలను పాటించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక 08 జనవరి



త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలలో ఎన్నికల సంఘం నియమాలను పాటించాలి అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు గురువారం రామాయం పేటలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ హాల్, స్ట్రాంగ్ రూమ్‌లను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఆర్డిఓ రమాదేవితో కలిసి పరిశీలించారు. ఎన్నికల ఓట్ల లెక్కింపు కు సంబంధించి అన్ని ఏర్పాట్లు, కౌంటింగ్ హాల్, స్ట్రాంగ్ రూమ్‌లను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచనున్న బ్యాలెట్ పేపర్ల యొక్క భద్రత, సీసీ కెమెరాల ఏర్పాటు, మూడు అంచెల భద్రత, అగ్నిమాపక పరికరాలు, విద్యుత్ సరఫరా తదితర అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. కౌంటింగ్ హాల్‌లో టేబుళ్ల ఏర్పాటు, సిబ్బంది కూర్చునే విధానం, ప్రవేశనిష్క్రమణ మార్గాలు, కంట్రోల్ రూమ్ ఏర్పాట్ల పై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, ఓట్ల లెక్కింపు పూర్తిగా పారదర్శకం గా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేస్తూ, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, పోలీసు శాఖ ఉన్నతాధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడిగా దొంతరవేన రమేష్

- ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఉపసర్పంచ్‌లు



హుజురాబాద్ జనవరి 08 (తెలంగాణ పత్రిక)

జమ్మికుంట మండల ఉపసర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడిగా మాచనపల్లి గ్రామ ఉపసర్పంచ్ రమేష్ యాదవ్ ను ఎన్నుకున్నారు. బుధవారం జరిగిన సమావేశంలో మండలంలోని 15 మంది ఉపసర్పంచు లు రమేష్ కు మద్దతు తెలపడంతో మండల ఫోరం ఉపసర్పంచు ల అధ్యక్షుడిగా రమేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రమేష్ యాదవ్ మాట్లాడుతూ,తనపై నమ్మకంతో ఈ అవకాశాన్ని కల్పించిన సహచర ఉప సర్పంచల అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో గ్రామాల అభివృద్ధి కొరకు ఉపసర్పంచుల సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం తోని అధికారులతో సమస్యల పరిష్కారం కృషి చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా రాష్ట్ర ప్రభుత్వం తోపాటు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆశీస్సులతో కేంద్రం నుండి నిధులు తీసుకురావడానికి కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉప సర్పంచ్ లు పాల్గొన్నారు.

# పదో తరగతిలో శత శాతం ఉత్తీర్ణత సాధించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక 08 జనవరి

పదో తరగతిలో శత శాతం ఉత్తీర్ణత సాధించాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అని అన్నారు. రామాయంపేట మండలంలోని అక్కన్నపేట్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ జిల్లాలో పదో తరగతి విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఉపాద్యయులకు సూచించారు. పాఠశాలలో బోధన విధానం, విద్యార్థుల హాజరు, పరీక్షల కోసం తీసుకుంటున్న చర్యలపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు



నిర్వహించడం, బలహీన విద్యార్థులను గుర్తించి అదనపు శిక్షణ ఇవ్వాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల అభ్యాస స్థాయిని మెరుగుపర్చేందుకు రోజువారీ పరీక్షలు నిర్వహించాలని, తల్లిదండ్రులతో సమన్వయం పెంచాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల ఫలితాలు మెరుగుపడేలా ప్రతి ఒక్కరూ



బాధ్యతతో పనిచేయాలని అన్నారు.నాణ్యమైన మధ్యన భోజనం అందించాలనీ నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అక్కన్నపేట గ్రామ సర్పంచ్ బక్కయ్యగారి యాదగిరి, విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వాహనం నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలి

- రోడ్డు భద్రతపై అవగాహన.
- బైక్ ర్యాలీ నిర్వహించిన.
- హుజురాబాద్ ఎంవిఐ కంచి వేణు.

హుజురాబాద్ జనవరి 08 (తెలంగాణ పత్రిక)

జమ్మికుంట ఫ్లైఓవర్ పై వాహనాల తనిఖీలు భాగంగా రోడ్లపై వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు ఖచ్చితంగా పాటించాలని హుజురాబాద్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాహన దారులు హెల్మెట్ ధరించడం, సీటు బెల్టు పెట్టుకోవడం తదితర భద్రతా నియమాలు పాటిస్తే ఎలాంటి ప్రమాదాలు జరగవన్నారు. ప్రతి ఒక్క వాహనదారునికి తాను, తన కుటుంబం ఎంత ముఖ్యమో మన ఎదురుగారోడ్డు భద్రత మాసోత్స వాలలో భాగముగా బైక్ ర్యాలీ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం 2026 సందర్భంగా భారతదేశవ్యాప్తం గా రోడ్డు భద్రతపై అవగాహన పెంచడానికి అనేక బైక్ ర్యాలీలు కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి . జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు సందర్భంగా



ప్రతి ఒక్కరూ రహదారి భద్రతపై కనీస అవగాహన కలిగి ఉండాలని హుజురాబాద్ వాహనముల తనిఖీ అధికారి కంచి వేణు పేర్కొన్నారు. ముఖ్య ఉద్దేశ్యం రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన కల్పించడం, బాధ్యతాయుతమైన డ్రైవింగ్‌ను ప్రోత్సహించడం.హెల్మెట్ ధారణ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని ర్యాలీల ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. నిబంధనల పాటింపు: అతివేగం నివారించడం, సీట్ బెల్ట్ ధరించడం, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకపోవడం వంటి నియమాల



పై నినాదాలు విద్యార్థుల భాగస్వామ్యం యువతను విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ వారి ద్వారా ప్రజల్లో మార్పు తీసుకురావడానికి కృషి చేస్తున్నారు. కార్యక్రమాల్లో భాగంగా అధికారులు రోడ్డు భద్రత ప్రతిజ్ఞలు చేయిస్తూ, ట్రాఫిక్ నిబంధనల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. వస్తున్న వ్యక్తులు , వాహదారులు అంతే ముఖ్యమన్న విషయం పదే పదే గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తస్మా నాయకులు తిరుపతి రెడ్డి రవాణా శాఖ సిబ్బంది ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్ కత్తులు నాగరాజు, బుర్ర సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ ట్రిబ్యునల్ బాధితులకు అండగా ఉంటాం.

- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

కోదాడ : జనవరి 08(తెలంగాణ పత్రిక)

కోదాడ పట్టణ పరిధిలోని చెరువు కట్ట ప్రాంతంలో గ్రీన్ ట్రిబ్యునల్ పేరు మీద నోటీసులు అందుకున్న పలు ప్రాంతాలలో గురువారం మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పర్యటించి అక్కడి నివాసితులను కలిసి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.తాము గత 50 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో ఉంటున్నామని చిన్నచితక కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని, వచ్చిన డబ్బులతో ఎంతో కొంత దాచుకుని నిర్మాణాలు చేపట్టుకున్నామని, ఈ కట్టిన ఇళ్లకు ప్రభుత్వం నల్లా బిల్లు, కరెంట్ బిల్లు తదితర ఏ బిల్లులైనా వసూలు చేస్తుందని, అలాంటి పర్మిషన్లు ఇచ్చిన ప్రభుత్వం కోర్టుల పేరుతో ఇలా నోటీసులు ఇవ్వడం సమంజసం కాదని, గత ఎన్నికల్లో మాకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చి ఓట్లు వేయించుకుని గెలిచిన ఎమ్మెల్యే ఇప్పుడు మేము ఇంత ఇబ్బందుల్లో ఉంటే కనీసం స్పందించడం లేదని కన్నీరు మున్నీరవుతూ మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ కి స్థానికులు తమ బాధను వెలిబుచ్చారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ.వాస్తవానికి ఈ చెరువు విస్తీర్ణం 1100 ఎకరాలని కానీ అధికారులు రికార్డులలో తప్పులు చూపిస్తున్నారని,



ఈ ప్రాంతం లో ఇప్పటికే పెద్ద పెద్ద బిల్డింగులు, వాణిజ్య సముదాయాలు, అపార్ట్మెంట్లు నిర్మాణం చేశారని అలాంటి వారిని వదిలిపెట్టి కేవలం రెక్కాడితే డొక్కాడని కుటుంబాలను ఆసరాగా చేసుకుని ఈ నోటీసులు అందజేయడం సమంజసం కాదని అన్నారు. 50 ఏళ్ల నుండి ఈ ప్రజలు ఇక్కడే నివసిస్తున్నారని గతంలో కలెక్టర్ వీళ్ళకి స్వయంగా పట్టాలు కూడా అందజేశారని, పట్టా ల్యాండ్ అని అమ్మితే నిరుపేదలు వీటిని కొనడం జరిగిందని అందుకు సంబంధించిన సేల్ డిడిలు కూడా ఉన్నాయని అంతేకాకుండా వీళ్ళకి ప్రభుత్వాలు పట్టణంలో వసూలు చేసే అన్ని పనులను వీళ్ళ నుంచి కూడా వసూలు చేస్తున్నారని, వీళ్లకు ఇల్లు కట్టుకోవడానికి అన్ని అనుమతులు కూడా మంజూరు చేశారని అలాంటి వారే ఈరోజు నోటీసులు అందజేయడం చూస్తుంటే విడ్డూరంగా ఉందని అన్నారు. పట్టణంలో మున్సిపల్ ఎన్నికలు



రాగానే కాంగ్రెస్ పార్టీ నోటీసుల పేరుతో దొంగ నాటకాలకు తెరలేపారని, మళ్లీ వీళ్ళు మాయమాటలు చెప్పి మీ సమస్యలను పరిష్కారం మాతో సాధ్యమని ప్రజల్ని మభ్యపెట్టి మళ్లీ ఓట్లు వేసుకునే పరిస్థితి ఉందని దీనిని ప్రజలందరూ గమనించాలని కోరారు. ఇలాంటి చర్యలను బీఆర్ఎస్ పార్టీ సహించదని బాధితుల పక్షాన ఎంతవరకైనా పోరాడడానికి వెనకాడబోమని, బాధిత కుటుంబాలు ఎవరు అధైర్య పడవద్దు అని మీ అందరికీ బీఆర్ఎస్ పార్టీ పక్షాన మేము అండగా ఉంటామని ఈ విషయంలో ఒక ప్రత్యేక లాయర్ ను నియమించి బాధితుల పక్షాన కొట్లాడానికి సిద్ధంగా ఉంటామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పట్టణ అధ్యక్షులు నయుం, మరియు తదితరులు కార్యకర్తలు పెద్దలు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట దమ్మపేట మండలాల్లో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే జారె

తెలంగాణ పత్రిక దమ్మపేట జనవరి 8

అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఈరోజు దమ్మపేట అశ్వారావుపేట మండలాల్లో విస్తృతంగా పర్యటించారు ముందుగా గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో కల్యాణలక్ష్మి పథకం కింద లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను అందజేశారు అనంతరం బాలరాజుగూడెం పంచాయతీ దిబ్బ గూడెం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రీ ప్రైమరీ పాఠశాలను ప్రారంభించారు అనంతరం పట్వారిగూడెం ప్రధాన సెంటర్ నందు రోడ్డు విస్తరణ పనులు పరిశీలించారు. తదుపరి అశ్వారావుపేట మండల కేంద్రంలో సీఎం కప్ టార్చ్ ర్యాలీ ను ప్రారంభించారు విద్యుత్ ప్రమాదంలో మరణించిన అశ్వారావుపేటకు చెందిన జూజం బంగారురావు కుటుంబానికి, అలాగే దమ్మపేట మండలం రంగవారి గూడెం గ్రామానికి చెందిన తంగేళ్ళముడి పోలయ్య కుటుంబానికి రూ 5 లక్షల చొప్పున మొత్తం రూ10 లక్షల ఎక్స్గ్రేషియా చెక్కులను అందజేశారు అనంతరం దమ్మపేట మండలం అక్కినేపల్లి పంచాయతీ వెంకటరాజపురం గ్రామంలో నిర్వహించిన విద్యుత్ ప్రజాబాట కార్యక్రమంలో పాల్గొని విద్యుత్ అధికారులతో



కలిసి కరెంట్ సమస్యల పరిష్కారం మెరుగైన సేవలు ప్రభుత్వ రాయితీలు గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతి నిధులు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ క్షమాపణ చెప్పాలి



భిక్కనూరు జనవరి 08 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూరు పట్టణ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఉప్పరి రమేష్ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో బుధవారం రోజు అఖిలపక్ష ఆధ్వర్యంలో కొత్త ఫార్మా కంపెనికి వ్యతిరేకంగా జరిగినటువంటి ప్రజాభిప్రాయ సేకరణలో పార్టీలకతీతంగా హాజరు కావడం జరిగింది, ప్రజాభిప్రాయ సేకరణ సమయంలో అన్ని పార్టీల నాయకులు, రైతులు, వివిధ గ్రామల ప్రజలు,మండలంలోని న్యాయవాదులు,పాల్గొని వారి వారి అభిప్రాయాలను తెలిపారు, అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమ్ రెడ్డి ప్రజాభిప్రాయ సేకరణలో రైతుల పట్ల మండల ప్రజల పట్ల మట్లాడాల్సింది పోయి,ప్రజల పక్షాన నిలిచినటువంటి భారతీయ జనతా పార్టీ మండల నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం,ఆ ప్రాంగణంలో గందరగోళం సృష్టించడం వలన రైతులు యువకులు అసయంవ్యక్తం చేశారు, ఈ సమయంలో స్థానిక ఏమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి పైన అనుచిత వ్యాఖ్యలు చేయడం,మరియు ఇతర పార్టీ నాయకులపై కూడా దురుసుగా ప్రవర్తన చేస్తూ అక్కడ గొడవ సృష్టించాలని చూసిన అతను,తన సొంత లాభం కోసం అక్కడ ఉన్న జనాలను తప్పుదోవ పట్టించాలని చూశారు, ఫార్మా కంపెనీకి అనుకూలంగా ఉన్నట్లు ప్రజలు,రైతులు ఆందోళన చెందుతున్నారు, మండల ప్రజలకు, రైతులకు, జే,ఏ,సీ,కి బహిరంగ క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కోశాధికారి రెడ్డి గారి రమేష్ రెడ్డి, బీజేవైఎం జిల్లా నాయకులు రాజశేఖర్ రెడ్డి, అనిల్, బిజెపి మండల ఉపాధ్యక్షులు అరిగే నర్సింలు, నరేందర్ రెడ్డి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పిచ్చికుక్క స్వైర విహారం

చండూర్ తెలంగాణ పత్రిక జనవరి 8



చండూరు మున్సిపాలిటీలో గురువారం పిచ్చికుక్క స్వైర విహారం చేసింది. స్థానిక కస్తాల రోడ్డు సమీపంలో వివిధ పనుల నిమితం బ్యాంకు కు వచ్చిన వివిధ గ్రామాల వారితో పాటు మున్సిపాలిటీకి చెందిన 12 మంది పై దాడి చేసి గాయ పరిచింది. స్థానికులు వారిని చండూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుక్క కాటుకు గురైన వారికి వైద్య సిబ్బంది యాంటి రేబిస్ వాక్సిన్ ఇచ్చి చికిత్స అందించారు. మెరుగైన చికిత్స కోసం 10 మందిని నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు వైద్య అధికారి మాస రాజు, తెలిపారు. కొందరు స్థానికులు పిచ్చి కుక్కను పట్టుకొని చంపేసినట్లు తెలిపారు.

# విద్యార్థులకు టీ-షర్టుల పంపిణీ

తెలంగాణ పత్రిక జనవరి 8



మండలంలోని ఏడునూతుల జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు గురువారం స్థానిక వ్యాపారస్తుడు ఈరంటి భాస్కర్ 120 టీ-షర్టులు పంపిణీ చేశారు. పాఠశాలలో తాజాగా ప్రవేశ పెట్టిన హౌస్ విధానం ప్రకారం30 ఎల్లో, 30 గ్రీన్, 30 రెడ్, 30 బ్లూప్రతి హౌస్‌కు సమానంగా విద్యార్థులకు టీ-షర్టులు అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఐక్యత, జట్టు భావన పెంపొందించడమే లక్ష్యంగా నిర్వాహకులు పేర్కొన్నారు. సామాజిక బాధ్యతగా ముందుకొచ్చి విద్యార్థుల అవసరాలను గుర్తించి సహాయం చేసిన దాత ఈరంటి భాస్కర్‌ను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యా యులు అభినందించారు, విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు.

## గొల్లగూడెం సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డ్ ,మెంబర్లను అభినందించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సదాశివపేట, డిసెంబర్ 8, (తెలంగాణ పత్రిక )



సదాశివపేట మండలం గొల్లగూడెం గ్రామ సర్పంచ్ మునిగే సుజాత నవీన్ కుమార్, ఉప సర్పంచ్ కొల్కూరి అశోక్ కుమార్, వార్డు మెంబర్లతో గురువారం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌ను సదాశివ పేటలో తన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ వారికి శుభాకాంక్షలు తెలిపి అభినందించి సన్మానించారు. అనంతరం గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ను శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తన వంతు పూర్తి మద్దతు సహకారం ఉంటుందని భరోసా కల్పించారు.గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి పక్షాన అద్భుతంగా కృషి చేసిన నాయకులను, కార్యకర్తలను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ద గొల్ల ఆంజనేయులు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింత సాయినాథ్,గ్రామ మాజీ సర్పంచ్ నవీన్ కుమార్, మాజీ ఉప సర్పంచ్ ,గ్రామ శాఖ అధ్యక్షుడు నీరడి సర్వేశం, ఎరుకల సంఘం అధ్యక్షుడు ఏం గోపాల్, వార్డు మెంబర్లు,మాజీ వార్డు సభ్యులు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సూర్యనారాయణకు నివాళులర్పించిన శ్రీశైలం గౌడ్



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 8:
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి 281 డివిజన్ రంగారెడ్డి నగర్‌లో రంగారెడ్డి నగర్ శెట్టిబలి సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ ఇటీవల ఆకస్మికంగా మరణించగా, వారి కుటుంబ సభ్యులు కృష్ణ, నరసింహలను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శ్రీ కూన శ్రీశైలం గౌడ్ పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ సూర్యనారాయణ చిత్ర పటానికి పూలమాల వేసి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం రంగారెడ్డి నగర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేవేందర్ ఇటీవల మోకాలి శస్త్రచికిత్స చేయించుకున్న సందర్భంగా వారిని పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మోటే శ్రీనివాస్ యాదవ్, శెట్టిబలిజ సంఘం నాయకులు భాస్కర రావు, దుర్గాప్రసాద్, నరసింహమూర్తి, చలపతి రావు, రాంబాబు, రామకృష్ణ, అలాగే రంగారెడ్డి నగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు బాలరాజ్, రమేష్ మంజూల్కర్, బండారు నారాయణ, షాకీర్, తోకల శ్రీనివాస్, జ్ఞానేశ్వర్ రెడ్డి, రాకేష్, రామగిరి, బస్తీ నాయకులు మరియు శెట్టిబల్లి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## బ్యారేజ్ పనులను వేగవంతం చేయాలి నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



మామడ మండల్ రిపోర్టర్ జనవరి 8 తెలంగాణ పత్రిక
నిర్మల్ మామడ మండల్ లోని పొన్కల్ గ్రామంలో నిర్మిస్తున్న సదర్మాట్ మినీ బ్యారేజ్ పనులను గురువారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఎస్పీ జానకి షర్మిల అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు త్వరలో బ్యారేజ్ ప్రారంభోత్సవానికి తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రారంభోత్సవానికి రానున్న నేపథ్యంలో అవసరమైన అన్ని ఏర్పాట్లను సమయానికి పూర్తి చేయాలని అక్కడ ఉన్న అధికారులకు సూచించారు సూచించిన అనంతరం ఆ గ్రామంలో నుండి ప్రాజెక్ట్ ఆయకట్ట మీదుగా రోడ్డు వెడల్పు పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ అదనపు ఎస్పీ సాయి కిరణ్ ఆర్డీవో రత్న కళ్యాణి మామడ తాసిల్దార్ శ్రీనివాస్ రావు మామడ ఎస్సై అశోక్ నీటిపారుదల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌లు, పాలకవర్గ సభ్యులు సమన్వయంతో పని చేయాలి .

- కోటగిరి ఎంపీడీవో విష్ణు.



కోటగిరి తెలంగాణ పత్రిక జనవరి 8.
కోటగిరి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్థానిక గ్రామపంచాయితీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులకు ఎంపీడీవో విష్ణుతో పాటు కార్యాలయం సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సన్మానం సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ..... గ్రామంలోని సమస్యలన్నీ ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకురావాలని నూతన సర్పంచులకు ఆయన సూచించారు.గ్రామంలో అభివృద్ధికి ప్రతి ఒక్క సర్పంచులు సహకరించాలని సమావేశంలో తెలియజేశారు. ఈ సన్మాన సమావేశం నూతన సర్పంచుల పరిచయ వేదికగా ఏర్పాటు చేసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. సర్పంచులు కార్యదర్శులు కలిసి సమన్వయంగా పనిచేసినప్పుడు గ్రామాలన్నీ అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు బర్ల మధుకర్ ఇరువంత్ రావు పటేల్ పుప్పల గంగారం రామకృష్ణ హనుమంతు శ్రీధర్ గౌస్ కొర్ర రవి నాయక్ శ్వేత సూర్యకాంత్, వీరమని అర్జున్, సీతా కుమారి శ్రీహరి రంగదాసు చౌదరి, మీనాబాయి జగన్నాథరావు, మౌనిక విజయ్, సంకీబాయి శంకర్, పుష్ప బాయి విట్టల్ పటేల్, అధికారులు ఎంపీడీవో విష్ణు సూపర్డెంట్ శ్రీనివాస్ రెడ్డి జూనియర్ అసిస్టెంట్ విట్టల్ ఏపీఓ గంగారం గ్రామపంచాయతీ కార్యదర్శులు స్వప్న ప్రియాంక స్వాతి కవిత ముజాఫర్ బేగ్ ఉమాకాంత్ ఈశ్వర్ ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్కూల్లో బోరు మరియు మోటారు ఏర్పాటు చేసిన దాతలకు ఘన సన్మానం

తెలంగాణ పత్రిక జనవరి 8 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో
గురువారం ఖమ్మం అర్బన్ మండలంలో గల జిపిఎస్ సంభాని నగర్ పాఠశాలయందు దాదాపు రూ. 80,000/- (ఎనభై వేల రూపాయలు) ఖర్చుతో బోరు వేయించి మోటార్ ఏర్పాటు చేయించి దాతృత్వం చాటుకున్న దాతలు మిత్ర ఫౌండేషన్ అధ్యక్షులు కురువెళ్ళ ప్రవీణ్ కుమార్ 40000 రూపాయలు విలువ గల మోటర్ దాత ను, అదేవిధంగా బోర్ వేయించి మరో రూ.40,000/- విలువైన ఖర్చు పంచుకొన్న 19వ డివిజన్ కార్పోరేటర్ సిహెచ్ వెంకట నారాయణ మరియు పాఠశాల ఉపాధ్యాయురాలు సూర్యకుమారి మేడం ని కూడా మా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గౌరి మరియు పాఠశాల సిబ్బంది, విద్యాశాఖ పక్షాన మండల విద్యాశాఖ అధికారి. శైలజా లక్ష్మి , ఏ ఎం ఓ పెసర ప్రభాకర్ రెడ్డి , సీఎంఓ ప్రవీణ్ కుమార్, కాంప్లెక్స్ హెచ్ఎం సిహెచ్ కృపాబాలా నందం సన్మానించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొనిన ఏ ఎం ఓ పెసర ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కురువెళ్ళ ప్రవీణ్ కుమార్ , కార్పోరేటర్ వెంకట నారాయణ



మరియు సూర్యకుమారి దాతృత్వ గుణాన్ని ప్రశంసించారు. పాఠశాల భౌతిక వసతులు మెరుగుపరచడంలో కేవలం ప్రభుత్వమే గాకుండా ఇలాంటి దాతల సహకారం ద్వారానే మెరుగైన వసతులు ఏర్పడి అభ్యసనాభివృద్ధికి తోడ్పడతాయని సీఎమ్ఓ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. మెరుగైన వసతుల రూపకల్పనకు కృషిచేస్తున్న మా ఉపాధ్యాయులను ఎంఈఓ శైలజాలక్ష్మి అభినందించారు. పాఠశాల అవసరాలు విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు పెంపొందించడంలో కృషి చేస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు మరియు పాఠశాల అభివృద్ధి కొరకు సహకరిస్తున్న దాతలను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చల్లగాని కృపాబాలానందం కొనియాడారు. కార్యక్రమాన్ని కూచావల్లాల్ ప్రధానోపాధ్యాయులు జీవన్ నిర్వహించారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో పాల్గొని పాఠశాలకు వాటర్ ప్యూరిఫైర్‌ను కూడా ఇప్పిస్తానని బండి నాగేశ్వర్ రావుని కూడా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పై వారితో పాటు మా పాఠశాల ఉపాధ్యాయులు ఎస్.కె పర్వీన్, బి. ఉష, కె. మీనా, సి ఆర్ పి హారిక, విద్యార్థుల తల్లిదండ్రులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్మన్ టి. అరుంధతి మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసి దాతలను ఘనంగా సన్మాఇంచిన, మమ్ములను అభినందించిన, మా పిల్లలను ప్రోత్సహించిన అధికారులు ఏ ఎం ఓ పెసర ప్రభాకర్ రెడ్డి కి, సీఎంఓ ప్రవీణ్ కుమార్ కి, ఎంఈఓ ఖమ్మం అర్బన్ మండలం ఏ వి శైలజాలక్ష్మి కి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చల్లగాని కృపాబాలానందం కి, జీవన్ కి, బండి నాగేశ్వరరావు కి, అందరికీ పేరుపేరునా ధన్యవాదములు తెలుపుకున్నారు.

## పలు కుటుంబాలకు మాజీ ఎంపీ నామ పరామర్శ

తెలంగాణ పత్రిక జనవరి 8 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో
బీఆర్ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు గురువారం నాడు జిల్లాలో పర్యటించారు. అందులో భాగంగా పలు కుటుంబాలను ఆయన పరామర్శించారు. తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెం వాస్తవ్యులు, మాజీ జడ్పీటీసీ ఇంటూరి బేబి మాతృమూర్తి, మాజీ డీసీసీబీ డైరెక్టర్ శేఖర్ అత్తయ్య నూకారపు వీరమ్మ పెద్దకర్మ కు హాజరై ఆమె చిత్ర పటానికి పూలు వేసి ఘన నివాళులర్పించారు. అలానే వీరమ్మ భర్త రామనాథంను వారి కుటుంబ సభ్యులను నామ పరామర్శించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో నామ వెంట తిరుమలాయపాలెం, ఖమ్మం రూరల్, కూసుమంచి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భాష బోయిన వీరన్న, బెల్లం వేణుగోపాల్, వేముల



వీరయ్య, జిల్లా నాయకులు, మల్లీడి వెంకన్న, కనకమేడల సత్యనారాయణ, మోరంపూడి ప్రసాదరావు, మాజీ జడ్పీటీసీ వై వరప్రసాద్, రామచంద్రనాయక్, నాయకులు మట్టా వెంకటేశ్వరావు, బాలాజీ, శ్రీను, ఊడుగు వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు. అంతకు ముందు ఖమ్మం కార్పొరేషన్ మూడవ పట్టణ వాస్తవ్యులు కాంపాటి రామచంద్రయ్య ఇటీవల పరమపదించారు కాగా నామ నాగేశ్వరరావు వారి స్వగృహానికి వెళ్లి



రామచంద్రయ్య చిత్ర పటానికి పూలు వేసి నివాళు లర్పించారు. వారి కుమారులు కాంపాటి అనంతరామయ్య, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు ను పరామర్శించారు.ఈ కార్యక్రమం లో తాళ్లూరి శ్రీనివాసరావు, బాతురాజు కనకయ్య, వాకాదాని కోటేశ్వరరావు, పాల్వంచ రాజేష్, తాళ్లూరి హరీష్, రేగళ్ల కృష్ణ ప్రసాద్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అశ్వారావుపేట దమ్మపేట మండలాల్లో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే జారె

తెలంగాణ పత్రిక జనవరి 8 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో
గౌరవ అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఈ రోజు దమ్మపేట అశ్వారావుపేట మండలాల్లో విస్తృతంగా పర్యటించారు ముందుగా గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో కల్యాణలక్ష్మి పథకం కింద లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను అందజేశారు అనంతరం బాలరాజుగూడెం పంచాయతీ దిబ్బ గూడెం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రీ ప్రైమరీ పాఠశాలను ప్రారంభించారు అనంతరం పట్వారిగూడెం ప్రధాన సెంటర్ నందు రోడ్డు విస్తరణ పనులు పరిశీలించారు. తదుపరి అశ్వారావుపేట మండల కేంద్రంలో సీఎం కప్ టార్చ్ ర్యాలీను ప్రారంభించారు విద్యుత్ ప్రమాదంలో మరణించిన అశ్వారావుపేటకు చెందిన జూజం బంగారు రావు కుటుంబానికి,అలాగే దమ్మపేట మండలం రంగవారి



గూడెం గ్రామానికి చెందిన తంగేళ్ళముడి పోలయ్య గారి కుటుంబానికి రూ 5లక్షల చొప్పున మొత్తం రూ10 లక్షల ఎక్స్గ్రేషియా చెక్కులను అందజేశారు అనంతరం దమ్మపేట మండలం అక్కినేపల్లి పంచాయతీ వెంకటరాజపురం గ్రామంలో నిర్వహించిన విద్యుత్ ప్రజాబాట కార్యక్రమంలో పాల్గొని




విద్యుత్ అధికారులతో కలిసి కరెంట్ సమస్యల పరిష్కారం మెరుగైన సేవలు ప్రభుత్వ రాయితీలు గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వరంగ బ్యాంకుల ప్రైవేటీకరణతో నష్టపోయేది సామాన్య ప్రజలే

- బాగం హేమంతరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు

తెలంగాణ పత్రిక జనవరి 8 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో
ప్రభుత్వరంగ బ్యాంకులను ప్రైవేటీకరిస్తే అధిక సంఖ్యాకులైన సామాన్య, మధ్యతరగతి ప్రజలే తీవ్రంగా నష్టపోతారని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు అన్నారు. ఆయనతో పాటు రవీంద్రనాథ్ (ఏపీటిబీఈఎఫ్, ఏఐయూబీఈఏ ప్రెసిడెంట్) ఈ విషయాన్ని ఖమ్మంలో జరిగిన కార్యక్రమంలో వెల్లడించారు. ప్రభుత్వరంగ బ్యాంకుల పరిరక్షణ లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ బ్యాంకు ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఏపీటిబీఈఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనజాగృతి సైకిల్ యాత్ర మంగళవారం సాయంత్రం ఖమ్మం నగరానికి చేరుకుందని తెలిపారు. ఈ యాత్రను హైదరాబాద్‌లో కెనరా బ్యాంకు ఉద్యోగి కామ్రేడ్ ఉమామహేష్ ప్రారంభించారని, ఆయనకు అభినందనలు తెలిపారు . జనవరి 6వ తేదీన హైదరాబాద్ నుంచి బయల్దేరిన ఈ జనజాగృతి సైకిల్ యాత్ర జనవరి 7వ తేదీ సాయంత్రానికి ఖమ్మం చేరుకుందని తెలిపారు. ఈ యాత్ర ప్రధాన లక్ష్యాలు: ప్రభుత్వరంగ బ్యాంకుల ప్రైవేటీకరణ, విలీనాలను వెంటనే నిలిపివేయాలి. బ్యాంకుల్లో తగినంత నియామకాలు తక్షణమే చేపట్టాలి. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న 5 రోజుల పనిదినాల విధానాన్ని అమలు చేయాలి. ప్రభుత్వరంగ బ్యాంకుల ప్రైవేటీకరణ వల్ల ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులు, చిరు వ్యాపారులు, బడుగు-బలహీన వర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని వారు హెచ్చరించారు. అలాగే




కేంద్ర ప్రభుత్వం బడా కార్పొరేట్లకు ఇచ్చే బకాయి రుణ మాఫీలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఖమ్మం నగరం నుంచి జనజాగృతి సైకిల్ యాత్రకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్, ఏపీటిబీఈఎఫ్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కామ్రేడ్ సమద్ ఖాన్, ఖమ్మం జిల్లా బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య కోఆర్డినేషన్ కమిటీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ రాజేష్, ఉపాధ్యక్షులు వి.శ్రీకాంత్, కుమార్, ఏఐటీయూసీ నాయకులు శివరామకృష్ణ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# యాగంటి శ్రీనివాసరావు మృతి పట్ల మాజీ ఎంపీ నామ దిగ్భ్రాంతి

- యాగంటికి మాజీ ఎంపీ నామ, మాజీ ఎమ్మెల్యే సండ్ర ఘన నివాళ్లు
- ప్రజా నాయకుడిని కోల్పోవడం పార్టీకి తీరని లోటు - మాజీ ఎంపీ నామ
- యాగంటి శ్రీను బౌతికకాయానికి నివాళ్లు అర్పిస్తూ బావోద్వేగానికి లోనైనా మాజీ ఎంపీ నామ

తెలంగాణ పత్రిక జనవరి 8 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో



సత్తుపల్లి రూరల్ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు మృతి పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. గురువారం నాడు యాగంటి శ్రీను మరణ వార్త తెలిసిన వెంటనే నామ తన అన్ని కార్యక్రమాలు రద్దు చేసుకొని హుటాహుటిన సత్తుపల్లి బయలుదేరి రామానగరంలోని వారి స్వగృహానికి సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తో కలిసి వెళ్లారు. అక్కడ యాగంటి శ్రీను పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిస్తూ మాజీ ఎంపీ నామ బావోద్వేగానికి లోనయ్యారు. శ్రీను మంచి ప్రజా నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారని అలాంటి నాయకుడి మృతి బీఆర్ఎస్ పార్టీకి, వారి కుటుంబానికి తీరని లోటన్నారు. ఆయన పార్టీకి అలానే బీసీ నేతగా ఆయన చేసిన సామాజిక సేవ కార్యక్రమాలను కొనియాడటంతో పాటుగా ఆయన తో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా నామ గుర్తు చేసుకున్నారు. వారి ఆత్మకి శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమం లో మాజీ జిల్లా గ్రంధాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వర రావు, మాజీ సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ లు శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, వనమా వాసు, మాజీ జడ్పీటీసీ కూసంపూడి రామారావు, పట్టణ పార్టీ ప్రెసిడెంట్ షేక్ రఫీ, మాజీ కౌన్సిలర్ చంద్ పాషా, యూత్ నాయకులు వల్లభనేని పవన్, పర్వతనేని వేణు, సుంకర వాసు, మధిర మాజీ సొసైటీ చైర్మన్ బిక్కి కృష్ణప్రసాద్, మధిర మండలం మహాదేవపురం గ్రామ సర్పంచ్ వాసిరెడ్డి నాగేశ్వర రావు, జిల్లా నాయకులు మొండితోక జయకర్, యాస రాంబాబు, ఎమ్ నాగేశ్వరరావు, కామా శాంసన్, యం. వెంకటేశ్వరరావు, సాలి విజయ్, పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణప్రసాద్, హరీష్ తదితరులు ఉన్నారు.

# దృష్టిలోపం గల వారి కోసం ఆధునిక సదుపాయాలతో ప్రత్యేక శ్రవణ గ్రంథాలయం ప్రారంభం

- రాష్ట్రంలోనే జిల్లాలో మొట్టమొదటిది.... జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య
- అంధులు సౌండ్ లైబ్రరీని సద్వినియోగం చేసుకోవాలి
- శాసనసభ్యులు చింతా ప్రభాకర్

సంగారెడ్డిజనవరి 08(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....





దృష్టిలోపం (విజువల్లీ ఛాలెంజ్డ్) గల వారికి సాంకేతిక పరిజ్ఞానం ద్వారా విద్య, సమాచారం సులభంగా అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో సంగారెడ్డి జిల్లాలో అంధుల శ్రవణ గ్రంథాలయం (సౌండ్ లైబ్రరీ) ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. మహిళా శిశు, వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయంలో గురువారం అంధుల శ్రవణ గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య,శాసనసభ్యులు చింతా ప్రభాకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్యలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ సౌండ్ లైబ్రరీ ద్వారా దృష్టిలోపం గల వారు కంప్యూటర్ వినియోగం, పుస్తక పఠనం, ఇంటర్నెట్ బ్రౌజింగ్ వంటి కార్యకలాపాలను స్వయంగా నిర్వహించగలరని తెలిపారు. ప్రత్యేక సాఫ్ట్‌వేర్ సహాయంతో కంప్యూటర్‌ను పూర్తి స్థాయిలో ఆపరేట్ చేయడం, చదువు, అభ్యాసం, డాక్యుమెంట్ల వినియోగం వంటి పనులు సులభంగా చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ లైబ్రరీలో భారతీయ భాషల స్కాన్ అండ్ రీడ్ సౌకర్యం అందుబాటులో ఉందని తెలిపారు. దీని ద్వారా విజువల్లీ ఛాలెంజ్డ్ విద్యార్థులు ముద్రిత పుస్తకాలను నేరుగా స్కాన్ చేసి చదవగలరని చెప్పారు. ఆఫ్‌లైన్‌తో పాటు గూగుల్ ఏఐ ఆధారిత ఆన్‌లైన్ విధానాలు కూడా అందుబాటులో ఉన్నాయని వివరించారు. దృష్టిలోపం గల వారి వినియోగానికి అనుగుణంగా 10 ఏంజెల్ ప్లేయర్లు (డీజీ ప్లేయర్లు) ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటి ద్వారా స్కాన్ చేసిన పుస్తకాలు, ఎడిటబుల్ ఫైళ్లు, పీడీఎఫ్ ఫార్మాట్లో ఉన్న పుస్తకాలను కాపీ చేసి వినియోగించుకోవచ్చని, కంప్యూటర్ అవసరం లేకుండానే తెలుగు, హిందీతో తదితర భారతీయ భాషల పుస్తకాలను ఆడియో రూపంలో వినే సౌకర్యం ఉందని, భారతీయ యాసతో స్పష్టంగా చదివే విధానం ఈ లైబ్రరీ ప్రత్యేక ఆకర్షణగా ఉందన్నారు. అలాగే బ్రెయిలీ ప్రింటింగ్ సదుపాయం కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇంగ్లీష్ లేదా తెలుగు భాషల్లో ఉన్న పుస్తకాలను (పీడీఎఫ్, జేపీజీ లేదా ముద్రిత రూపంలో) బ్రెయిలీ లిపిలోకి మార్చి ముద్రించడం ద్వారా దృష్టిలోపం గల వారు బ్రెయిలీ లిపి ద్వారా పుస్తకాలను చదవగలరని వివరించారు. ఈ సౌండ్ లైబ్రరీ దృష్టిలోపం గల విద్యార్థుల విద్యా పురోగతి, స్వావలంబనకు తోడ్పడటంతో పాటు ఆధునిక సాంకేతికతను వారికి మరింత దగ్గర చేస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. శాసన సభ్యులు చింతా ప్రభాకర్ మాట్లాడుతూ, ఎక్కడా లేని విధంగా దృష్టిలోపం గల వారి కోసం జిల్లాలో శ్రవణ గ్రంథాలయం ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. దివ్యాంగులు ఈ సౌకర్యాలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య మాట్లాడుతూ, ప్రభుత్వ ఆలోచన మేరకు ఈ సౌండ్ లైబ్రరీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సద్వినియోగం చేసుకున్నప్పుడే దీని సార్థకత ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ సహకారంతో దివ్యాంగులు మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అంతకు ముందు లూయిస్ బ్రెయిలీ 217వ జయంతి వేడుకలు నిర్వహించి, ప్రత్యేక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు, వికలాంగుల సంక్షేమ శాఖ అధికారి లలిత కుమారి, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి వసుంధర, పంచాయతీ రాజ్ శాఖ డీఈ దీపక్, వివిధ దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు, డీడబ్ల్యూఓ కార్యాలయ అధికారులు, సిబ్బంది, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్‌నగర్ లేకపోతే ఓటమి భయం సోమిరెడ్డి పై కాంగ్రెస్ ఆరోపణ





పటాన్చెరు నియోజకవర్గం జనవరి 8 తెలంగాణ పత్రిక

తెల్లాపూర్ జీహెచ్ఎంసీ పరిధిలో మాజీ సర్పంచ్ సోమిరెడ్డి చేసిన ఆరోపణలపై కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా తెల్లాపూర్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్. రవీందర్, మాజీ కౌన్సిలర్ భరత్ సంయుక్తంగా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యుత్‌నగర్ అంశాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయం చేయడం సరికాదని అన్నారు. సోమిరెడ్డి ప్రభుత్వంలో ఉన్న సమయంలో తెల్లాపూర్ మున్సిపాలిటీ ప్రజలకు ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. ఇప్పటివరకు తెల్లాపూర్ పరిధిలో కనీసం ఒక హెల్త్ సెంటర్ కూడా ఏర్పాటు చేయలేదని విమర్శించారు. అలాగే కొల్లూరులో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో ఒక్కరికి కూడా ఇల్లు ఇవ్వని ఘనత సోమిరెడ్డికే దక్కుతుందని ఆరోపించారు. మాజీ చైర్మన్‌గా ఆయన సతీమణి లలితా సోమిరెడ్డి ఉన్న సమయంలో తెల్లాపూర్ ప్రాంతంలో ప్రజలకు అవసరమైన అభివృద్ధి ఏం జరిగిందో బహిరంగ చర్చకు రావాలని కాంగ్రెస్ నాయకులు సవాల్ విసిరారు. ఇష్టం వచ్చినట్టు కాంగ్రెస్ పార్టీపై, పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ పై వ్యక్తిగత దూషణలకు దిగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ప్రజలు సోమిరెడ్డికి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ధైర్యం ఉంటే బహిరంగ చర్చకు రావాలని మరోసారి సవాల్ చేశారు. భారతీనగర్ డివిజన్‌లో విద్యుత్‌నగర్‌ను కలపడం తమకూ ఇష్టం లేదని తెలిపారు. అయితే ఈ అంశంపై సోమిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్షకు తమను ఆహ్వానించి ఉంటే తప్పకుండా హాజరై మద్దతు తెలిపేవారమని చెప్పారు. స్థానిక ప్రజాప్రతినిధులను పక్కన పెట్టి కేవలం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దీక్ష నిర్వహించడం సిగ్గుచేటని విమర్శించారు. విద్యుత్‌నగర్ లేకపోతే ఎన్నికల్లో గెలిచే అవకాశం ఉండదన్న భయంతోనే సోమిరెడ్డి ఈ అంశాన్ని రాజకీయంగా వాడుకుంటున్నారని ఆరోపించారు. ఇలాంటి చర్యలు కొనసాగిస్తే తప్పకుండా తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. పటాన్‌చెరు సర్కిల్ కార్యాలయం తెల్లాపూర్‌లోనే ఏర్పాటు కావడం కాంగ్రెస్ పార్టీకి సంతోషకరమైన విషయమని తెలిపారు. త్వరలోనే సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయాన్ని కూడా తెల్లాపూర్ పరిధిలో ఏర్పాటు చేసే అవకాశముందని సమాచారం ఉందని చెప్పారు. అది జరిగితే తెల్లాపూర్ ప్రజలకు ఎంతో ఉపయోగకరమవు తుందని పేర్కొన్నారు. ఇకనైనా కాంగ్రెస్ పార్టీ నాయకులపై విమర్శలు చేసే ముందు ఆలోచించి మాట్లాడాలని సోమిరెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ వార్డ్ సభ్యులు, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలి




ఇల్లంతకుంట జనవరి 8 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలంలో బీసీల సమగ్ర అభివృద్ధి కోసం ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ తరహాలోనే చట్టబద్ధమైన బీసీ సబ్ ప్లాన్‌ను వెంటనే అమలు చేయాలని తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. తెలంగాణ రాజ్యాధికారి పార్టీ అధ్యక్షులు తీన్మార్ మల్లన్న పిలుపు మేరకు, జిల్లా అధ్యక్షులు బుర్ర మల్లేశం గౌడ్, సిరిసిల్ల నియోజకవర్గం కన్వీనర్ గుండవీని దేవరాజు ఆదేశాలతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో మండల అధ్యక్షులు ముగిళ్ళ బాబు, ప్రధాన కార్యదర్శి వల్లాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లంతకుంటలో రిలే నిరాహార దీక్ష



ఇల్లంతకుంట జనవరి 8 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు.సామాజిక ఉద్యమ కారుడు సావనపెల్లి రాకేష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు గడిచినా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మండల సమస్యలపై స్పందించలేదని విమర్శించారు. వెంటనే డిగ్రీ కళాశాల మంజూరు, రోడ్ల సమస్యల పరిష్కారం, మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. హామీ ఇచ్చే వరకు దీక్ష కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి తీపిరెడ్డి తిరుపతి రెడ్డి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు గుండ్రెడ్డి రాజు , బిజెపి రాష్ట్ర నాయకుడు మ్యాకల మల్లేశం పాల్గొన్నారు.

# మండల మాదిగల ఐక్యవేదిక కన్వీనర్‌గా గ్యార దేవరాజ్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 8

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల మాదిగల ఐక్యవేదిక కన్వీనర్ గా గ్యార దేవరాజ్ కో కన్వీనర్లుగా మిద్దె సత్యనారాయణ ఎర్రోళ్ల భీమ్ రావ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు నూతనంగా ఎన్నికైన కన్వీనర్ దేవరాజు మాట్లాడుతూ మాదిగల ఐక్యత కోసం కృషి చేస్తానని తెలుపుతూ తమ నియమాకానికి సహకరించిన వారికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఇరిగి భాను మాట్లాడుతూ మండలం లోని మాదిగల సమస్యపై నిరంతరం ఈ నూతన కమిటీ పని చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో అంబెడ్కర్ సంఘం మండల అధ్యక్షులు ఎర్రోళ్ల శంకర్, అంబెడ్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఇరిగి భాను ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి శనిగరపు నరేష్ వర్మ మండల ఉపాధ్యక్షులు ఇరిగి సందీప్. నాయకులు బంధమీద దేవయ్య, గొల్లపల్లి స్వామి, ఇరిగి నాగరాజ్ పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాముల ఇరుముడిలో శంభీపూర్ కృష్ణ

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 8:



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ పరిధిలోని శంభీపూర్, మల్లంపేట్ ప్రాంతాల నుంచిశబరిమల యాత్రకు బయలుదేరుతున్న అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి దీక్షలు చేపట్టి శబరికి వెళ్లి ఇరుముడి సమర్పిస్తున్న భక్తులు క్షేమంగా యాత్ర పూర్తి చేసి తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, అయ్యప్ప స్వాములు, కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిట్కుల్ కాంగ్రెస్‌కు షాక్ బీఆర్ఎస్‌లో చేరిన 80 మంది



పటాన్చెరు నియోజకవర్గం జనవరి 8 తెలంగాణ పత్రిక

ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 80 మంది నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఇస్నాపూర్‌లోని తన కార్యాలయంలో పటాన్ చెరు మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్, బొల్లారం మాజీ జెడ్పీటీసీ కోలన్ బాల్ రెడ్డి సమక్షంలో వారికి బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గడీల శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ దుష్పరిపాలనకు వ్యతిరేకంగా పోరాడేందుకు బీఆర్ఎస్ సరైన వేదికగా నిలుస్తోందని తెలిపారు. మాజీ మంత్రి హరీష్ రావు పోరాట స్ఫూర్తికి ఆకర్షితులై పెద్ద సంఖ్యలో నాయకులు పార్టీలో చేరడం సంతోషకరమని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి దిశగా కాకుండా తిరోగమన దిశగా సాగుతోందని విమర్శించారు. పోరాటంతో పాటు పటిష్టమైన సంస్థాగత నిర్మాణం అవసరమని, నీతి నిజాయితీ తో ముందుకు సాగితే ప్రజల ఆశీర్వాదం తప్పక లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి అందరూ కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చిట్కుల్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు.

## కొన్ని పత్రికలలో వచ్చిన వార్త అవస్తవం

- ఫేక్ వార్తలు కాదు నిజాలు తెలుసుకొని రాయాలి.....



పరకాల/సంగెం జనవరి తెలంగాణ పత్రిక

కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలు అవస్థమని ఏఈఓ గోనే బిందు తెలిపారు, ఈ సందర్భంగా ఏఈఓ మాట్లాడుతూ వరంగల్ జిల్లా సంగెం మండలం మొండ్రాయి రైతు వేదిక క్లస్టర్ కు సంబంధించి 10 గ్రామాలు ఉన్నాయని ఇవి మొత్తం నేనే చూసుకోవాలని అన్నారు,జిల్లా కలెక్టర్ జిల్లా వ్యవసాయ అధికారి మండల వ్యవసాయ అధికారి ఆదేశాల మేరకు రోజుకు రెండు గ్రామాల చొప్పున గ్రామాల్లోనే యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు, మండ్రాయి రైతువేదికకు తాళలేసి ఉందని కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలు అవస్తమని, మంగళవారం రోజు పల్లారి గూడ గ్రామపంచాయతీ వద్ద మధ్యాహ్నం సమయం ఒకటి వరకు రైతులకు టోకెన్లు పంపిణీ చేశానని నాతోపాటు గ్రామ కార్యదర్శి కారోబరి ఉన్నారని రైతులు కూడా ఉన్నారు, రైతులే సాక్ష్యం అని తెలిపారు, ఏదైనా ఆరోపణ వచ్చినప్పుడు నన్ను లేదా నాపై అధికారిని సమాచారం సేకరించకుండానే పత్రికలలో తప్పుడు రాతలు రాయడం సరైనది కాదు, ఆరోపణలకు నిజరూపం ఉండాలని,ఇలాంటి అసత్య ఆరోపణలు చేసిన వారిపై జిల్లా వ్యవసాయ అధికారి మండల అధికారి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు,

## నూతన సర్పంచిని ఘనంగా సన్మానించిన పీఆర్ ముదిరాజ్ సేవా సమితి



నర్సంపేట/దుగ్గొండి జనవరి 08 తెలంగాణ పత్రిక

దుగ్గొండి మండలం బిక్కజిపల్లె గ్రామం ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ముదిరాజ్ కుల బంధువు బండారి రమేష్ ముదిరాజ్ సర్పంచిగా గెలుపొందారు. ఈ సందర్భంగా పీఆర్ ముదిరాజ్ సేవా సమితి, ముదిరాజ్ మహాసభ సీనియర్ నాయకులు ఓరుగంటి తిరుపతి, పొన్నం రాజు ఆధ్వర్యంలో నూతన సర్పంచ్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న పీఆర్ ముదిరాజ్ సేవా సమితి రాష్ట్ర నాయకులు పులి సదానందం.సింగారపు రామకృష్ణ ముదిరాజ్‌లు. మాట్లాడుతూ, విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో ముదిరాజు బిడ్డల అభివృద్ధి మన రిజర్వేషన్ పరిష్కారానికి మార్గం సుగమం చేస్తుందని చెప్పారు. చట్టసభల్లో ముదిరాజుల సంఖ్య ఎక్కువైతే సమస్యలతో పాటు మన హక్కులు సాధించుకోవచ్చును గంగదేవిపల్లె గ్రామం వలె మండలంలోని ఉత్తమ గ్రామ పంచాయతీగా బిక్కజిపల్లెను తీర్చిదిద్దాలని సర్పంచ్‌కు సూచించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్తానిక గ్రామ సర్పంచ్ బండారి రమేష్ ముదిరాజ్‌తో పాటు పీఆర్ ముదిరాజ్ సేవా సమితి రాష్ట్ర నాయకులు నాయకులు పులి సదానందం సింగారపు రామకృష్ణ బండారి ప్రకాష్, పొన్నం రాజు టి. రవి దండు చిరంజీవి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదాలు కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నాయి

- కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి , జనవరి 8,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రోడ్డు ప్రమాదా లుకుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నాయని కామారెడ్డికలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా గురువారం కామారెడ్డి పట్టణంలో విద్యార్థులతో నిజాంసాగర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలసూచించారు. విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించుకుని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని సూచించాలన్నారు. గతేడాదితో పోలిస్తే.. ఈ ఏడాది 20శాతం ప్రమాదాలు తగ్గాయని తెలిపారు. ఈ సంఖ్య ఇంకా తగ్గాలని పేర్కొన్నారు.






జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ ద్విచక్ర వాహన ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరి ధరించాలని అన్నారు. హెల్మెట్ సిటీ బెల్ట్ టాపిక్ నియమాలు పాటిస్తే ప్రాణ రక్షణ సాధ్యమా అన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను సైతం రిస్క్ లో పెట్టిన అన్నారు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగాయి దరికించాలని సూచించారు అనంతరం వాహనాలు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవధికార సంస్థ కార్యదర్శి నాగమణి విద్యార్థులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతే లక్ష్యం.. ప్రాణాల రక్షణే ముఖ్యం టిజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి

- రోడ్డు భద్రత అవగాహనలో భాగంగా ఐబి నుంచి కలెక్టరేట్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించిన రవాణా శాఖ

సంగారెడ్డి జనవరి 08(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.

జాతీయ రహదారి భద్రత మాసోత్సవం సందర్భంగా గురువారం జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఐబి నుండి జిల్లా కలెక్టరేట్ వరకు బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీలో వివిధ బైక్ షోరూం లకు చెందిన ఉద్యోగులు, సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. టి.జి.ఐ.ఐ.సి చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, ప్రాణాలు చాలా విలువైనవని, నిర్లక్ష్యంతో ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలను తప్పనిసరిగా




పాటించాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రుల పై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించడంలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో కీలకమని తెలిపారు. డీఎస్పీ సత్తయ్య గౌడ్ మాట్లాడుతూ, రోడ్డు సేఫ్టీ నిబంధనలను క్రమశిక్షణతో పాటిస్తే ప్రమాదాలను చాలా వరకు నివారించవచ్చన్నారు. ముఖ్యంగా మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు అవగాహన కల్పించాలని సూచించారు. హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగం తప్పనిసరి కావాలని తెలిపారు. జిల్లా




రవాణా అధికారి అరుణ మాట్లాడుతూ, రోడ్డు భద్రత మాసోత్సవంలో భాగంగా జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలకు రోడ్డు భద్రత పై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి అరుణ, డీఎస్పీ సత్తయ్య గౌడ్, రవాణా శాఖ సభ్యులు తాహెర్, సంబంధిత అధికారులు, సిబ్బంది, వివిధ బైక్ షోరూం ల ఉద్యోగులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వీణవంక బస్టాండ్ సాక్షిగా ఇసుక లారీ డ్రైవర్ల ఇష్టారాజ్యం

- రోడ్డు వెంట వెళ్లాలంటే జంకుతున్న మండల ప్రజానీకం..

వీణవంక ప్రతినిధి, జనవరి 8( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల వ్యాప్తంగా ఇసుక లారీల రాకపోకలతో మానేరు తీర గ్రామాలలో భయానక వాతావరణం ఏర్పడింది. అంతేకాక పోతిరెడ్డిపల్లి, కొండపాక నుండి రెడ్డిపల్లి, మామిడాలపల్లి నుండి వీణవంక, వరకు ఇసుక లారీల రవాణాతో మండల ప్రజలు రోడ్డు వెంట భయపడుకుంటూ వెళ్లే పరిస్థితి దాపరించాయి.వీణవంక మండల కేంద్రంలో బస్టాండ్ సాక్షిగా టీ టైపు ముందు గురువారం మధ్యాహ్నం ఇసుక లారీ డ్రైవర్ల నిర్లక్ష్యం కారణంగా రెండు లారీలు ఎదురెదురుగా



ఒకేసారి రాకతో, లారీలు వెళ్లేందుకు వీలు లేకుండా ఇద్దరు డ్రైవర్లు రెండు లారీలను కొద్దిసేపు అలానే ఆపడం జరిగింది. అనంతరం ప్రయాణికులు డ్రైవర్లను వారించడంతో ఒక లారీ డ్రైవర్ రివర్స్ తీసుకొని వెళ్లడంతో, లోడుతో ఉన్న ఇసుక లారీ వెళ్లిపోవడం జరిగింది. ఇసుక లారీల సంఘటన అధికారుల నిర్లక్ష్యానికి సాక్ష్యంగా నిలిచింది. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇసుక లారీ డ్రైవర్లు రోడ్డు భద్రత సూచనలు పాటించకుండా, ఇష్టారాజ్యంగా నడుపుతూ మండల ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ఇప్పటికైనా అధికారులు మేల్కొని , ఇసుక లారీలను రెడ్డిపల్లి చెక్పోస్ట్ నుండి క్రమ పద్ధతిలో వదలాలని, ఇసుక లారీ డ్రైవర్లకు రోడ్డు భద్రత సూచనలు తెలియజేసి, భారీ ప్రమాదాల జరగాకుండా అప్రమత్తం చేయాలని, మండల ప్రజలు ప్రజా ప్రతి నిధులను ,జిల్లా అధికారులను, మండల అధికారులను, సంబంధిత శాఖ అధికారులు వేడుకుంటున్నారు.

## పటాన్చెరు, రామచంద్రాపురం కేంద్రాలుగానే బల్దియా సర్కిల్ కార్యకలాపాలు..

- అమీన్పూర్, తెల్లాపూర్ పరిధిలో మరో రెండు నూతన డివిజన్లు ఏర్పాటు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు..
- జిహెచ్ఎంసి కమిషనర్ ను కలిసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 8 తెలంగాణ పత్రిక

పరిపాల వికేంద్రీకరణ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జిహెచ్ఎంసి పరిధిలో చేపట్టిన నూతన డివిజన్ల ఏర్పాటులో భాగంగా పటాన్చెరు నియోజక వర్గంలోని తెల్లాపూర్, అమీన్పూర్ పరిధిలో మరో రెండు నూతన డివిజన్లు ఏర్పాటు చేయాలని.. ప్రజల సౌకర్యార్థం పటాన్చెరు, రామచంద్రాపురం కేంద్రాలు గానే సర్కిల్ కార్యకలాపాలు కొనసాగించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ ను పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. గురువారం హైదరాబాద్ లోని జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో జిహెచ్ఎంసి కమిషనర్ తో ఎమ్మెల్యే




జిఎంఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ. దశాబ్దాల చరిత్రతో పాటు నియోజకవర్గ కేంద్రంగా కలిగిన పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిహెచ్ఎంసి పటాన్చెరు సర్కిల్ కార్యాలయాన్ని తెల్లాపూర్‌కి తరలించడం జరిగిందని. పటాన్చెరు కేంద్రంగానే సర్కిల్ కార్యాలయాన్ని స్థానికంగానే కొనసాగించాలని లేనిపక్షంలో ప్రజలతో పాటు పాలనాపరంగా తీవ్ర ఇబ్బందులు నెలకొంటా యని గతంలోనే కమిషనర్‌కు విన్నవించడం జరిగిందని తెలిపారు. దీంతోపాటు అమీన్పూర్ కేంద్రంగా నూతనంగా ఏర్పాటు చేసిన సర్కిల్ కార్యాలయాన్ని రామచంద్రపురం కేంద్రంగా కొనసాగించాలని కమిషనర్ ను కోరినట్లు తెలిపారు. పై రెండు అంశాల పైన కమిషనర్ సానుకూలంగా స్పందించడం జరిగిందని.. అతి త్వరలో ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు అతి త్వరలో వెలువడను న్నట్లు తెలిపారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో నూతనంగా అమీన్పూర్, బీరంగూడ డివిజన్లు ఏర్పాటు చేయడం జరిగిందని.. పాత అమీన్పూర్ మండల పరిధిలోని ఎనిమిది గ్రామాలను కలిపి కిష్టారెడ్డిపేట తో ఒక డివిజన్.. తెల్లాపూర్ డివిజన్ పరిధిలో మరొక నూతన డివిజన్ ఏర్పాటు చేయాలని ఆయన కమిషనర్‌కు విన్నవించారు. నూతన డివిజన్లకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతి పాదనలు పంపనున్నట్లు కమిషనర్ కర్ణన్ ఎమ్మెల్యే జిఎంఆర్ కు తెలిపారు.

## లబ్ధిదారులకు 1లక్ష,40 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

- వెల్దుర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేష్ చారి

వెల్దుర్తిమండల ప్రతినిధి, జనవరి 08 (తెలంగాణ పత్రిక):



సహాయనిధి పథకం నిరుపేదలకు వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ వెల్దుర్తి పట్టణ అధ్యక్షులు మల్లేశం చారి అన్నారు. మండల కేంద్రానికి చెందిన ముగ్గురు బాధితులు అనారోగ్య కారణాలతో ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేసుకుని సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. వారికి ప్రభుత్వం నుండి 1 లక్ష,40 వేల రూపాయలు నిధులు మంజూరయ్యాయి. నేడు బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు చెక్కులు పంపిణీ చేశారు. సీఎం సహాయనిధి పథకం ద్వారా నిరుపేదలకు వైద్యం అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేఖర్ గౌడ్, కృష్ణ గౌడ్, గజం ప్రవీణ్, దండు రాములు, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులలో గల నైపుణ్యాన్ని వెలికి తీయాల్సిన అవసరం ఉంది

**– జిల్లా గ్రంథాలయాల సంస్థల చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి**

**కామారెడ్డి, జనవరి 8,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

గ్రామీణ క్రీడాకారులలో ఉన్న ప్రతిభను వెలికి తీసి వారిని మరింత ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో గ్రామపంచాయతీ, మండల, మున్సిపాలిటీ, జిల్లా స్థాయిలో చీఫ్ మినిస్టర్ కప్ -2025-26 స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, హైదరాబాద్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ,మేజిస్ట్రేట్, కామారెడ్డి అనుమతిలో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధ్వర్యంలో సి.యం.కప్-2025-26 టార్చ్ ర్యాలీ బుధవారం రోజున స్థలం బాయ్స్ హై స్కూల్ నుండి ఇందిరాగాంధీ స్టేడియంలో జిల్లా అదనపు కలెక్టర్ మధుమోహన్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీ మద్ది చంద్రకాంత్ రెడ్డి పచ్చ జెండా ఊపి టార్చ్ ర్యాలీనీ ప్రారంభించారు. అక్కడి నుండి మొదలుకొని నిజాంసా చౌరస్తా - మున్సిపల్ ఆఫీస్ - న్యూ బస్టాండ్ - గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ మీదుగా ఇందిరాగాంధీ స్టేడియం లో ర్యాలీ ముగించడం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శ్రీయుత జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయికి చేర్చేందుకు 2028లో జరగనున్న ఒలింపిక్ క్రీడలలో మరిన్ని పథకాలు




సాధించేందుకు గ్రామాల నుంచి పట్టణం వరకు యువత చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని కోరారు మరియు జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీ మద్ది చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ సి.యం.కప్-2025-26 లో యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా ముఖ్యమంత్రి కప్ - 2025 యొక్క 2వ ఎడిషన్ లో తమ ప్రతిభ ను కనబరచాలని కోరారు క్రీడల వల్ల మానసిక ఉల్లాసం మెరుగుపడుతుందని తెలియజేశారు. గ్రామ పంచాయతీ స్థాయి జనవరి 17 నుండి 22 వరకు గ్రామపంచాయతీ స్థాయి ఆటలు, జనవరి 28 నుండి 31 వరకు మండల, మునిసిపల్ స్థాయి, 2026 ఫిబ్రవరి 03 నుండి 07 వరకు అసెంబ్లీ నియోజకవర్గం స్థాయి మరియు ఫిబ్రవరి 10 నుండి 14 వరకు జిల్లా స్థాయి క్రీడలను నిర్వహించాలని కలెక్టర్ సార్ ఆదేశించారు. రాష్ట్ర స్థాయికి కామారెడ్డి జిల్లాకు ప్రాతినిధ్యం వహించే ఉత్తమ జట్టును ఎంపిక చేయాలని కలెక్టర్ సార్ ఆదేశించారు. రాష్ట్ర స్థాయి ఎంపికలు 19 ఫిబ్రవరి 2026 నుండి 26 ఫిబ్రవరి 2026 వరకు జరుగుతాయి. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధు మోహన్, కామారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి , జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ. రాజు గారు, అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జైపాల్ రెడ్డి, సెక్రెటరీ కే.పి అనిల్ కుమార్ గారు, హాకీ అసోసియేషన్ ప్రెసిడెంట్ నీలం లింగం గారు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రెటరీ హీరా లాల్ గారు, పేట.టి.యస్ సెక్రెటరీ శ్రీ నోముల మధుసూదన్ రెడ్డి, టి.జి పేట ప్రెసిడెంట్ స్వామి గౌడ్, ఎన్జీవోస్అధ్యక్షుడు శ్రీ. వెంకట్ రెడ్డి బి.సి సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీ. నిల నాగరాజు వివిధ క్రీడ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు మరియు యువతి యువకులు వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు, కాలేజీ మరియు పాఠశాల విద్యార్థులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని సి.యం.కప్-2025 టార్చ్ ర్యాలీని విజయవంతం చేశారు అని జిల్లా యువజన మరియు క్రీడా అధికారి రంగ వెంకటేశ్వర్ గౌడ్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

# ఖమ్మం సీపీఐ బహిరంగ సభను జయప్రదం చేయండి

**– సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్**

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 8:**

భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆవిర్భావానికి వందేళ్లు పూర్తయిన సందర్భంగా ఈ నెల 18న ఖమ్మంలో ఐదు లక్షల మంది కార్యకర్తలతో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ తెలిపారు. ఈ సభను విజయవంతం చేయడానికి కుత్బుల్లాపూర్ మండలం నుంచి వందలాదిగా కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జగద్గిరిగుట్ట చౌరస్తాలో సీపీఐ కుత్బుల్లాపూర్ మండల ఆధ్వర్యంలో గోడపత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉమామహేష్ మాట్లాడుతూ, 1925 డిసెంబర్ 26న కాన్పూర్‌లో ఆవిర్భవించిన సీపీఐ సంపూర్ణ స్వరాజ్యం కోసం తీర్మానం చేసిన పార్టీగా దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిందన్నారు. బ్రిటిష్ పాలన సమయంలో




అనేక కుట్ర కేసులు ఎదుర్కొన్నప్పటికీ భయపడకుండా విద్యార్థులు, యువకులు, కార్మికులు, రైతులను సంఘటితం చేసి ప్రజల్లో చైతన్యం నింపిందని తెలిపారు. బాంబే కార్మికుల సమ్మె, నావికాదళ తిరుగుబాట్లకు నాయకత్వం వహించిన పార్టీ సీపీఐనేనని గుర్తు చేశారు. దున్నేవానికే భూమి, ఇండ్లు లేనివారికి ఇళ్ల పట్టాలు, కార్మిక సంఘాల బలోపేతం, ఉచిత నాణ్యమైన విద్య, వైద్యం, అందరికీ ఉపాధి వంటి నినాదాలతో నిరంతరం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తున్న ఏకైక పార్టీ సీపీఐ అని అన్నారు. నేటి రాజకీయాల్లో డబ్బు, మద్యం ప్రభావం పెరిగిన నేపథ్యంలో నిజమైన ప్రజాస్వామ్య ఎన్నికల కోసం సీపీఐ నిలబడుతోందని, ప్రజా సమస్యలకు ఎర్రజెండానే ప్రత్యామ్నాయమని పేర్కొన్నారు. ఖమ్మంలో జరిగే బహిరంగ సభ ఈ ఉద్యమాన్ని మరింత విస్తృతం చేస్తుందని, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కె.స్వామి, సహాయ కార్యదర్శులు హరినాథ్‌రావు, రాములు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వి.శ్రీనివాస్, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, సీనియర్ నాయకులు సి.వెంకటేష్, దుర్గయ్య, శాఖ కార్యదర్శులు సహదేవరెడ్డి, వెంకటేష్, సీపీఐ నాయకులు ఇమామ్, సామిల్, నరసయ్య, నర్సింలు, జానకిరాములు, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# అశ్వరావుపేటలో శుక్రవారం మంత్రుల పర్యటన

**– రాష్ట్రస్థాయి రైతు సమ్మేళనంలో పాల్గొనున్న తుమ్మల, ఉత్తమ్**

**అశ్వరావుపేట ఆర్ సి, జనవరి 8, తెలంగాణ పత్రిక.**

అశ్వరావుపేట నియోజకవర్గంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విస్తృతంగా పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఉదయం 11గంటలకు హెలికాప్టర్ ద్వారా అశ్వరావు పేటకు చేరుకునే ఇరువురు మంత్రులు, అక్కడ నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి రైతు సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొననున్నారు. రైతు సమ్మేళనం ప్రారంభానికి ముందు, మంత్రి తుమ్మల నాగేశ్వర రావు స్వప్న ప్రాజెక్టుగా నిలిచిన అశ్వరావుపేట అగ్రికల్చర్ వ్యవసాయ కళాశాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. అనంతరం



రైతు సమ్మేళనంలో పాల్గొని,వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ స్టాల్స్, వ్యవసాయ సామగ్రి ఫోటో ఎగ్జిబిషన్లను ఇరువురు మంత్రులు సందర్శించనున్నారు. ఈ కార్యక్రమాల ద్వారా రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానం పై అవగాహన కల్పించను న్నారు. తదుపరి, దమ్మపేట మండల పరిధిలోని సీతారామ ప్రాజెక్టు నాలుగవ పంపును మంత్రులు పరిశీలించనున్నారు. అనంతరం జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టులు మరియు ముఖ్యంగా సీతారామ ప్రాజెక్టు పురోగతి పై సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. ఈ మంత్రుల పర్యటనతో అశ్వరావుపేట ప్రాంతంలో వ్యవసాయ, నీటిపారుదల రంగాల్లో కొత్త ఊపు వచ్చేందుకు అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయపడుతు న్నారు.

# బోధన్ లో తెలంగాణ జేపీసీ మలిదశ ఉద్యమకారుడు కీ.శే సిరిగిరి దిగంబర్ గారికి ఘన నివాళులు

**తెలంగాణ పత్రిక బోధన్ మండలం.**

నిజాంబాద్ జిల్లా బోధన్ మండలంలోని మాతృశ్రీ విద్య సంస్థ డైరెక్టర్ సిరిగిరి దిగంబరావు తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు కోశాధికారిగా తెలంగాణ ఉద్యమంలో తన వంతు పాత్ర వహించారు గత కొన్ని రోజులుగా తాను చనిపోవడం వలన ఈరోజు బోధన్ అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ ఉద్యమకారులందరూ కలిసి దిగంబరావ్ గారి చిత్రపటానికి నివాళులర్పించారు బోధన్ జె ఏ సి మండల అధ్యక్షుడు గోపాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఈరోజు ఉద్యమకారున్ని గుర్తుచేసుకొని దిగంబర్ అమారహై అంటూ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు అదేవిధంగా బోధన్ ఇందుర హైస్కూల్ కరస్పాండెంట్ కొడాలి కిషోర్ కుమార్ మాట్లాడుతూ తనతో పాటు కలిసి తెలంగాణ ఉద్యమంలో పనిచేశాను తనతో పాటు నాకు మంచి సన్నిహిత్యం ఉండేదని ఏదైనా విషయం గురించి చర్చించిన తర్వాత మే మందరం కలిసి ఒకటిన్నర సంవత్సరాలు ఉద్యమంలో పనిచేశాం ఆయన మరణం తీరని లోటుగా కనిపిస్తుంది మాకు ఆయన స్వర్గంలో ఉన్న ఆయనఆత్మ కు శాంతి కలగాలని తెలంగాణ జేపీసీ నాయకులు మరియు ప్రైవేటు విద్యా సంస్థల ప్రిన్సిపల్ కొడాలి



కిషోర్ కుమార్ ఎర్రగడ్డ శ్రీనివాస్ హరీష్. జేఏసీ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి మల్లేష్ విద్యాసాగర్ మరియు తెలంగాణ ఉద్యమకారులు. దిగంబరావ్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన ఆత్మకు శాంతి కలగాలని అందరూ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ కన్నం ఆలీమా



**నర్సంపేట /దుగ్గొండి జనవరి 08 తెలంగాణ పత్రిక**

దుగ్గొండి మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరం, నిర్వహించడం జరిగింది ఈ శిబిరంనకు ముఖ్యఅతిథిగా స్థానిక సర్పంచ్ కన్నం. అలీమా ప్రారంబించారు ఈ శిబిరానికి స్థానిక పశు వైద్యాధికారి డాక్టర్.వి.సోమశేఖర్ పీవీసీ దుగ్గొండి హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పుట్టిన ప్రతి దూడకు గంటలోపు జున్ను పాలు తాగించవలెను దానివలన రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అనంతరం డాక్టర్ బి.బాలాజీ పీ వీ సి తిమ్మంపేట.డాక్టర్ ఎల్. శారద పి వి సి తొగరాయి మాట్లాడుతూ దూడ పుట్టిన 24గంటల లోపల టీటీ ఇంజక్షన్ వేయించుకోవడం వలన ధనుర్వాతం రాకుండా నివారించవచ్చు, ప్రతి రైతు కనీసం 10 గుంటల భూమిలో పచ్చగడ్డి వేసుకోవాలని సూచించారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకం లో రైతులు పశువుల పాకలు నిర్మాణం చేసువాలని సూచించారు, ఈ శిబిరంనకు గోపాలమిత్ర సూపర్వైజర్. యం డి జహంగీర్ గోపాల మిత్రులు. ఇజ్జగిరి కుమారస్వామి, రాజ్ కుమార్ గ్రామ రైతు సోదరులు హాజరైనారు ఈ శిబిరంలో 88పశువులు రాగా 38ఎదకు రాని 29దూడలకు నట్టల నివారణ మందులు 5 గర్భకోశ వ్యాధులు 8 చూడినిర్ధారణ 10 పశువులకు సాధారణ చికిత్సలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది.

## సన్ షైన్ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి వేడుకలు




**చండూర్ తెలంగాణ పత్రిక జనవరి 8**

చండూరు మున్సిపాలిటీలో సన్ షైన్ పాఠశాల నందు సంక్రాంతి పండుగ సందర్భంగా పాఠశాల ఆవరణలో సంక్రాంతి పండుగను ముగ్గుల పోటీలు, పతంగుల పోటీలు, హరిదాసుల వేషధారణలు, గంగిరెద్దుల వేషధారణలు, రైతు కుటుంబం వేషధారణలో విద్యార్థినీ విద్యార్థులు అలరించారు. రంగు రంగుల రంగులతో విద్యార్థినులు రంగ వల్లులను తీర్చిదిద్దిన విధానం అబ్బుర పరిచింది మరియు విద్యార్థులు గాలిపటాలను ఆకాశంలో ఎగురవేస్తూ ఆనందాన్ని వ్యక్తపరిచారు. అదే విధంగా హరిదాసుల వేషధారణ, గంగిరెద్దుల వేషధారణ, రైతు కుటుంబం వేషధారణలో విద్యార్థులు అద్భుతమైన కళా ప్రదర్శనను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న,మాట్లాడుతూ సంక్రాంతి పండుగ విశిష్టతను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. పాఠశాలలో గ్రామీణ వాతావరణాన్ని ఏర్పాటు చేసి సంక్రాంతి పండుగను భోగి మంటల ద్వారా ఎలా జరుపుకుంటారు విద్యార్థిని విద్యార్థుల కు చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ , ప్రిన్సిపాల్ రవికాంత్, రమేష్, లతీఫ్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వరంగల్ నుంచి మేడారంకు సమ్మక్క సారలమ్మ భక్తుల పాదయాత్ర



**ఆత్మకూర్, జనవరి 08, (తెలంగాణ పత్రిక):**

శ్రీ సమ్మక్కసారలమ్మ జాతర సందర్భంగా వరంగల్ నుంచి మేడారంకు భక్తులు భక్తిశ్రద్ధలతో పాదయాత్రను కొనసాగిస్తున్నారు. ఈ పాదయాత్రలో సిరిగిరి మారయ్య, సిరిగిరి దేవి, అస్సం బాజమ్మ, హస్తం కోటమ్మలు ముఖ్య భక్తులుగా పాల్గొని, అమ్మవార్ల నామస్మరణతో గురువారం ఆత్మకూరు మీదుగా ముందుకు సాగుతున్నారు. అమ్మవార్లపై అపారమైన విశ్వాసంతో భక్తులు అడుగడుగునా జై సమ్మక్కజై సారలమ్మ నినాదాలు చేస్తూ పాదయాత్ర కొనసాగిస్తున్నారు. మార్గమధ్యంలో గ్రామాల ప్రజలు భక్తులకు నీరు, ఆహారం అందిస్తూ సహకారం అందిస్తున్నారు. ఈ పాదయాత్ర ఆధ్యాత్మికవాతావరణాన్ని నెలకొల్పుతూ, భక్తి పరవశాన్ని కలిగిస్తోంది. మేడారం చేరుకున్న అనంతరం అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు భక్తులు తెలిపారు. ఈ పాదయాత్రతోసమ్మక్కసారలమ్మల జాతర ప్రాధాన్యత మరింత పెరుగుతోందని స్థానికులు పేర్కొన్నారు.

## అంగరంగ వైభవంగా గురు గంగాధర మహా స్వామి జయంతి మరియు నూతన సర్పంచులకు ఆశీర్వాద మహోత్సవం




సదాశివపేట డిసెంబర్ 8 (తెలంగాణ పత్రిక)

సదాశివపేట మండలం తంగడపల్లి గ్రామంలో వెలిసినటువంటి శ్రీ కోటి బిల్వ లింగేశ్వర మఠం శ్రీ గురు గంగాధర మహాస్వామి ఆశ్రమం జంగమయ్య గుట్ట క్షేత్రంలో శ్రీ గురు గంగాధర మహాస్వామి జయంతిని పురస్కరించుకొని గోపూజ నూతనంగా గురువుగారి మందిర ద్వారపూజ గురువుగారి పాదుకల కు విశేషమైనటువంటి అభిషేక పూజా కార్యక్రమం 108 శ్రీ శ్రీ శ్రీశివయోగి శివాచార్య మహాస్వామి వారి కరకమలములచే నిర్వహించడం జరిగింది. తదుపరి ఆశ్రమ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఎన్నుకో బడినటువంటి వీరశైవ లింగాయత్ మరియు ఆశ్రమ భక్తులు సర్పంచులుగా ఉపసర్పంచులుగా వార్డు మెంబర్లుగా గెలుపొందిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని అప్పగారు వారందరినీ శాలువతో సత్కరించి మంగళ ఆశీస్సులు అందజేశారు. తదుపరి ఆశ్రమ 30వ వార్షికోత్సవం ఫిబ్రవరి రెండో నుండి ఫిబ్రవరి 8 వరకు నిర్వహించే విశేష కార్యక్రమాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉమ్మడి మెదక్ జిల్లా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మహబూబ్నగర్ జిల్లా పలు రకాల జిల్లాల సర్పంచులు ఉపసర్పంచులు వార్డ్ మెంబర్లు వీరశైవ లింగా యత్ సమాజం సంగారెడ్డి జిల్లా సభ్యులు,సదాశివపేట వీరశైవ సమాజం సభ్యులు అర్చక పురోహితులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ కి వినతి పత్రం అందించిన ప్రెస్ క్లబ్ సభ్యులు

- అధ్యక్షులు అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 8

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల టియుడబ్ల్యూజే ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి స్థలం కేటాయి ంచాలని మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ నర్సా గౌడ్ కు ప్రెస్ క్లబ్ సభ్యులు వినతి పత్రం అందించారు అనంతరం సర్పంచ్ మల్లు గారి పద్మ మాట్లాడుతూ త్వరలోనే పాలకవర్గం ఆమోదంతో ప్రెస్ క్లబ్ కోసం స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు పాపగారి యాదగిరి ఎర్ర శ్రీనివాస్ అరిగే రమేష్ సిరిపురం అంజయ్య బొంగు మల్లేశం పల్లె శ్రీనివాస్ గుడి కాడి శ్రీకాంత్ శంకర్ రెడ్డి సంతోష్ చారి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలు తీర్చేందుకే రేజింతల్ గ్రామంలో పల్లె బాట....

- విద్యుత్ డి ఈ నెహ్రూ నాయక్...



సదాశివపేట, జనవరి 8, (తెలంగాణ పత్రిక)

గ్రామాలలో విద్యుత్ సమస్యలు తీర్చేందుకే పల్లె బాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు.ఎలక్ట్రిసిటీ డి ఈ నెహ్రూ నాయక్ అన్నారు. గురువారం మండలంలోని రేజింతల గ్రామంలో విద్యుత్ పల్లె బాట ద్వారా గ్రామంలోని సమస్యలను సర్పంచ్ ఆశి రెడ్డి వారి సభ్యులు గ్రామ విద్యుత్ సమస్యలను తెలియజేశారు. , ఈ సందర్భంగా ఏ డి వీరా రెడ్డి ,ఏ ఈ మధుసూదన్ రెడ్డి , మరియు లైనమన్ ప్రేమ్ కుమార్ ఇతర సిబ్బంది గ్రామంలో కరెంటు సమస్యలు మరియు కొత్త ట్రాన్స్ఫార్మ్‌లు , కొత్త కరెంటు లైన్లు గల సమస్యలను గ్రామంలో సందర్శించి విడతలవారీగా సమస్యను తీరుస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో , గ్రామ పెద్దలు జి.కిష్టారెడ్డి , నవాజ్ రెడ్డి , రామ్ రెడ్డి మరియు వార్డు సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# సదాశివపేట మున్సిపల్ అభివృద్ధికి కృషి

- సెంట్రల్ లైటింగ్ డివైడర్ పనులను శంకుస్థాపన చేసిన టీజీఐఐసి చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి,ఎమ్మెల్యే చింత ప్రభాకర్
- రూపాయలు 3.50 కోట్ల పనులను ప్రారంభిస్తూ శంకుస్థాపనలు

సదాశివపేట, డిసెంబర్ 8, (తెలంగాణ పత్రిక)





సదాశివపేట పట్టణంలో బుధవారం నాడు ప్రజా సంక్షేమ అభివృద్ధి పథకాల అమలు కోసం అవసరమైన నిధుల మంజూరకు నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, టీజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి పేర్కొన్నారు. సిద్దాపూర్ కాలనీ నుండి ఎమ్మైజి కాలనీ వరకు రూపాయలు 50 లక్షలు నిధులతో పూర్తయిన సెంటర్ లైటింగ్ సిస్టం ప్రారంభోత్సవం, పాత మున్సిపల్ భవనం స్థలంలో కోటి రూపాయలతో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ భవన నిర్మాణం శంకుస్థాపన, 65వ నెంబర్ జాతీయ రహదారి కూడలి నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు రూపాయలు రెండు కోట్ల నిధులతో సెంటర్ లైటింగ్ డివైడర్ భూమి పూజ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం మున్సిపాలిటీలో వివిధ అభివృద్ధి పనులకు 25 కోట్ల నిధులు మంజూరు చేయగా టెండర్ ప్రక్రియ పూర్తయి కొంత అభివృద్ధి జరిగాయన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేసిందని తిరిగి ఆనిధులను టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి మాంజూరు చేయించి మిగిలిపోయిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలని కోరారు. నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం పథకాల్లో అమలుతో పాటు పట్టణ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శివాజీ, మాజీ మున్సిపల్ చైర్మన్లు, మునిపల్లి సత్యనారాయణ, పట్నం సుభాష్, అపర్ణ శివరాజ్ పాటిల్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పట్లూరి నాగరాజు గౌడ్, కొవ్వూరు గౌడ్, పిల్లోడి విశ్వనాథం, గుండు రవికుమార్, ఇంద్రమోహన్, కాంగ్రెస్ నాయకులు చిరంజీవి, బిట్ల ప్రేమ్ కుమార్, వెంకన్న, బి ఆర్ ఎస్ నాయకులు పెద్ద గౌడ్, నాగుల విజయకుమార్, బరాడి శివ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పై మాట్లాడే అర్హత బీఆర్ఎస్‌కు లేదు

- యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్

నర్సంపేట జనవరి 08 తెలంగాణ పత్రిక



పదేండ్లు బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు అధికారంలో ఇస్తే సకాలంలో పనులు పూర్తి చేయకుండా కాలయాపన చేసిన వారికి అభివృద్ధిపై మాట్లాడే అర్హత లేదని నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ అన్నారు.. గురువారం రోజు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ మాట్లాడుతూ, పదేండ్లు మీరు మీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి ఎందుకు సకాలంలో పనులు పూర్తి చేయలేకపోయారో ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు, తీరా అధికారం కోల్పోయి రెండేళ్లు పూర్తయి మున్సిపల్ ఎన్నికలు రానున్న సందర్భంలో ప్రజలపై కపట ప్రేమను చూపించడం సరికాదని మీ తీరును ప్రజలే గమనిస్తున్నారని అన్నారు, 2019 లో ఆడిటోరియంకు శంకు స్థాపనలు చేసి పనులు ప్రారంభించి 2023 వరకు ఐదేండ్లు ఎందుకు పూర్తి చేయలేకపోయారు అని అడుగుతున్నాము, అది మీ అసమర్థత కాదా అదేవిధంగా అంగడిలో ఫిష్, చికెన్, మటన్, పండ్ల మార్కెట్ ను ఒకే చోట నిర్మాణం చేపడతామని పునాదులు వేసి పిల్లర్లను పోసి నిర్మాణాలు చేపట్టకుండా గాలికి వదిలేసింది మీరు కాదని మేము అడుగుతున్నాము, అభివృద్ధి పేర్లతో నాటి నుండి నేటి కోటలు కట్టింది మీరు మీ బీఆర్ఎస్ పార్టీనే అనే విషయాన్ని మరవద్దన్నారు ఇటీవల వచ్చిన పేపర్ ప్రకటనల గురించి మాట్లాడిన మీరు 10కోట్ల్లు పందికొక్కుల పాలునే కథనానికి కారకులు మీరు కదా అని మేము అడుగుతున్నాము సకాలంలో ఆడిటోరియం నాన్ వెజ్, ఫ్రూట్ మార్కెట్ ఎందుకు నిర్మాణం చేపట్టలేకపోయారో ప్రజలకు సమాధానం చెప్పాలి, అభివృద్ధి పేరులతో శిలాఫలకాలు చేసి తూతూ మంత్రంగా నిర్మాణాలు చేపట్టి చేతులు దులుపుకున్న మీకు అభివృద్ధిపై మాట్లాడే హక్కు ఏ మాత్రం లేదు, 2కోట్లతో నర్సంపేట అంగడిలో 2021 మోడల్ వెజిటేబుల్ మార్కెట్ నిర్మింణం చెప్పటి మార్కెట్ ప్రారంభించిన మీరు కూరగాయలు అమ్మే వ్యాపారులకు షాపు నెంబర్లను ఎందుకు కేటాయించ లేకపోయారు, కేవలం మీ కాంట్రాక్టర్ల లబ్ధి కోసం వెజిటేబుల్ మార్కెట్ బిల్డింగ్ నిర్మాణాలు చేపడితే అది తాగుబోతులకు గంజాయి తాగేవాళ్లకు అడ్డాగా మారి దాదాపు నాలుగు సంవత్సరాలు నిరుపయోగంగా ఉన్నది గమనించి మా నాయకుడు నర్సంపేట శాసనసభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి గెలిసిన తర్వాత వెజిటేబుల్ మార్కెట్ ను సందర్శించి కూరగాయల అమ్మే వ్యాపారులతో మాట్లాడి వెజిటేబుల్ మార్కెట్ చుట్టూ గ్రిల్స్ తలుపులను ఏర్పాటు చేసి కూరగాయలు అమ్మే వారికి షాపు నెంబర్లు ఇచ్చి కూరగాయలు అమ్ముకునే సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని తెలియజేస్తున్నాం, బీఆర్ఎస్ ప్రభుత్వం కుమ్మరికుంట నిధులు మంజూరు చేస్తే మా కాంగ్రెస్ పార్టీ దాన్ని అడ్డుకున్నదంటూ కేసులు వేసి కోర్టు స్టే తీసుకురావడం జరిగిందని రెండేండ్ల మా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని మా నాయకుడు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పై అసత్య ప్రచారాలు చేసే నాయకులను అడుగుతున్నాం బీఆర్ఎస్ పాలనలో పార్కు అభివృద్ధి చేస్తుంటే అడ్డుపడ్డది ఎవరు నిరూపించాలని, బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు మాట్లాడుతూ ఏదైనా అంశంపై మాట్లాడే ముందు దాని గురించి తెలుసుకొని మాట్లాడాలని మాట్లాడిన వారికి నేను ఒకటే చెప్పదలుచుకున్న నేను కాదు మా నాయకుల దగ్గరికి వెళ్లి అడిగేది తెలుసుకునేది మీరు మీ నాయకుల దగ్గరికి వెళ్లి అడగండి పదేండ్లు మనపై నమ్మకంతో ప్రజలు మనకు అధికారాన్ని కట్టబెడితే ప్రజలకు ఉపయోగపడే నిర్మాణాలు ఎందుకు చేపట్టలేకపోయామని ఎందుకు ప్రజలకు ఇచ్చి అనేక హామీలను నెరవేర్చలేకపోయామని అడిగి తెలుసుకుంటే మంచిదని, బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన హామీలను నిన్న టిఆర్ఎస్ పార్టీవాళ్లు చూపించిన బ్రోచర్‌లో ఉన్నవి కొన్నిటిని వారికి గుర్తుచేయదలు చుకున్నాను రూపాయలు 53 కోట్లతో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు హామీ ఏమైంది, 18 కోట్లతో పట్టణంలో ఫుట్ పాత్ నిర్మాణం ఏమైంది, ఎన్ ఎ ఎ సి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏమైంది, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏమైంది, మైనార్టీ బాలికల కోసం రెసిడెన్షియల్ స్కూల్ ఏమైందో పట్టణ ప్రజలకు సమాధానం చెప్పాలి అంతే కాకుండా మీరు గతంలో తీసుకొచ్చిన టి యు ఎఫ్ ఐ డి సి నిధుల పనుల చేజిక్కించుకున్న మీ పార్టీ కాంట్రాక్టర్ సకాలంలో పనులు చేయకపోతే ఆ నిధులు ల్యాప్స్ అయిన విషయం కూడా గుర్తుంచుకోవాలని అన్నారు, నర్సంపేటలో అభివృద్ధి జరగడం లేదంటూ మా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పై అసత్య ప్రచారాలు చేస్తున్న నాయకులారా గుర్తుంచుకోండి నేడు నర్సంపేట పట్టణంలో జరుగుతున్న అభివృద్ధిని పట్టణ ప్రజల గుర్తిస్తున్నారు సరైన సమయంలో సరైన పద్ధతిలో మీకు మీ పార్టీకి చెందిన నాయకులకు సరైన బుద్ధిని చెబుతారని, రానున్న రోజుల్లో జరిగే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాలు నర్సంపేట మున్సిపాలిటీపై ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నర్సంపేట పట్టణ యూత్ అధ్యక్షులు ఎస్కే షఫిక్, పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేడబోయిన కుమార్, పట్టణ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మహమ్మద్ సల్మాన్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు కొర్ర రాహుల్, పున్నం రాజు, భూక్య గణేష్, దూసరి కరుణాకర్, దేవ, అరుణ్, సాయి, ప్రశాంత్, శివ, తదితరులు పాల్గొన్నారు..

# ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలి

- మద్యం సేవించి వాహనాలు నడపవద్దు
- డ్రైవింగ్ లైసెన్ లేకుండా వాహనాలు నడపవద్దు
- మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వొద్దు
- సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 08 (తెలంగాణ పత్రిక):





ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ సూచించారు. రోడ్డు సురక్ష అభియాన్ / రహదారి భద్రత అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ ఎస్ఐలు విజయభాస్కర్, ఉమేష్, మరియు ట్రాఫిక్ సిబ్బందితో కలిసి సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు సిద్దిపేట పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద సిద్దిపేట ట్రాఫిక్ పిఎస్ సిబ్బంది వినూత్న రీతిలో ఆర్ కే - టెడ్డి ఈవెంట్స్ వారితో కలిసి హెల్మెట్ ధరించిన ద్విచక్ర వాహనదారులకి మరియు సీట్ బెల్ట్ ధరించిన ఫోర్ వీలర్ వాహనదారులకి గులాబీ పువ్వును అందిస్తూ వారిని అభినందిం చడం జరిగింది. అలాగే వాహనదారులకు ప్లకార్డులు ప్రదర్శిస్తూ హెల్మెట్ ధరించాలని, సీట్ బెల్ట్ ధరించాలని, రత్నాల మద్యం సేవించి వాహనాలు నడపడం చట్ట ప్రకారం నేరమని అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలో ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా వాహనాలు నడిపి గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సైలు విజయ భాస్కర్, గోపాల్ రెడ్డి, ఉమేష్, మల్లేశం, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ రెడ్డి మోహన్, కానిస్టేబుల్ శ్రీనివాస్ అఖిల్ మరియు ఆర్కే టెడ్డి ఈవెంట్స్ ఆర్గనైజర్ పరుశురాములు అతని సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి ఇంట ఆత్మీయ 'మాధురి'యం..!



**- స్వరాజ్యమ్మ... శ్యామలమ్మల పర్యవేక్షణలో పసందైన వంటకం!**

తెలంగాణ పత్రిక జనవరి 8 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

ఖమ్మం: అధికార హోదా కన్నా ఆత్మీయతకే పెద్దపీట వేస్తోంది తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నివాసం. సంక్రాంతి పండుగ అంటే కేవలం వేడుక మాత్రమే కాదు, తోటి మనుషుల నోరు తీపి చేయడమే అసలైన పండుగ అని చాటుతున్నారు



ఆయన సతీమణి మాధురి. ప్రతీ ఏటా తమను నమ్ముకున్న వారికి రుచికరమైన పిండివంటలు అందించే ఆనవాయితీని ఈ ఏడాది కూడా కొనసాగిస్తున్నారు. అమ్మ... అత్తమ్మల పర్యవేక్షణలో.. ఆప్యాయత వడ్డన ఈసారి పిండివంటల తయారీలో ఒక ప్రత్యేకత సంతరించుకుంది. తన అత్తమ్మ స్వరాజ్యమ్మ... అమ్మ శ్యామలమ్మల పర్యవేక్షణలో ఈ వంటలను సిద్ధం చేయిస్తున్నారు. కుటుంబంలోని ఈ ఇద్దరు పెద్దల సమక్షంలో... పాతకాలపు రుచులు ఉట్టిపడేలా వంటశాల సందడిగా మారింది. హైదరాబాద్ నుంచి ప్రత్యేకంగా ఇక్కడికి వచ్చి... మరీ ముఖ్యంగా ఇంట్లోని పెద్దల మార్గనిర్దేశంలో ఈ వంటకాలు చేయించడం విశేషం. ఘుమఘుమలాడే పసందైన రుచులు ఖమ్మం శ్రీనగర్ కాలనీలోని



మంత్రి క్యాంప్ కార్యాలయం ప్రస్తుతం ఓ పెద్ద వంటిల్లులా మారిపోయింది. నేతి అరిసెలు.. ఫ్లవర్ బాదుషాలు... మిక్చర్...నెలవంకలు వంటి నోరూరించే రుచులు అక్కడ సిద్ధమవుతున్నాయి. "మా కోసం నిరంతరం శ్రమించే సిబ్బంది కూడా మా కుటుంబ సభ్యులే" అని మాధురి పేర్కొన్నారు. బయట కొన్న స్వీట్ల కంటే తమ చేతులతో చేసి పెట్టే వంటకాల్లోనే నిజమైన ప్రేమ ఉంటుందని ఆమె నమ్మకం. ఏడాది పొడవునా పంచే అనురాగం పొంగులేటి కుటుంబానికి పదిమందితో ప్రేమను పంచుకోవడం ఎప్పటి నుంచో ఉన్న అలవాటు. వేసవిలో ఆవకాయ పచ్చడి... ప్రతీ సంక్రాంతి పండుగ వేళ పిండివంటలు పంపడం ఆ కుటుంబానికి ఒక ఆచారంగా మారిపోయింది. ఎన్ని పనులున్నా... తమను నమ్ముకున్న మనుషులను గౌరవించే ఈ సంస్కృతి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అందరి హృదయాలను హత్తుకుంటోంది.

# బీసీలకు చట్టబద్ధమైన బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలి

**-టిఆర్పి పార్టీ డిమాండ్'లాతో పెబ్బేరు తహసీల్దార్ మురళికి వినతి పత్రం అందజేత.**

**-వనపర్తి జిల్లా యూత్ అధ్యక్షులు జి.రవికుమార్.**

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జనవరి 08

పెబ్బేరు పట్టణ కేంద్రం: ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ తరహాలోనే వెనుకబడిన తరగతుల (బీసీ) సమగ్ర అభివృద్ధి కోసం చట్టబద్ధమైన "బీసీ సబ్ ప్లాన్"ను తక్షణమే అమలు చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ వనపర్తి జిల్లా యూత్ అధ్యక్షులు జి.రవికుమార్ కోరారు. ఈ మేరకు వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం కేంద్రంలో టిఆర్పి పార్టీ వ్యవస్థాపకులు అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పిలుపుతో రాష్ట్ర యూత్ అధ్యక్షులు బొడ్డుపల్లి చంద్రశేఖర్ ఆదేశానుసారం మేరకు తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీల సామాజికం, ఆర్థిక, విద్యా అభివృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు, చట్టపరమైన రక్షణ అత్యంత అవసరమని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన



2014 నుంచి ఇప్పటి వరకు బీసీల కోసం బడ్జెట్‌లో కేటాయించిన నిధులను పూర్తి స్థాయిలో ఖర్చు చేయకుండా మిగులు చూపడం వల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ పార్టీ బీసీలకు ప్రతి బడ్జెట్‌లో రూ.20 వేల కోట్లు కేటాయిస్తామని, ఇచ్చిన హామీని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీల జనాభా నిష్పత్తికి అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం 50 శాతం పైగా నిధులు కేటాయించాలన్నారు.అలాగే బీసీల కోసం కేటాయించిన నిధులు పక్కదారి పట్టకుండా ఉండేందుకు "బీసీ సబ్ ప్లాన్"కు చట్టబద్ధత కల్పించాలని కోరారు. విద్యా రంగంలో ప్రతి మండలంలో బహుజన గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేయాలని, విదేశీ విద్యానిధి పథకాన్ని మరింత సరళతరం చేయాలని సూచించారు. నిరుద్యోగ బీసీ యువతకు, సంప్రదాయ కుల వృత్తులపై ఆధారపడిన వారికి ఎలాంటి షరతులు లేకుండా సబ్సిడీతో కూడిన రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుల గణనలో బీసీలకు సంబంధించిన నివేదికను తక్షణమే బహిర్గతం చేయాలని కోరారు. కేవలం నినాదాలతో కాకుండా,నిధులతో కూడిన చట్టబద్ధమైన బీసీ సబ్ ప్లాన్ ద్వారానే బీసీలకు నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండలం టిఆర్పి పార్టీ నాయకులు పూజారి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్

తెలంగాణ పత్రిక జనవరి 08:

రాజేంద్రనగర్ శాసనసభ సభ్యుడు టి. ప్రకాష్ గౌడ్ ను గురువారం నాడు నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ బొమ్మ దవణాకర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు.తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వైకుంఠ ద్వార దర్శనం అనంతరం స్వామివారి ప్రసాదాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ భగవాన్ శ్రీ వెంకటేశ్వర స్వామివారి కటాక్షంతో రాజేంద్రనగర్ ప్రజలందరికీ శాంతి, సుఖం, సుభిక్షం కలగాలి.ప్రజల సేవే నా ధర్మం. అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రజల జీవిత



స్థాయిని మరింత ఎత్తుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తున్నాను. ప్రతి గ్రామం అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని మా లక్ష్యం," అని పేర్కొన్నారు.తదనంతరం నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే మా ప్రధాన ధ్యేయం.పెద్దగోల్కొండ గ్రామం సహా పరిసర ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యేతో విశ్లేషణాత్మక చర్చ జరిగింది.మౌలిక సదుపాయాలు,రోడ్లు,నీటి సౌకర్యాలపై దృష్టి సారించాలనే అంశాన్ని ప్రస్తావించాము.అభివృద్ధితో పాటు ఆధ్యాత్మికత,సామాజిక సామరస్యాన్ని కాపాడేందుకు మా వంతు కృషి చేస్తాం," అని తెలిపారు.

# రక్తదానం చేసి తలసేమియా వ్యాధి చిన్నారులను కాపాడాలి

**-మెగా రక్తదాన శిబిరంలో యువత ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలి**

**-జిల్లా సూపరిడెండ్ ఆఫ్ పోలీస్ రాజేష్ చంద్ర ఐపిఎస్**

కామారెడ్డి, జనవరి 8,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సూపరిడెండ్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్),ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం సోమవారం (12-01-2026) రోజున లక్ష్మీ దేవి గార్డెన్స్ లో ఉదయం 09 గంటల నుండి నిర్వహిస్తున్న మెగా రక్తదాన శిబిరానికి సంబంధించిన పోస్టర్లను సూపరిండెండ్ ఆఫ్ పోలీస్ రాజేష్ చంద్ర ఐపిఎస్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాజేశ్ చంద్ర ఐపిఎస్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా యువత తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహిస్తున్న ఈ మెగా రక్తదాన శిబిరంలో పాల్గొని ఎక్కువ సంఖ్యలో రక్తదానం చేయాలని పిలుపును ఇచ్చారు. 2023 నుండి 2025 వరకు ఐదు వేల యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని,తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మెగా



రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నామని ఎస్పి రాజేశ్ చంద్ర కి ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా తల సేమియా పురస్కారం 2026 ను ఎస్పీ కి అందజేయడం జరిగింది. చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్,ఆసియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సాధించిన కామారెడ్డి రక్తదాతల సమూహ సభ్యులు డాక్టర్ బాలు,జమీల్,డాక్టర్ అనీల్, డాక్టర్ వేదప్రకాష్,ఎర్రం చంద్రశేఖర్, గంప ప్రసాద్,పర్శ వెంకటరమణ లను ప్రత్యేకంగా అభినందించారు.

## దౌల్తాబాద్ లో వీధి కుక్కలు సుమారుగా 20 బాలుడి పై విరుచుకపడ్డాయి

సంగారెడ్డి జనవరి 08 తెలంగాణ పత్రిక ప్రతినిధి...



సంగారెడ్డి జిల్లా ఆత్మకూరు మండలం దౌల్తాబాద్ లో వీధి కుక్కలు కరిసిన బాలుని జిల్లా ఆసుపత్రిలో సంగారెడ్డి చికిత్స చేయడం జరిగినది. బాలుడికి ఆంటీ బయాటిక్స్ ఇమ్ము యిన్ మరియు ఆంటీ ఇనిమోన్ డ్రగ్స్ పెయిన్ కిల్లర్స్ ఇవ్వడం ద్వారా బాలుడు పరిస్థితి బాగానే ఉంది. ఈరోజు బాలుడిని డిశ్చార్జ్ చేయడం జరిగినది దౌల్తాబాద్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రామామణి మరియు సిబ్బంది బారోడిని ఆధ్వర్యంలో వంశీ తగు చర్యలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజలందరూ వీధి కుక్కల పట్ల జాగ్రత్తగా ఉండాలని పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని వైద్యశాఖ ఆరోగ్య శాఖ తరపున ప్రజలందరినీ కోరుచున్నాము. ఎవరైనా కుక్క కాటుకు గురైనప్పుడు ఆలస్యం చేయకుండా వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో జాయిన్ కావాలని కోరుచున్నాము.

## ఎం.ఎఫ్ మొబైల్స్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 8:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని చింతల్ డివిజన్ రోడా మేస్త్రి నగర్‌ప్రాంతంలో హరూన్ రషీద్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎం.ఎఫ్ మొబైల్స్ షోరూమ్‌ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ, స్థానిక యువత స్వయం ఉపాధి దిశగా ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇలాంటి వ్యాపార సంస్థలు ప్రాంత అభివృద్ధికి తోడ్పడతాయని తెలిపారు. అనంతరం, పుట్టినరోజు జరుపుకున్న బిఆర్ఎస్ యువ నాయకుడు ఇస్మాయిల్‌ను ఎమ్మెల్యే ఆశీర్వదించి, ఆయన రాజకీయ జీవితం మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాక్సూద్ అలీ, బస్వరాజ్, శేఖర్ రావు, వాహిద్, మూసా ఖాన్, సాజిద్, ఇస్మాయిల్, ఇర్ఫాన్, అల్లావుద్దీన్, రమ్మీ గౌడ్, గౌస్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా చెక్కుల పంపిణీ



చిలుకూరు జనవరి08: ( తెలంగాణ పత్రిక )

మండలంలోని ఆర్లగూడెం గ్రామం లో ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన కింద ప్రయోజనదారులకు క్లైమ్ చెక్కులను తెలంగాణ గ్రామీణ బ్యాంకు చిలుకూరు శాఖ వారు మృత్యువాత పడ్డ ఖాతాదారుల కుటుంబ సభ్యులు కన్నెకంటి సైదులు. ముదిగొండ సతీష్. షేక్ సలీం పాషా లకు మూడు బీమా క్లైమ్ చెక్కులను బాధితులకు బ్యాంక్ అధికారులు అందించినారు. ఈ పథకం ద్వారా ప్రతి సభ్యుని కి మరణం సంభవించిన సందర్భంలో. రూ. 2 లక్షల భీమ ఇన్సూరెన్స్ లు కలిగి ఉండాలని ఎల్డిఎం వెంకట నాగప్రసాద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్. ఫీల్డ్ ఆఫీసర్ అశోక్ రెడ్డి. గ్రామ సర్పంచ్ సమత. ఏపిఎం వీరబాబు. పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్. సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్లు, వి వో ఏ శైలజ, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు,

## నిరుపేద కుటుంబానికి బియ్యం అందజేత

మంచాల జనవరి 08 (తెలంగాణ పత్రిక ):-



మంచాల మండలం కాగజ్ ఘట్ గ్రామానికి చెందిన పంది ప్రదీప్ అనారోగ్యంతో అకాల మరణం చెందాడు.స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన 7వ వార్డు సభ్యులు కందుకూరి నాగేష్ మానవతా దృక్పథంతో ఆ కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం అందజేశారు.ఆ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యురాలు కందుకూరి పుష్పలత,నక్క జంగయ్య, రాజు,యాదగిరి,బుగ్గమ్మ,తదితరులు ఉన్నారు.

# కరీంనగర్ స్మార్ట్ సిటీపై తీగల వంతెనపై విచారణ చేపట్టాలి

– ఆర్.పి.ఐ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ ప్రభుత్వానికి డిమాండ్




కరీంనగర్ టౌన్,జనవరి8(తెలంగాణ పత్రిక)

కరీంనగర్ పట్టణం రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమ్మేశానికి జిల్లా అధ్యక్షుడు కాశిపాక అజేయ్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ మాట్లాడుతూ కరీంనగర్ స్మార్ట్ సిటీ పై తీగల వంతెన నిర్మాణాలపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.కోట్ల రూపాల ప్రజాధనాన్ని వృధా చేశారని కరీంనగర్ స్మార్ట్ సిటీ పనులు ఎక్కడ కనిపించడం లేదని కరీంనగర్ స్మార్ట్ సిటీ పనుల్లో భారీ కుంభకోణం జరిగిందని. అవినీతి జరిగిందని ఆరోపించారు.తీగల వంతెన పనుల్లో భారీ అంచనా వేసి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోచుకొని పంచుకున్నారని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కరీంనగర్ స్మాల్ సిటీ, తీగల వంతెనపైన విచారణ చేపట్టి కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టి. క్రిమినల్ కేసులో నమోదు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. అవినీతి కి పాల్పడిన ప్రజా ప్రతినిధులను వెంటనే అరెస్టు చేయాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్.పి.ఐ) రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ డిమాండ్ చేశారు. లేకుంటే రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా కార్యకర్తలతో స్మార్ట్ సిటీ పై.తీగలు వంతెన నిర్మాణంపై మేమే విచారణ కమిటీ వేస్తామని ఆ విచారణ కమిటీకి రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని అన్నారు. భారీ కుంభకోణం జరిగిందని వెంటనే విచారణ చేపట్టి స్మార్ట్ సిటీ కాంట్రాక్టర్స్ పై తీగల వంతెన కాంట్రాక్టర్స్ పై కేసు నమోదు చేసి జైలుకు పంపి విచారణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కాశిపాక అజయ్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు కారుకురు శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మోగురం మిరియా, మహిళా నాయకురాలు జరజంబుల లలిత, కొమురయ్య ముదిరాజ్ ముత్యం అశోక్ రెడ్డి,లింగయ్య వినోద్ కుమార్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకు జిల్లాలో విద్యార్థులతో భారీ అవగాహనర్యాలీ నిర్వహించిన నేషనల్ లీగల్ సర్వీసెస్ అధారిటీ



తెలంగాణ పత్రిక ,జనవరి 8 సూర్యాపేట

ఈనెల 12వ తారీకు జాతీయ యువజన దినోత్సవం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా లీగల్ సర్వీసెస్ సంస్థ, జిల్లా యంత్రాంగం ,జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినటువంటి కార్యక్రమంలో డ్రగ్స్ నిర్మూలన రోడ్డు ప్రమాదాల నిర్మూలన వంటి అంశాలపై సూర్యాపేటలో 3000 విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు డ్రగ్స్ పట్ల అవగాహన ఎలా అనేది తెలిపి డ్రగ్స్ వంటి వాటికి బానిస కాకుండా యువత మత్తుకు అలవాటు కాకుండా వాటి వలన ఎదురయ్యే సమస్యలు తెలుపుతూ నేటి యువత దేశ భవిష్యత్తుకు ముఖ్యమని సమాజంలో గౌరవప్రదమైన స్థానంలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి లక్ష్మీ శారద గారు, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ గారు, జిల్లా ఎస్పీ నర్సింహగారు ముఖ్య అతిథిగా పాల్గొని నిర్వహించారు.




# కాంగ్రెస్‌కు ఏటిఎంగా సింగరేణి

-మొదటిపేజీ తరువాయి : సింగరేణి సంస్థను కాంగ్రెస్ ప్రభుత్వం ఏటీఎంగా వాడుకుంటూ నిధుల దుర్వినియోగానికి పాల్పడుతుందని టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షుడు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. తెలంగాణ ప్రజల ఉజ్వల భవిష్యత్‌కు సింగరేణి సంస్థను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో 30 వేల మంది యువకులకు తాము ఉద్యోగాలు ఇచ్చినట్లు తెలిపారు. అదే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త ఉద్యోగాల జాడేదని విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు రూ.19 వేల కోట్లు మాత్రమేనని.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో రూ.24 వేల కోట్ల బకాయిలు చెల్లించాల్సిన స్థితి వచ్చిందన్నారు. సింగరేణి రక్షించడానికి, కార్మికులకు జీతభత్యాలు చెల్లించడానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.48 వేల కోట్ల బకాయిలను తక్షణమే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణి గుర్తింపు యూనియన్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ సంఘాలు మెడికల్ బోర్డు ప్రతి నెలలో రెండు పర్యాయాలు నిర్వహిస్తామని చెప్పి గడిచిన 10 నెలల్లో ఒక్క బోర్డు కూడా నిర్వహించలేదని దుయ్యబట్టారు. వేలాది మంది కార్మికులు, వారి కుటుంబాలు తీవ్ర ఆందోళన, అశాంతి, గందరగోళంలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి గుర్తింపు యూనియన్ ఎన్నికల కాల పరిమితి ముగిసినందున తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. యాజమాన్యంతో జరిగే సంప్రదింపులకు అన్ని కార్మిక సంఘాలకు అవకాశం ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి, చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపుకృష్ణ, ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య, అధికార ప్రతినిధి పర్లపల్లి రవి, కోశాధికారి చెల్పూరి సతీష్, కేంద్ర ఉపాధ్యక్షుడు మెడికల్ సంపత్ కుమార్, మంగీలాల్, కూసన వీరభద్రం, ప్రభాకర్ రెడ్డి, సదానందం, 11 డివిజన్ల ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్, ఐలి శ్రీనివాస్, నాగెల్లి సాంబయ్య, మల్రాజు శ్రీనివాసరావు, మేడిపల్లి సంపత్, బండి రమేష్, బడితల సమ్మయ్య, నాగేల్లి వెంకటేశ్వర్లు, గడప రాజయ్య, తుమ్మ శ్రీనివాసరావు, జాఫర్ హుస్సేన్ పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

-సీనియర్ సివిల్ జడ్జ్ నాగమణి

కామారెడ్డి, జనవరి 8, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించకుండా ప్రజలు ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారని. సీనియర్ సివిల్ జడ్జ్ నాగరాణి అన్నారు. బుధవారంకామారెడ్డి జిల్లా కేంద్రంలోని రెయిన్ బో పాఠశాలలోతెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఐటీ అసోసియేషన్ సెక్రెటరీ చెల్లపురం శ్రీకాంత్ని అభినందించారు. వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్,సీట్ బెల్ట్ ధరించి వాహనాల నడపాలని అందరూ లైసెన్స్ కలిగి



ఉండాలని డ్రైవింగ్ లో ఉన్న చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకొని ప్రమాదాల బారి నుండి తప్పించుకొని ముందుకు వెళ్లాలన్నారు. టి ఐ టి ఏ సెక్రెటరీ శ్రీకాంత్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలను ఇచ్చే ముందు ఆలోచించాలని, డ్రైవింగ్ లైసెన్స్ లేని పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని గుర్తు చేశారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని ప్రతి ఒక్కరు ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించాలని ప్రతి సంవత్సరం జనవరిలో నిర్వహించే రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటర్ ఇన్స్పెక్టర్ కృష్ణ తేజ, శ్రావణ్, కోర్టు సిబ్బంది కాజా సంయుల్లా ఖాన్,పాఠశాల ప్రిన్సిపాల్ మనోజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మధ్యాహ్నం భోజన కార్మికుల కు రావలసిన బిల్లులు వెంటనే చెల్లించాలి

-మధ్యాహ్న భోజన కార్మికుల జిల్లా సంఘం అధ్యక్షులు డిమాండ్

కామారెడ్డి ,జనవరి 8, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోమధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పెండింగ్ బిల్లులు, ప్రభుత్వం ఇచ్చిన మాట 10 వేల వేతనం, గ్రీన్ ఛానల్ను అమలు చేయాలి! ఈ కార్యక్రమంలో జిల్లా? అధ్యక్షుడు సోఫియా హేమలత సంగీత అంబవ్వ సువర్ణ హుస్సేన్ బి గోపాల్. బసవయ్య రమేష్. మండల బాధ్యతలు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 54,200 మంది మధ్యాహ్న భోజన నిర్వాహకులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఒక పక్క బిల్లులు సకాలంలో అందక కార్మికులు అప్పులు చేసి పథకాన్ని నిర్వహిస్తూ అనేక ఆర్థిక, మానసిక క్షోభకు గురవుతున్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా పథకం సక్రమంగా నడవలేక పోవడానికి కార్మికులే కారణమని ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తున్నది. జిల్లాకు సుమారు 8 కోట్ల రూపాయల బిల్లులు రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్నవి, వెంటనే విడుదల చేయాలి. అదే వింధంగా ప్రభుత్వము గ్రీన్ ఛానల్ను అమలు చేయాలి లేదా పీఎఫ్ ఎంఎస్ ద్వారా బిల్లులు ఇవ్వాలి. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారము కార్మికులకు 10 వేల వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము. రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల పేదల




విద్యార్థులకు, పౌష్టికాహారంతో పాటు మంచి భోజనాన్ని అందిస్తున్న కార్మికుల పట్ల ఈ ప్రభుత్వము మంచి ఆలోచనతో గతంలో ఇచ్చిన హామీల మేరకు కార్మికులకు వేతనాలు పెంచాలని అదేవిధంగా పౌష్టికాహారంతో పాటు నిత్యవసర వస్తువులు, గ్యాసును సరఫరా చేయాలని కార్మికులకు సామాజిక ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వ రంగంలో నిర్వహించాల్సిన మధ్యాహ్న భోజన పథకాన్ని సంట్రలైజ్డ్ కిచన్ విధానము పేరుతోనే ప్రైవేట్ సంస్థ అయిన అక్షయపాత్ర కు అప్పగించే విధానాన్ని విరమించుకోవాలి. మరియు డ్రస్ కోడ్ తో పాటు కార్మికులకు ప్రొసిడింగ్ ఆర్డర్స్ ప్రభుత్వమే ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలి. కావున ఈ సమస్యలపై అధ్యయనం చేసి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నాము.. డిమాండ్స్ –. మధ్యాహ్న భోజన పథకం పెండింగ్లో ఉన్న కోడి గుడ్లు, 9,10వ తరగతుల, 2000/– వేతనం బిల్లులువెంటనే విడుదల చేయాలి.. కేంద్ర ప్రభుత్వము మధ్యాహ్న భోజన కార్మికులకు 600రూగాలు ఇస్తున్నది సమాన పనికి సమాన వేతనం, కనీస వేతనం 26,000/–లు ఇన్నాలి. మధ్యాహ్న భోజన పథకాన్ని సుప్రీంకోర్టు గైడ్లెన్స్ ప్రకారము ప్రైవేటు సంస్థలకు ఇవ్వరాదు సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని ప్రభుత్వము విరమించుకోవాలి . కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో పెట్టిన ప్రకారం 10,000 రూపాయలు వేతనాన్ని అమలు చేయాలి. విద్యార్థులకు పౌష్టికాహారం అందించలనే లక్ష్యం నెరవేరాలంటే స్లాబ్ రేటు 25 రూాలు ఇవ్వాలి. లేదా విత్యాసర వస్తువులు కోడిగుడ్లు గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలి.కార్మికులకు పని భద్రత కల్పించాలి. గుర్తింపు కార్డు ఇవ్వాలి. తహసిల్దార్ ద్వారా ప్రొసిడింగ్ ఆర్డర్లు ఇవ్వాలి. డ్రెస్ కోడ్ అందించాలి. కార్మికులకు 10 నెలల వేతనం ఇస్తున్నారు. 12 నెలలకు ఇవ్వాలి ప్రతి నెల ఐదవ తేదీ రోజునే బిల్లులు, వేతనాలు చెల్లించాలి, రూ.5 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి. మధ్యాహ్న భోజన పథరానికి గ్రీన్ ఛానల్ ద్వారా విల్లులు వెల్లిందాలి (లేదు) పిఎఫ్ ఎంఎస్ద్వారా ఇవ్వాలిమధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పి.ఎఫ్., ఇఎస్.ఐ., సామాజిక ప్రమాద బీమా సౌకర్యము కల్పించాలన్నారు.

# నిరుపేదల పాలిట 'సంజీవని'.. సత్యం యోగాశ్రమం!

తెలంగాణ పత్రిక ఆదిలాబాద్ బ్యూరో జనవరి 8:

లక్ష్మీపూర్ గిరిజన గూడెంలో దుప్పట్ల పంపిణీ। ప్రతిరోజూ ఉచిత క్రియ యోగా। ఆది, గురువారాల్లో ప్రత్యేక వైద్యం కడెం, జనవరి 08: మారుమూల ప్రాంతాల్లోని గిరిజనులకు, నిరుపేదలకు మెరుగైన ఆరోగ్యం, సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యంగా నిర్మల్ జిల్లా కడెం మండలంలో సత్యం ట్రెడిషనల్ యోగాశ్రమం (మెడిసినల్ ట్రస్ట్) తన సేవా యజ్ఞాన్ని కొనసాగిస్తోంది. నవాబ్ పేట్ పంచాయతీ పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో గురువారం నిర్వహించిన సేవా కార్యక్రమాలు స్థానికుల్లో భరోసా నింపాయి. చలికి అండగా.. ఆశ్రమ సాయం ప్రస్తుత చలి తీవ్రతను తట్టుకోలేక ఇబ్బంది పడుతున్న లక్ష్మీపూర్ గిరిజన గ్రామానికి చెందిన నిరుపేదలకు, వృద్ధులకు ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ రాపెల్లి సత్యం స్వామి ఆధ్వర్యంలో ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు వృద్ధులకు అవసరమైన మందులను అందజేసి వారిలో ధైర్యాన్ని నింపారు. ఆశ్రమంలో ప్రత్యేక సేవల వివరాలు:కేవలం అప్పుడప్పుడు చేసే కార్యక్రమాలే కాకుండా, నిత్యం ప్రజలకు



అందుబాటులో ఉండేలా ఆశ్రమం పలు కార్యక్రమాలను నిర్వహిస్తోంది: ప్రతిరోజూ క్రియ యోగ సత్సంగ్: మానసిక ప్రశాంతత, శారీరక దారుఢ్యం కోసం ఆశ్రమంలో ప్రతిరోజూ ఉచితంగా 'క్రియ యోగ సత్సంగ్' నిర్వహించబడుతుంది. ప్రత్యేక వైద్య దినాలు (ఆదివారం & గురువారం): చలికాలంలో విజృంభించే టైఫాయిడ్, మలేరియా వంటి జ్వరాలకు ఆదివారం మరియు గురువారాల్లో ఉచితంగా మందులు పంపిణీ చేస్తారు. ఉచిత వైద్య సహాయం: ఆర్థిక స్తోమత లేని మారుమూల ప్రాంత వాసులకు ఆశ్రమం ఎల్లప్పుడూ ఉచిత వైద్య సలహాలు, మందులు అందజేస్తుంది. గ్రామానికి గర్వకారణం: సర్పంచ్ జుట్టు శంకరయ్య ఈ కార్యక్రమానికి ముఖ్య



అతిథిగా హాజరైన నవాబ్ పేట్ సర్పంచ్ జుట్టు శంకరయ్య మాట్లాడుతూ.. డాక్టర్ రాపెల్లి సత్యం మారుమూల గిరిజన ప్రాంతాల్లో ఉచితంగా వైద్య సేవలు అందించడం గొప్ప విషయమన్నారు. తమ గ్రామంలో ఇలాంటి మెడిసినల్ ట్రస్ట్ ఉండటం గర్వకారణమని పేర్కొన్నారు. పాల్గొన్న ముఖ్యులు:ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నర్సయ్య, మాజీ సర్పంచ్ రాజన్న, రాజలింగు, వార్డు సభ్యులు పాల్గొన్నారు. అలాగే ఆయుర్వేద వైద్యులు శైలేందర్ రెడ్డి, ప్రతినిధులు వేణుమాధవ్, నాగప్రసాద్, ట్రస్ట్ ట్రెజరర్ మేడి చంద్రశేఖర్, ఆశ్రమ సిబ్బంది మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

## నాచారంలో 86 లక్షల అభివృద్ధి పనులను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

-కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 8 తెలంగాణ పత్రిక

నాచారంలో 86 లక్షల రూపాయల సిమెంటు రోడ్డు నిర్మాణ పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే నాచారం కార్పొరేటర్ తో కలిసి శంకుస్థాపన 33 లక్షల రూపాయలతో సాయి నగర్ చౌరస్తా లో కాంక్రీట్ పలాజో ఈస్ట్ గేట్ వరకు సాయి నగర్ కమ్యూనిటీ హాల్ వరకు నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణానికి 53 లక్షల రూపాయల వ్యయంతో శ్రీ రాఘవేంద్ర నగర్ లోని వీధి నెంబర్3,4,5,7 లలో నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను ఉప్పల్



శాసనసభ్యులు శ్రీ బండారి లక్ష్మారెడ్డి నాచారం డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి శాంతి సాయిజెన్ శేఖర్ తో కలిసి పనులు ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం డ్రైనేజీ పనులు పూర్తిచేసి రోడ్లకు నిధులు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే కు కార్పొరేటర్ కు సాయి నగర్ శ్రీ రాఘవేంద్ర నగర్ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేయడమైనది. ఈ ఈ రమేష్ బాబు డి ఈ ఉమామహేశ్వరి వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు సాయి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శ్రీ రాఘవేంద్ర నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం కప్ జిల్లా యువజనమరియు క్రీడలకార్యాలయం సంగారెడ్డి వారి ఆధ్వర్యంలో ర్యాలీ

సంగారెడ్డి జనవరి 08 తెలంగాణ పత్రిక ప్రతినిధి.....

సంగారెడ్డి లోని జిల్లా యోజన మరియు జిల్లా క్రీడా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ హైదరాబాద్ మరియు జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు సీఎం, కపు. 2025 మార్చ్ ర్యాలీ సంగారెడ్డి లోని ఐబి. నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియం వరకు, ఉదయం 9 గంటలకు ప్రారంభమై జరిగినది ఈ యొక్క ర్యాలీ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా జిల్లా అడిషనల్ కలెక్టర్ బి .పాండు, మరియు డి.ఎస్.పి సత్తయ్య గౌడ్ క్రీడజ్యోతి మరియు ర్యాలీతో ప్రారంభించడం జరిగినది. ఈ యొక్క




ర్యాలీ ఒలంపిక్ సెక్రెటరీ గారు టిజిఎల్ వైద్యనాథ్ గారు ట్రాఫిక్ సిఐ రామకృష్ణారెడ్డి సిఐ రాము నాయుడు, జిల్లా స్పోర్ట్స్ అసోసియేషన్ సెక్రెటరీ వ్యాయామ ఉపాధ్యాయులు సీనియర్ ప్లేయర్స్ కాలేజీ మరియు పాఠశాల విద్యార్థులు స్పోర్ట్స్ విద్యార్థులు మరియు యూత్ అధిక సంఖ్యలో పాల్గొని సీఎం కపు 2025 లాడ్జ్ ర్యాలీని విజయవంతం చేయడం జరిగినది. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు కూడా ఆడాలని అలాగే ప్రతి ఒక్కరిలో క్రీడల యొక్క ప్రతిభ ఉండాలని తెలిపారు. ఇలాంటి అప్పుడు సీఎం ఆదేశాల మేరకు కలెక్టర్ ఆదేశాల మేరకు వ్యాలీని నిర్వహించడం జరిగిందని పాండు గారు తెలిపారు.

# ఎన్నికల వీడియోగ్రఫీ పనులు స్థానికులకే ఇవ్వాలి

-స్థానిక వీడియోగ్రాఫర్లకు అవకాశం కల్పించండి, అధికారులకు అసోసియేషన్ విన్నపం

కోదాడ : జనవరి 08(తెలంగాణ పత్రిక)

మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా వీడియోగ్రఫీ బాధ్యతలను కోదాడ పట్టణానికి చెందిన వీడియోగ్రాఫర్లకు ఇవ్వాలని ది కోదాడ ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ నాయకులు కోరారు. గురువారం అసోసియేషన్ అధ్యక్షుడు వనపర్తి వర్మ ఆధ్వర్యంలో ఆర్డీఓ సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ రమాదేవిలకు వినతి పత్రం అందజేశారు. అసోసియేషన్ కు బాధ్యతలు అప్పగించడంతో నైపుణ్యం ఉన్న వారిచే ప్రతి వార్డులోనూ, పోలింగ్ కేంద్రాల వద్ద వీడియో కవరేజ్ చేసేందుకు తమ సభ్యులు సిద్ధంగా ఉన్నారని వివరించారు.



కొంతమంది పైరవీలు చేసుకునే వ్యక్తులకు అప్పగిస్తే నైపుణ్యం లేని వ్యక్తులచే సరిగా పనిచేయని కెమెరాలు తెచ్చి బాధ్యత లేనట్టుగా వ్యవహరిస్తారని వారి దృష్టికి తీసుకువెళ్లారు. అసోసియేషన్ సేవలు



వినియోగించుకోవాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా ఆర్డీవో కమిషనర్ నిబంధనల మేరకు పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి స్వామి, ఉపాధ్యక్షులు వనం ప్రభాకర్, శ్యామల సైదులు, సంఘ సభ్యులు ఎస్ఎస్ శ్రీను, అశోక్, సైదులు, తిరుమల రావు తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ లేబర్ అడ్డ వద్ద ఇందిరమ్మ క్యాంటీన్ ఏర్పాటు చేయాలి

రాజేంద్రనగర్ ప్రతినిధి జనవరి 08 తెలంగాణ పత్రిక.

రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ పట్టణం లో ఇందిరమ్మ క్యాంటీన్ ను ఏర్పాటు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి,రంగారెడ్డి జిల్లా ఏఐటియుసి కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి, శంషాబాద్ మండల ఏఐటియుసి అధ్యక్షులు అన్నెపు ప్రభు, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి జటావత్ నరేష్ నాయక్ కలిసి శంషాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుమన్ రావుకు వినతి పత్రం అందజేశారు. శంషాబాద్ పట్టణ కేంద్రంలో



రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి వలసలు వచ్చి కార్మికులు అధిక సంఖ్యలో వచ్చి అడ్డాల మీద కూలీ పనులు చేస్తున్నారు. అడ్డాల మీద పనులు దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒక పూట తిని తినక చాలీ చాలని కడుపు నింపుకొని జీవిస్తున్నారు. శంషాబాద్ పట్టణ కేంద్రంలో లేబర్ అడ్డాల దగ్గర ఇందిరమ్మ క్యాంటీన్ ఏర్పాటు చేస్తే కార్మికులకు కూలీ పనులు దొరకనిచో కార్మికులు ఇందిరమ్మ క్యాంటీన్ లో ఉదయం టిఫిన్ మరియు మధ్యాహ్నం ఐదు రూపాయల భోజనం చేస్తారు. ఉపవాసం ఉండకుండా కార్మికులు తింటారని కోరుతున్నాట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు అనిత, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుంది.. గజ్జెల్లి వెంకన్న

తెలంగాణ పత్రిక జనవరి 8 ఉమ్మడి ఖమ్మం బ్యూరో

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన విద్యార్థి గోదా శామిత్ కుమార్ ను ఖమ్మం పట్టణంలోని ఆరోగ్య ఆసుపత్రిలో వైద్యశాల అందుకుంటున్న పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్ర రీజనల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ గజ్జెల్లి వెంకన్న గురువారం హామీ ఇచ్చారు. పెనుబల్లి మండలం గణేష్ పాడు గ్రామ శివారులో స్కూలు బస్సు ప్రమాదానికి గురైన సంగతి ఇటీవల తెలిసిందే. విషయం తెలుసుకున్న వెంకన్న ఆసుపత్రికి వెళ్లి వైద్య సేవలు అందుతున్న తీరును వైద్యులుని అడిగి తెలుసుకుని వారికి మనోధైర్యాన్ని



కల్పిస్తూ తల్లిదండ్రులతో మాట్లాడారు. విద్యార్థి ఆరోగ్య పరిస్థితి పైన అందుతున్న వైద్య శిక్ష పైన ఆరా తీసి బస్సు ప్రమాదంలో గాయపడిన బాధ్యతలు ఆరోగ్య పరిస్థితిని ప్రభుత్వం అత్యంత సీరియస్గా తీసుకున్నదని ప్రమాదంలో గాయపడిన వారందరికీ తక్షణమే అత్యుత్తమ వైద్యసేవలు అందించేలా అవసరమైన అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధ్యతలు మరియు వారి కుటుంబ సభ్యులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని ఈ సందర్భంగా వారికి వారు భరోసా కల్పించారు. గాయపడిన వారు త్వరగా పూర్తిస్థాయి ఆరోగ్యంతో కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.

## న్యూ మిలీనియం పాఠశాలలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

హుజురాబాద్ జనవరి 08 (తెలంగాణ పత్రిక)

చిన్నారుల హరిదాసుల వేషాలు.. భోగి మంటలు సంక్రాంతి పండుగ సంబరాల మధ్య న్యూ మిలీనియం విద్యాసంస్థల ఆధ్వర్యంలో ముందస్తు పండుగ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా పంటలు కోతకొచ్చే సమయంలో ధాన్యాన్ని ఇంటికి తీసుకుని వచ్చే రైతన్నలు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో సంక్రాంతి పండుగ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తుంటారు. దీనిలో భాగంగా ప్రతి సంవత్సరం భలే జమ్మికుంట పట్టణంలోని న్యూ మిలీనియం విద్యాసంస్థల ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ ముందస్తు వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల హరిదాసుల వేషాలు గంగిరెద్దులు, భోగి



మంటలు సంక్రాంతి సంబరాల సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ న్యూ మిలీనియం విద్యాసంస్థలలో ప్రతి సంవత్సరం జరిగే పండగల మాదిరిగానే ఈ సంవత్సరం సంక్రాంతి పండుగ వేడుకలను చిన్నారులతో కలిసి నిర్వహించడం జరుగుతుందని సంక్రాంతి పండుగ పర్వదినం ప్రతి ఒక్కరి ఇంటిలో నూతన కాంతులను తేజస్సును తీసుకొని రావాలని ఆకాంక్షించారు.

## బోధన్ ఇందుర్ ప్రైమరీస్కూల్లో రోడ్డు భద్రత మహోత్సవాలలో భాగంగా హెల్మెట్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు




తెలంగాణ పత్రిక బోధన్ మండలం. జనవరి 8.

నిజాంబాద్ జిల్లా బోధన్ మండలంలోని బోధన్ ఇందూర్ ప్రైమరీ స్కూల్లో విద్యార్థులు సంక్రాంతి పండుగ సందర్భంగా పలు రకాల పండ్లను కూరగాయలను చిన్నచిన్న ఇండ్లను నిర్మించారు విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీయడం అలాగే విద్యార్థులకు రోడ్డు పై వాహనాలను మైనర్ బాలు బాలికలు ద్విచక్ర వాహనాన్ని నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకొని వారి యొక్క తల్లిదండ్రులకు కూడా శిక్ష విధించడం జరుగుతుందని బోధన్ ఎసిపి శ్రీనివాస్ మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా వాహనాన్ని నడపకూడదు ప్రతి ఒక్కరు హెల్మెట్ ను ధరించాలని రోడ్డు ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు పలు సూచనలు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోధన్ ఏ.సిపి శ్రీనివాస్ బోధన్ టౌన్ సిఐ వెంకట్ నారాయణ ఆర్టీవో సిఐ. శ్రీనివాస్ మరియు ఇందూర్ స్కూల్ ప్రిన్సిపల్ కొడాలి కిషోర్ కుమార్ మరియు ప్రైవేట్ విద్యా సంస్థల ప్రిన్సిపల్ శ్రీనివాస్ హరీష్ ఈ రోడ్డు భద్రోత్సవ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## టెట్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహణ

-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 8



టెట్2026 పరీక్షల నిర్వహణలో భాగంగా గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అబ్దుల్ కలాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నలాజికల్ సైన్సెస్‌లో నిర్వహించిన టెట్ పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఈ పరీక్షా కేంద్రంలో సెషన్×కు మొత్తం 100 మంది అభ్యర్థులు కేటాయించగా, అందులో 87 మంది హాజరై 13 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. అదే విధంగా సెషన్××కు 100 మంది అభ్యర్థులు కేటాయించబడగా, 56 మంది హాజరై 44 మంది గైర్హాజరయ్యారని కలెక్టర్ వివరించారు. రెండు సెషన్లలోనూ పరీక్షలు ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రంలో భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టడంతో పాటు, పరీక్షా నియమ నిబంధనలు కట్టుదిట్టంగా అమలు చేసినట్లు తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు.

## అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన రాంపూర్ గ్రామ సర్పంచ్



బోధన్ మండలం : తెలంగాణ దినపత్రిక జనవరి 8.

బోధన్ మండలం రాంపూర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ డోలే సాయికుమార్ అకాస్మీకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రానికి సంబంధించిన విద్యార్థుల హాజరు రిజిస్టర్ లను ఆవరణ ఉన్న వంటగది పరిశుభ్రతపై త్రాగునీటి సౌకర్యాలను వంటివి పరిశీలించారు. అంగన్వాడి కేంద్రంలో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం విద్యార్థులు, మూడు సంవత్సరాల వయసు గల చిన్నారులకు మరియు గర్భిణీలు (బాలింతల) కు అందిస్తున్న పోషకాహార పంపిణీ సరపరా విధానాన్ని ఎలా జరుగుతోందనే అంశంపై సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేసి సమగ్రంగా పరిశీలించారు. అంగన్వాడి ఉపాధ్యాయులు విధిగా విద్యార్థులకు గర్భిణీ స్త్రీలకు బాలామృతం, గుడ్లు వంటివి ప్రతినెల పంపిణీ చేయాలని సర్పంచ్ సాయికుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ డోలే సాయికుమార్, ఉపసర్పంచ్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ, అంగన్వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం



## కేటీఆర్ ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 8 తెలంగాణ పత్రిక

మన ప్రియతమా నేత బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి ఆధ్వర్యంలో నంది నగర్ లో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బన్నల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఎదుల్ల కొండల్ రెడ్డి ఇందునూరి రవీందర్ గౌడ్ నర్సింగ్ నేత ఒంటేరు మహేందర్ రెడ్డి తూటి తిరుపతిరెడ్డి వడ్లూరీ రామచందర్ బీరప్ప గడ్డ బాలు తదితరులు పాల్గొన్నారు

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా గాయత్రి సంస్థకు జిల్లాస్థాయి ఆటల పోటీల్లో బహుమతులు




తెలంగాణ పత్రిక జనవరి 8 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన జిల్లాస్థాయి క్రీడా పోటీల్లో గాయత్రి మానసిక దివ్యాంగుల సేవా సంస్థ ప్రతిభ కనబర్చి బహుమతులు గెలుచుకుంది. ఈ సందర్భంగా గెలుపొందిన బహుమతులను ఈరోజు ఖమ్మం జిల్లా కలెక్టర్ దూరిశెట్టి అనుదీప్ మరియు జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారి వేల్పుల విజేత మేడం గాయత్రి మానసిక దివ్యాంగుల సంస్థకు చెందిన మానసిక దివ్యాంగుల పిల్లలకు స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గాయత్రి మానసిక దివ్యాంగుల సంస్థ స్థాపకులు చట్టు నందిని లక్ష్మీనారాయణ, సంస్థ యాజమాన్యం ఆర్. సైదులు శ్రీ మంజుల పాల్గొని పిల్లలను అభినందించారు. అలాగే మానసిక దివ్యాంగుల పిల్లలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఇందూర్ ప్రైమరీ హైస్కూల్లో ఘనంగా సంక్రాంతి వేడుక సంబరాలు



తెలంగాణ దినపత్రిక : జనవరి 8.బోధన్ మండలం

బోధన్ పట్టణంలో ఇందూర్ ప్రైమరీ స్కూల్ నందు కరస్పాండెజ్ కిషోర్ కుమార్ ఆధ్వర్యంలోని విద్యార్థులు, విద్యార్థినిలు ఉపాధ్యాయుల బృందం సంక్రాంతి వేడుకను గురువారం రోజున ఘనంగా .ఉత్సాహంగా జరుపుకున్నారు, ఇందులో భాగంగా పాఠశాల ప్రాంగణాన్ని విద్యార్థినీలు రంగుల ముగ్గులతో , పూలతో అందంగా అలంకరించారు. వేడుక భాగంగా విద్యార్థులు విద్యార్థినిలు రంగవల్లులు వేయడం, గొబ్బెమ్మలు పెట్టడం, సంప్రదాయ దుస్తులు ధరించడం, హరిదాసుల వేషధారణ, భోగి మంటలు వేయడం, గాలిపటాలు ఏర్పరచటం బొమ్మల కొలువు ఏర్పాటు వంటి కార్యక్రమాలు నిర్వహించారు; పాఠశాల నందు ముఖ్యఅతిథిగా ఎసిపి శ్రీనివాసరావు. డిటిఓ సమజేశ్వర్ రావు వేడుకలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏసీపీ పి.శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాలలో ఆవరణలో పల్లెటూరి అలంకరణ తో పండుగ వాతావరణం నెలకొంది,ని తెలిపారు. విద్యార్థులకు సంక్రాంతి వేడుక ద్వారా సంప్రదాయ పండుగ ప్రాముఖ్యతను, సంస్కృతిని విలువలు తెలుసుకుంటారని తెలిపారు. ఈ వేడుక ద్వారా విద్యార్థులకు సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను, సంస్కృతిని నేర్పించడం పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఏసిపి. పీ .శ్రీనివాస్, డి టి ఓ.సమజేశ్వర్ రావు , సీఐ వెంకట్ నారాయణ, మోటార్ వెహికల్ ఇన్స్ పెక్టర్ శ్రీనివాస్ రావు, పాఠశాల కరస్పాండెంట్ కొడాలి కిషోర్ కుమార్, హరి, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు, విద్యార్థినీలు, పత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ల కోసం విస్తృత ప్రచారం

మేడ్చల్ ప్రతినిధి ఉప్పల్ జనవరి 8 తెలంగాణ పత్రిక

ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ల కోసం విస్తృత ప్రచారం ఎంపిక చేసుకున్న 50 జూనియర్ కళాశాల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ అధ్యాపకుల బృందం గత మూడు రోజులుగా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నది జూనియర్ కళాశాలలో ఒత్తిడి నిర్వహణ కెరీర్ గైడెన్స్ మూర్తిమత్వ వికాసం ప్రసార నైపుణ్యాలు మొదలైన అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నది క్విజ్ జామ్ మొదలైన పోటీలనూ నిర్వహిస్తున్నది ఘట్ కేసర్ ఉప్పల్ మల్కాజిగిరి కీసర ఎల్ బి.నగర్ నాగోల్ ప్రాంతాలలో అధ్యాపకులు ప్రచారం చేశారు కళాశాల ప్రిన్సిపాల్




డా.కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం కూడా 100% అడ్మిషన్లు నమోదు చేస్తామన్న ధీమాని వ్యక్తం చేశారు కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.సిహెచ్ సత్యనారాయణ అడ్మిషన్ల ప్రచార కమిటీ దోస్త్ సమన్వయ కర్త జె.విశ్వనాథ్ కుమార్ విద్యావిషయక సమన్వయ కర్త కె.గీత డా.రాజశ్రీ, డా.జి.తిరుపతయ్య డా.ఎస్ యమునారాణి పి.విజయ్ కుమార్ డా.శ్రీనివాసరావు, డా.ఆర్ చంద్రసాగర్ డా.పి.వెంకటేశ్వర్లు ఎల్ అనూష స్రవంతి మొదలగు అధ్యాపకులు పాల్గొన్నారు.



## గొల్లగూడెం నుండి బైపాస్ రోడ్ వరకు సర్వీస్ రోడ్డు పొడిగించాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

సదాశివపేట జనవరి 8 ( తెలంగాణ పత్రిక)

సదాశివపేట మండలం గొల్లగూడెం గ్రామం నుంచి సదాశివపేట బైపాస్ రోడ్డు వరకు సర్వీస్ రోడ్డు నిర్మించాలని కోరుతూ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో గొల్లగూడెం గ్రామ సర్పంచ్ మునిగే సుజాత నవీన్ గ్రామస్తులతో కలిసి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ రహదారికి కేవలం 200 మీటర్ల దూరంలో ఉన్న గొల్లగూడెం గ్రామానికి సరైన రాకపోకల సౌకర్యం లేక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గ్రామంలోని పలువురు కూరగాయలు, పాలు విక్రయిస్తూ జీవనం సాగిస్తుండగా, మరికొందరు వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు చేస్తున్నారని, విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు రోజూ ప్రయాణం చేయాల్సి వస్తోందని పేర్కొన్నారు. గ్రామానికి అండర్‌పాస్ లేకపోవడంతో ప్రతిరోజూ జాతీయ రహదారి దాటాల్సి వస్తోందని, ఈ క్రమంలో గత కొన్ని సంవత్సరాలుగా అనేక



ప్రమాదాలు జరిగి పలువురు ప్రాణాలు కోల్పోయారని, మరికొందరు శాశ్వత అంగవైకల్యం పొందారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామానికి సమీపంలోని నందికంది వద్ద అండర్‌పాస్ రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్నందున, అక్కడి నుంచి గొల్లగూడెం గ్రామం వరకు నిర్మిస్తున్న సర్వీస్ రోడ్డును సదాశివపేట బైపాస్ రోడ్డు వరకు పొడిగించాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. దీనివల్ల గ్రామ ప్రజల ప్రాణభద్రతతో పాటు రాకపోకల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. అలాగే గ్రామంలో మిగిలి ఉన్న అభివృద్ధి నిధులను కూడా మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. 2019లో 30 రోజుల ప్రణాళికలో భాగంగా గొల్లగూడెం గ్రామానికి కొత్త పాఠశాల భవనం మంజూరు కాగా, అప్పటి ప్రభుత్వం రూ.25 లక్షలు మంజూరు చేసిందని తెలిపారు. అందులో రూ.10 లక్షలు మాత్రమే గ్రామానికి వచ్చాయని, ఆ నిధులతో పాఠశాల భవన నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. మిగిలి ఉన్న రూ.15 లక్షలను విడుదల చేసి పాఠశాలకు అదనపు గదుల నిర్మాణానికి సహకరించాలని కోరారు.గ్రామ ప్రజల సమస్యలను సానుకూలంగా పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఈ సందర్భంగా కోరినట్లు సర్పంచ్ మునిగే సుజాత నవీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కోల్కూరీ అశోక్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నీరడి సర్వేశశీ, ఎరుకల సంఘం అధ్యక్షుడు ఏం గోపాల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కల్వకుంట్ల తారక రామారావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టిఆర్ఎస్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి

-ఎమ్మెల్యే తో కలిసి అభయాంజనేయ స్వామి చిత్రపటం బహుకరణ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 8 తెలంగాణ పత్రిక

గుడి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) కు ఉప్పల్ శాసనసభ్యులు బండారు లక్ష్మారెడ్డి చేతుల మీదుగా అభయాంజనేయ స్వామి చిత్రపటాన్ని కేటీఆర్ కు ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ఉప్పల్ నియోజకవర్గంలోని అభయాంజనేయ స్వామి విగ్రహం చాలా అద్భుతంగా ఉందని భక్తిభావం ఉట్టిపడేలా ఉందని కేటీఆర్ ఈ సందర్భంగా



ప్రశంసించారు త్వరలోనే ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి తో కలిసి చిలకనగర్ గుట్టపై కొలువై ఉన్న అభయాంజనేయ స్వామి వారిని స్వయంగా దర్శించుకుంటానని కేటీఆర్ మాట ఇచ్చారు ఈ



కార్యక్రమంలో ఈరెల్లి రవీందర్ రెడ్డి కొంపల్లి రాజ్ కుమార్ శనిగరం తిరుమలేష్ ఫోటోల రాజు అధిక సంఖ్యలో బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జి.ఆర్.సి.లపై జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం లో డి.ఆర్.డి.ఓ. విద్యాచందన

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 8

గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు గృహహింస, లింగ వివక్ష, లైంగిక వేధింపులు, సామాజికఆర్థిక సమస్యలకు గురైనప్పుడు ఎవరిని ఆశ్రయించాలో తెలియక మౌనంగా భరించే పరిస్థితులను మార్చేందుకు జెండర్ రిసోర్స్ సెంటర్లు (జి.ఆర్.సి.) కీలకంగా ఉపయోగపడతాయని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (డి.ఆర్.డి.ఓ.) విద్యాచందన తెలిపారు. జి.ఆర్.సి.ల అమలుపై అవగాహన కల్పించేందుకు గురువారం ఐ.డి.ఓ.సి. సమావేశ మందిరంలో మండల సమాఖ్య పాలకవర్గ సభ్యులు, ఏపియంలు, సోషల్ యాక్షన్ కమిటీ సభ్యులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణను సెర్ప్ జెండర్ అడ్వైజర్, ట్రైనర్ జమున నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తొలి దశలో భద్రాచలం, మణుగూరు, సుజాతనగర్, లక్ష్మిదేవిపల్లి మండలాలకు జెండర్ రిసోర్స్ సెంటర్లు మంజూరయ్యాయని డి.ఆర్.డి.ఓ. తెలిపారు. ఈ సెంటర్ల ద్వారా మహిళలపై జరుగుతున్న హింసకు అడ్డుకట్ట వేయడంతో పాటు, కుటుంబ వేధింపులు, సామాజిక వివక్షను ఎదుర్కొంటున్న మహిళలకు




తక్షణ సహాయం అందించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. మహిళా హక్కులు, సంబంధిత చట్టాలపై అవగాహన కల్పించడం, మానసిక ఒత్తిడికి గురైన బాధితులకు నిపుణుల ద్వారా కౌన్సిలింగ్ సేవలు అందించడం జరుగుతుందని వివరించారు. ఈ సందర్భంగా డి.ఆర్.డి.ఓ. విద్యాచందన మాట్లాడుతూ, గ్రామ, మండల సమాఖ్య సంఘాల్లోని సభ్యులతో సామాజిక కార్యాచరణ కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గ్రామ స్థాయిలో ముగ్గురు, మండల స్థాయిలో ఐదుగురు చొప్పున సభ్యులతో ఈ కమిటీలు ఏర్పాటు చేయబడతాయని చెప్పారు. ఈ కమిటీ సభ్యులకు డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో జెండర్ రిసోర్స్ సెంటర్ల నిర్వహణపై ప్రత్యేక శిక్షణ అందిస్తామని తెలిపారు. జెండర్ రిసోర్స్ సెంటర్లలో ప్రతిరోజూ మహిళల సమస్యలను విని పరిష్కార మార్గాలు సూచిస్తారని, ప్రతి గురువారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జీఆర్‌సీ కేంద్రాల్లో కమిటీ సభ్యులు అందుబాటులో ఉంటారని తెలిపారు. అదేవిధంగా జీఆర్‌సీ కేంద్రాల వద్ద ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేసినట్లు చెప్పారు. డ్వాక్రా మహిళలు లింగ వివక్ష, లైంగిక వేధింపులు, సామాజిక, ఆర్థిక సమస్యలు ఎదుర్కొన్న సందర్భాల్లో ఇక్కడ ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. సామాజిక కార్యాచరణ కమిటీ సభ్యులు మహిళల సమస్యలను సానుభూతితో విని అవసరమైన సూచనలు, సలహాలు అందించడంతో పాటు, అర్హులైన మహిళలకు ప్రభుత్వ పథకాలు అందేలా చురుకైన పాత్ర పోషిస్తారని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డి.పి.ఓ. బి. అనూష , జెండర్ ట్రైనర్ జమున , సెర్ప్ జెండర్ డి.పి.యం. లింగయ్య గౌడ్ , డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ రూప , మండల సమాఖ్య పాలకవర్గ సభ్యులు, సోషల్ యాక్షన్ కమిటీ సభ్యులు, ఏపియంలు డి.ఆర్.డి.ఏ. హెచ్.డి. విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## ఎప్పుడు ఎన్నికలు వచ్చినా పోటీకి సిద్ధంగా ఉండాలి

-కామారెడ్డి మున్సిపాలిటీలో అవినీతి పోవాలంటే బీజేపీ అభ్యర్థులు గెలవాలి

-కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

కామారెడ్డి, జనవరి 8, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

భారతీయ జనతా పార్టీ కామారెడ్డి జిల్లా కార్యాలయంలో కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కామారెడ్డి శాసన సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ ఎప్పుడు ఎన్నికలు వచ్చినా పోటీకి సిద్ధంగా ఉండాలనీ అన్నారు. కామారెడ్డి మున్సిపాలిటీలో అవినీతి పోవాలంటే బీజేపీ అభ్యర్థులు గెలవాలనీ అన్నారు. గత రెండు సంవత్సరాల కాలంలో కామారెడ్డి మున్సిపాలిటీలో



అన్ని విభాగాలలో సాధ్యమైనంత వరకు అవినీతి లేకుండా ప్రయత్నం చేశాననీ, దాదాపు 30 కోట్ల రూపాయల అప్పు తీర్చి సరియైన సమయానికి జీతాలు ఇచ్చే పరిస్థితికి వచ్చిందని అన్నారు. బీజేపీ అభ్యర్థులు గెలిస్తే కామారెడ్డి నీ ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దే అవకాశం ఉంటుందనీ అన్నారు. కార్యకర్తలు అంతా కలిసి పని చేసి బీజేపీ అభ్యర్థులు గెలిచేందుకు పని చేయాలని అన్నారు.

# విస్తృత స్థాయిలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

**-చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా చర్యలు తప్పవు.**

**-హుజరాబాద్ ఏసిపి మాధవి, జమ్మికుంట టౌన్స్ సిఐ రామకృష్ణ గౌడ్**

హుజురాబాద్ జనవరి 08 (తెలంగాణ పత్రిక)

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండల పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, అక్రమ కార్యకలాపాల నియంత్రణ, ప్రజలతో పోలీసుల మధ్య నమ్మకం పెంపొందించడమే లక్ష్యంగా హుజురాబాద్ పోలీస్ డివిజన్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హుజురాబాద్ ఏసీపీ మాధవి స్వయంగా నాయకత్వం వహించగా, జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్, జమ్మికుంట రూరల్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, జమ్మికుంట ఎస్సై ఎం. నాగరాజు, హుజురాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్, సైదాపూర్ ఎస్ఐ, ఇల్లందకుంట ఎస్ఐ క్రాంతికుమార్, టీజీఎస్పీ దళం, సివిల్ పోలీసు



బలగాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామాల్లో పోలీసుల పర్యటన మండల పరిధిలోని గండ్రపల్లి, తనుగుల, వావిలాల, విలాసాగర్ గ్రామాల్లో పోలీసులు కాలినడకన పర్యటించి ప్రజలతో నేరుగా ముఖాముఖీ సమావేశమయ్యారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, అక్రమ ఇసుక రవాణా, అసాంఘిక కార్యకలాపాలు, యువతపై పడుతున్న ప్రతికూల ప్రభావం, రోడ్డు భద్రత, మహిళలువృద్ధుల భద్రత అంశాలపై గ్రామస్థులతో విస్తృతంగా చర్చించారు. పోలీసులు గ్రామాల్లో



తిరుగుతూ సందేహాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేకంగా నిఘా పెట్టారు. గ్రామాల్లో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అక్రమ ఇసుక రవాణాపై దాడులు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రత్యేక తనిఖీలలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న 3 ఇసుకతో నిండిన ట్రాక్టర్లు, అలాగే అక్రమ రవాణాకు సిద్ధంగా ఉన్న 5 ఖాళీ ట్రాక్టర్లు మొత్తం 8 ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు.

## వ్యక్తిగత దూషణపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

భిక్కనూరు, జనవరి 08 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)



భిక్కనూరు పట్టణ కేంద్రం సమీపంలో బుధవారం రోజున ఫ్యూజన్ హెల్త్ కేర్ ఫార్మా కంపెనీ, ప్రజాభిప్రాయ సేకరణ క్రమంలో మండలంలోని ప్రజ ప్రతినిధులు, రైతులు, యువకులు హాజరు కావడం జరిగింది, ఈసందర్భంగా భిక్కనూరు గ్రామానికి చెందిన అరిగే నర్సింలు పై తిప్పాపూర్ గ్రామ వాసి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తిరుపారి భీమ్ రెడ్డి పలుమార్లు గొడవలు చేయడానికి ప్రయత్నించడం జరిగింది, ఈక్రమంలో పార్టీలను కలుపుతు నువ్వు ముందే వికలాంగుడివి, ఇంకొక కాలు,విరగొట్టమంటావా అని వ్యక్తిగత దూషణలు చేస్తూ నా పైకి రావడం జరిగింది,అక్కడ విధి నిర్వహణలో ఉన్న పోలీస్ సిబ్బంది గొడవ జరగకుండా చూసి పక్కకు పంపించడం జరిగింది,ఈ దూషణ వలన నన్ను అవమానపరుస్తూ వికలాంగుడవని దూషించినందుకు అతనిపై భిక్కనూరు పోలీస్ స్టేషన్ లో గురువారం రోజున ఫిర్యాదు చేయడం జరిగింది.

## విద్యార్థుల ఆలోచన లకు సృజనాత్మకత జోడించిన రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కాటేపల్లిరమణారెడ్డి**

కామారెడ్డి, జనవరి 8, తెలంగాణ పత్రిక (ప్రతినిధి)

విద్యార్థుల ఆలోచనలకు సృజనాత్మకత జోడించిన రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ 53వ జాతీయ బాల వైజ్ఞాని ప్రదర్శనలో భాగంగా కామారెడ్డి లో జరిగిన రెండవ రోజు సైన్స్ ఫెయిర్ కామారెడ్డి ప్రాంత విద్యార్థులలో నూతన పోకడల పట్ల ఆసక్తిని మరియు ఆవిష్కరణల ఆవశ్యకతను తెలియజేసింది కామారెడ్డి పరిసర ప్రాంతాలలోని సుమారు 8 వేలమంది విద్యార్థులు నేడు ప్రదర్శనను తిలికించి రాష్ట్రవ్యాప్తంగా వచ్చినటువంటి ఎనిమిది వందల ఎనభై ప్రదర్శనలను పరిశీలనాత్మకంగా పరిశీలించి కొత్త ఆలోచనలను తెలుసుకోవడమే కాకుండా తాము కొత్త ఆలోచనలను ఏ విధంగా చేసుకోవచ్చు స్ఫూర్తి పొందడం జరిగింది ఈనాటి కార్యక్రమానికి కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి విచ్చేసి ప్రదర్శనలను తిలకించడమే కాకుండా వ్యక్తిగతంగా ఒక్కొక్క విద్యార్థిని ప్రదర్శన పట్ల అవగాహనను పరిశీలిస్తూ ఆ ప్రదర్శనకు ఆలోచనను ఏ విధంగా పొందారో చర్చించడం



జరిగింది విద్యార్థులను ఉద్దేశించి శాసనసభ్యులు మాట్లాడుతూ అవసరం ఆలోచనను రేకెతిస్తుందని కాబట్టి విద్యార్థులు తమ చుట్టూ ఉన్న పరిసరాలను గమనిస్తూ తామ ఎదుర్కొంటున్నటువంటి సమస్యలకు పరిష్కారాన్ని ఆలోచించే దిశగా నిరంతరం కృషి సల్పాలని స్ఫూర్తినింపారు అంతేకాక ముఖ్యంగా వ్యవసాయానికి ప్లాస్టిక్ వ్యతిరేకతకు అలాగే రాబోవు తరాల సస్యశ్యామలత్వానికి అవసరమైన ఆవిష్కరణలను చేయవలసిన గురుతర బాధ్యత భావి భారత సమాజంగా నేటి విద్యార్థుల పైననే ఉన్నదని ఆ దిశగా ఉపాధ్యాయులు విద్యా వ్యవస్థ పని చేయాలని సూచించారు నేటి కార్యక్రమానికి దేశ్పాండే ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఇండియా నుండి మొట్టమొదటగా అమెరికా వెళ్లి ఇంటర్ ప్రిన్యూర్ నో చేపట్టడమే కాకుండా ఎంతోమంది నూతన స్టార్ట్ అప్పులకు ప్రోత్సాహాన్ని అందిస్తున్నటువంటి కల్నల్ నేటివ్ ప్రదర్శనను సందర్శించి విద్యార్థులను ఉత్తేజపరిచి ఆవిష్కరణల ఆవశ్యకతను దానిని సమాజానికి ఏ విధంగా పరిచయం చేయగలము తెలియజేసినారు

అలాగే ఆగస్టు ఫౌండేషన్ ద్వారా పలు కార్యక్రమాలను చేపడుతున్నట్టు ఆగస్ట్రా ఫౌండేషన్ ప్రతినిధి రాజిరెడ్డి విద్యార్థులకు వివరించి వారిలో నూతన ఉత్తేజాన్ని నింపడం జరిగింది విద్యార్థులు పాఠ్యాంశ కార్యక్రమాల ప్రదర్శనలే కాకుండా సుమారు 25 పాఠశాలల నుండి నమోదైనటువంటి విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకోవడమే కాక ఆలోచన రేకెత్తే విధంగా అంగరంగ వైభవంగా రెండవ రోజు సైన్స్ ఫెయిర్ కార్యక్రమాలు కొనసాగినవి ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా విచ్చేసినటువంటి గైడ్ ఉపాధ్యాయులు జడ్జిమెంట్ కొరకు విచ్చేసిన జ్యూరీ మెంబర్లు విజయవంతంగా జరిపినారని జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరాములు మరియు జిల్లా విద్యాశాఖ అధికారి రాజు తెలిపినారు.

## మదీనాగూడ డివిజన్‌లో బీజేపీ 'బూత్ దర్శన్' కార్యక్రమం

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం,జనవరి 08, (తెలంగాణ పత్రిక)



నూతనంగా ఏర్పాటున మదీనాగూడ డివిజన్‌లో బీజేపీ పార్టీ బూత్ స్థాయి కార్యకర్తలను కలుసుకుంటూ, బూత్ కమిటీలను పూర్తి స్థాయి కమిటీలుగా బలోపేతం చేసే లక్ష్యంతో బూత్ దర్శన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం డివిజన్ ప్రధాన కార్యదర్శి రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో సాగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ యువమోర్చా రాష్ట్ర నాయకులు నందనం విష్ణు దత్త్, పాలం శ్రీనివాస్, పాల్గొని బూత్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా హుడా కాలనీ బూత్ నంబర్152ను సందర్శించి, బూత్ అధ్యక్షురాలు కృష్ణవేణి, తో పాటు శ్రీనివాసులు, లత ని కలుసుకున్నారు. బూత్ స్థాయిలో వారు చేస్తున్న సేవలను ప్రశంసిస్తూ చిరు సత్కారం నిర్వహించారు. ప్రతి బూత్ పూర్తిస్థాయిలో చురుకుగా పనిచేసే విధంగా కమిటీలు సమన్వయంతో ముందుకు సాగాలని నాయకులు సూచించారు..

## చెట్టును ఢీ కొట్టిన ఆటో 12 మందికి గాయాలు..



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 8

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామ శివారులో గురువారం రోజున గంభీరావుపేటలోని ఓ ముస్లిం వివాహానికి కామారెడ్డి నుండి గంభీరావుపేటకు ఆటోలో 12 మంది క్యాటరింగ్ కోసం వస్తుండగా ముస్తఫానగర్ గ్రామ శివారులో కుక్కలను తప్పించబోయి ఆటో చెట్టును ఢీకొట్టింది ఈ సంఘటనలో 12 మందికి గాయాలయ్యాయి స్థానికులు 108 సమాచారం ఇవ్వడంతో క్షత గాత్రలను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అక్కడ చికిత్స నిమిత్తం మెరుగైన చికిత్స కోసం కామారెడ్డి ఆసుపత్రికి తరలించారు సమాచారం అందుకున్న పోలీసు సిబ్బంది సాయి రామకృష్ణ, మోహన్, హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తృటిలో పెను ప్రమాదం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## చిల్కానగర్ డివిజన్లోని బీరప్ప గడ్డ ప్రాంతంలో విస్తృతంగా పర్యటించిన కార్పొరేటర్ బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 8 తెలంగాణ పత్రిక

చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ చిల్కానగర్ డివిజన్లోని బీరప్ప గడ్డ ప్రాంతంలో లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం ఎదురుగా, లైబ్రరీ ఎదురుగా, రామాలయం ఎదురుగా ఉన్న వీధులలో డ్రైనేజ్ పైప్ లైన్ పూర్తయిన అన్ని వీధులలో వెంటనే రోడ్డు రెస్టోరేషన్ పనులను పూర్తిచేయాలని వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ అధికారులను ఆదేశించడం జరిగింది. సంక్రాంతి పండుగ లోపు అన్ని వీధులలో రోడ్డు రెస్టోరేషన్ పనులను పూర్తి చేసి ప్రజలకు సంక్రాంతి ముగ్గులు వేసుకునే విధంగా అన్ని రోడ్ల మరమ్మత్తులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం



కలగకుండా పండగకు వారి వారి ఇళ్ళ ముందు ముగ్గులు వేసుకునే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని వాటర్ వర్క్స్ మేనేజర్ సత్యనారాయణ గారిని కోరడం జరిగింది కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బండాల ప్రవీణ్ ముదిరాజ్



సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి కోకొండ జగన్ ముద్దం శ్రీనివాస్ యాదవ్ బాలకృష్ణ గౌడ్ బంటి గౌడ్ బీరప్ప గండ బాలు వాటర్ వర్క్స్ సూపర్వైజర్ ఉపేందర్ బస్తీ వాసులు మొదలగు వారు పాల్గొన్నారు

## వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ లో బాలకృష్ణ నగర్ లో విద్యుత్ సమస్యలు పరిష్కరించండి ఆకారపు అరుణ్ పటేల్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 8 తెలంగాణ పత్రిక



"బస్తీ బాట" కార్యక్రమంలో భాగంగా ఉప్పల్ విద్యుత్ శాఖ ఏ ఈ కిరణ్ కుమార్ తో అరుణ్ పటేల్ కాంగ్రెస్ నాయకులు పర్యటన గురువారం వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ లో ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు పటేల్ విద్యుత్ శాఖ అధికారులతో కలిసి బస్తీ బాట కార్యక్రమం నిర్వహించారు విద్యుత్ స్తంభాలు సింగిల్ ఫేస్ నుండి త్రీఫేస్ కరెంట్ కొత్తగా కేబుల్ వైర్ విద్యుత్ సమస్యలతో ఇబ్బంది పడ్తున్న పలు బస్తీలు కాలనీలలో పర్యటించి అధికారులకు సమస్యలను వివరించారు సానుకూలంగా స్పంచించిన అధికారులు అతిత్వరలో పనులను ప్రారంభిస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖా అధికారులు, బాలకృష్ణ కాలనీ అధ్యక్షులు స్వామి శిబిరా కాలనీ అధ్యక్షులు మహమ్మద్ అశ్వత్ గౌరవ అధ్యక్షులు గొలుసు స్వామి కోశాధికారి నాగరాజు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మసిముక్కు సైదులు యాదవ్ కాసిం గౌడ్ నాగమల్లయ్య బ్రహ్మయ్య శంభు రామచందర్ నాగేష్ అన్న శంకర్ గౌడ్ నరసింహ రాజేష్ బాలాజీ చారి గౌతమ్ భావన చరణ్ పవన్ లింగేష్ రాము మనోజ్ కన్నా శ్యామ్ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# గిరిజన పోడు భూముల సమస్యలకు పరిష్కరిస్తాం

**-రైతులు ఆందోళన చెందవద్దు**

**-తెలంగాణ రైతు కమిషన్ చైర్మన్ ఎం. కోదండరెడ్డి**

కామారెడ్డి, జనవరి 8, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ రైతు కమిషన్ చైర్మన్ ఎం. కోదండరెడ్డి గిరిజన పోడు భూముల సమస్యలపై గిరిజన రైతులతో సమావేశమై, వారికి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. గురువారం గాంధారి మండల కేంద్రంలోనిమారుతి కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పోడు భూముల వాటి సమస్యల పై ఉమ్మడి జిల్లా గిరిజన రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ, పోడు భూముల హక్కులకు సంబంధించిన చట్టాన్ని 2005లో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టగా, 2008లో అమలులోకి వచ్చిందన్నారు. దరఖాస్తులు చేసిన పలువురు రైతులకు ఇప్పటివరకు పాస్‌బుక్కులు రాకపోవడం, కొందరికి మొత్తం విస్తీర్ణానికి కాకుండా తక్కువ ఎకరాలు నమోదు కావడం, హక్కు పత్రాలు ఉన్నప్పటికీ సాగు చేయనివ్వకపోవడం వంటి సమస్యలు ఉన్నట్లు తెలిపారు. అలాగే పోడు భూములపై బ్యాంకు రుణాలు అందకపోవడం, ఫారెస్ట్‌రెవెన్యూ భూముల మధ్య సమస్యలు, పాస్‌బుక్ ఉన్నా పంట రుణాలు రాకపోవడం, ఆన్‌లైన్ వివరాలు లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఆర్ ఓ ఎఫ్ ఆర్కింద ఉన్న పట్టాలు భూభారతి పోర్టల్‌లో కనిపిస్తే చాలా సమస్యలు పరిష్కారమవుతాయని పేర్కొన్నారు. ఈ అంశాలను ఇప్పటికే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లామని, ప్రస్తుతం ప్రక్రియ కొనసాగుతోందన్నారు. ఏవైనా సమస్యలు ఉన్న రైతులు గ్రామసభల ద్వారా దరఖాస్తులు సమర్పించాలని, కొత్త దరఖాస్తులు సమర్పించేఅ అవకాశం నిరంతర ప్రక్రియగా ఉంటుందని తెలిపారు. ఫారెస్ట్, రెవెన్యూ, పోలీస్ శాఖలు సమన్వయంతో పనిచేసి రైతుల సమస్యలు పరిష్కరించాలన్నారు. అడవులను రక్షిస్తూ, సంరక్షించుకోవాల్సిన బాధ్యత కూడా అందరిదని అన్నారు. ఈ సందర్భంగా రైతులు తమ సమస్యలను కమిషన్ చైర్మన్‌కు విన్నవించారు. కొందరికి ఇప్పటివరకు పట్టాలు రాకపోవడం, సాగు చేయనివ్వకపోవడం, పాస్‌బుక్‌లో ఎకరాల తేడాలు ఉండటం, బంజారా భవనాల నిర్మాణానికి అనుమతులు, ఆగిపోయిన పాస్‌బుక్కుల మంజూరు, బోర్లు వేసేందుకు అనుమతులు, బ్యాంకు రుణాలు ఇప్పించాలని చైర్మెన్ దృష్టికి తీసుకెళ్లారు. కమిషన్ సభ్యులు అడ్వకేట్ సునీల్ పోడు భూముల హక్కుల చట్టాలపై సవివిరంగా వివరించారు. సభ్యులు రాములు నాయక్, గంగాధర్, జిల్లా అదనపు కలెక్టర్ విక్టరీ, బాన్స్ వాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఆర్డీఓ నరసింహారెడ్డి, డీఎస్పీ శ్రీనివాస్ రావు, తహశీల్దార్ రేణుక చౌహాన్, రెవెన్యూ, అటవీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## గాంధీభవన్లో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న షబ్బీర్ అలీ




కామారెడ్డి, జనవరి 8, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

హైదరాబాద్ గాంధీభవన్ లో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డిగారి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ గారి అధ్యక్షతన జరిగిన టీపీసీసీ విశ్రుతస్తాయి కార్యవర్గ సమావేశంలో పాల్గొని ప్రసంగించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ ఈ కార్యక్రమంలో మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీ లు, మరియు పీసీసీ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలి

**– ఆత్మకూర్లో తాహసిల్దార్ కు రాజ్యాధికార పార్టీ వినతిపత్రం**



ఆత్మకూర్: జనవరి 08, (తెలంగాణ పత్రిక):

తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పిలుపు మేరకు బీసీ సబ్ ప్లాన్ను చట్టబద్ధంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ఆత్మకూర్ మండల కేంద్రంలో తాసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్ మాట్లాడుతూ, బీసీలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీల తరహాలోనే బీసీలకు సబ్ ప్లాన్ అమలు చేయాలని, జనాభా నిష్పత్తి ప్రకారం బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా, రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ టి యు 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ



చిలుకూరు జనవరి08: ( తెలంగాణ పత్రిక )

మండలంలోని బేతవోలు హైస్కూల్ నందు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్టియు 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ని గురువారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు సురగాని లింగయ్య, ప్రధాన కార్యదర్శి పుట్టపాక నరసింహారావు, మాట్లాడుతూ, సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలని 317 జీవోని రద్దు చేయాలని, జిపిఎఫ్ పెన్షన్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని సిపిఎస్ ని రద్దుచేసి పూర్తిస్థాయిలో పాత పెన్షన్ విధానాన్ని పునర్దించాలని కోరారు, ఈ కార్యక్రమంలో, చిలుకూరు మండలం విద్యాధికారి మాగి గురవయ్య, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యక్షులు ఓరుగంటి నాగేశ్వరరావు, మండల నాయకులు రామిశెట్టి రామ నరసయ్య, కొండ ధనమూర్తి, ముదిగొండ సురేష్, నాగేశ్వరరావు, దొంగరి శ్రీను, కృష్ణ,వెంకటేశ్వర్లు, కరుణాకర్, కొండ రామాంజనేయులు, బెక్కం వెంకటేశ్వర్లు, గండు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు,

## మోత్కుపల్లి నరసింహులు కు కృతజ్ఞతలు తెలిపిన నల్లా రాధాకృష్ణ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 8 తెలంగాణ పత్రిక




ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆరుసార్లు ఎమ్మెల్యేగా మూడు సార్లు మంత్రిగా పనిచేసిన అపార అనుభవం కలిగిన మహోన్నత వ్యక్తి మోతుకుపల్లి నర్సింహులు హైదరాబాద్ నాచారం లోని బహుజన సాహిత్య అక్కడమి కార్యాలయానికి మా ఇంటికి కుడా వచ్చినందుకు మోత్కుపల్లి నరసింహులు కు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపిన బహుజన సాహిత్య అకాడమీ చైర్మన్ తెలంగాణ ఉద్యమ జేఏసీ చైర్మన్ నల్లా రాధా కృష్ణ

## రికార్డు స్థాయిలో రక్తదానం ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా మెగా రక్తదాన శిబిరం








**-ఘనంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి జన్మదిన వేడుకలు**

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి జనవరి 08

వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరం రికార్డు స్థాయిలో విజయవంతమైంది. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో, యువశక్తి ఫౌండేషన్ సమన్వయంతో నిర్వహించిన ఈ శిబిరంలో మొత్తం 482 యూనిట్ల రక్తం సేకరించినట్లు నిర్వాహకులు తెలిపారు. గతంలోనూ ఎమ్మెల్యే మేఘారెడ్డి పుట్టినరోజు సందర్భంగా రికార్డు స్థాయిలో రక్తదానం జరగగా, ఈసారి కూడా అదే స్థాయిలో రక్తసేకరణ జరగడం హర్షణీయమని వారు పేర్కొన్నారు. ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను వనపర్తి నియోజకవర్గం అంతటా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుటుంబ సమేతంగా ముందుగా ఖిల్లా ఘనపురం మండలం గట్టు కాడిపల్లి శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో మండల నాయకులు ఏర్పాటు చేసిన పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అదే విధంగా మానాజీపేట గ్రామ స్టేజీ వద్ద గ్రామస్తులు నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యేకు ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు. వృద్ధులకు అన్నదాన పంపిణీ ప్రారంభం వనపర్తి మండలం చిట్యాల గ్రామ శివారులోని చేయూత అనాధాశ్రమం ఆధ్వర్యంలో వృద్ధులకు భోజన పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అవసరమైన వాహనాన్ని గతంలోనే ఎమ్మెల్యే ఆశ్రమానికి అందజేసిన విషయం తెలిసిందే. జన్మదిన సందర్భంగా పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామంలో అనాధ వృద్ధులకు భోజన పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పామిరెడ్డిపల్లి పాఠశాలలో విద్యార్థులకు మోర్పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. రైతులు, కార్మికులతో పుట్టినరోజు వేడుకలు వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులు, మార్కెట్ యార్డ్ కార్మికుల మధ్య ఏర్పాటు చేసిన పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యే కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికులు కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులతో ప్రత్యేక వేడుకలు వనపర్తి పట్టణంలోని మరికుంటలో గల బాలికల గిరిజన గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యే కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల తక్షణ అవసరాల కోసం తన సొంత నిధులతో రూ.2 లక్షల విలువైన డిజిటల్ బోర్డు ఏర్పాటు చేస్తానని, అలాగే పాఠశాల అభివృద్ధికి రూ.3 కోట్ల నిధులు మంజూరు చేయించామని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, వనపర్తి పట్టణ మున్సిపల్ మాజీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, మాజీ కౌన్సిలర్లు, పట్టణ నాయకులు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు చట్టబద్ధమైన "బీసీ సబ్ ప్లాన్" అమలు చేయాలి

**-టీఆర్పి పార్టీ డిమాండ్ తో వినతి పత్రం అందజేత**

**-వనపర్తి జిల్లా యూత్ అధ్యక్షులు జి.రవికుమార్**

తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండల్ తేదీ 8 జనవరి 2026



ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ తరహాలోనే వెనుకబడిన తరగతుల (బీసీ) సమగ్ర అభివృద్ధి కోసం చట్టబద్ధమైన "బీసీ సబ్ ప్లాన్"ను తక్షణమే అమలు చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ వనపర్తి జిల్లా యూత్ అధ్యక్షులు జి.రవికుమార్ కోరారు.ఈ మేరకు వనపర్తి జిల్లా శ్రీరంగపురం మండలం కేంద్రంలో టిఆర్పి పార్టీ వ్యవస్థాపకులు అధ్యక్షులు,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పిలుపు,రాష్ట్ర యూత్ అధ్యక్షులు బొడ్డుపల్లి చంద్రశేఖర్ ఆదేశాలు మేరకు తహసీల్దార్ కు గురువారం నాడు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీల సామాజికం,ఆర్థిక,విద్యా అభివృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు,చట్టపరమైన రక్షణ అత్యంత అవసరమని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 2014 నుంచి ఇప్పటి వరకు బీసీల కోసం బడ్జెట్లో కేటాయించిన నిధులను పూర్తిస్థాయిలో ఖర్చు చేయకుండా మిగులు చూపడం వల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని విమర్శించారు.కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ పార్టీ బీసీలకు ప్రతి బడ్జెట్లో రూ.20 వేల కోట్లు కేటాయిస్తామని,ఇచ్చిన హామీని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బీసీల జనాభా నిష్పత్తికి అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్లో కనీసం 50 శాతం పైగా నిధులు కేటాయించాలన్నారు.అలాగే బీసీల కోసం కేటాయించిన నిధులు పక్కదారి పట్టకుండా ఉండేందుకు "బీసీ సబ్ ప్లాన్"కు చట్టబద్ధత కల్పించాలని కోరారు. విద్యా రంగంలో ప్రతి మండలంలో బహుజన గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేయాలని, విదేశీ విద్యానిధి పథకాన్ని మరింత సరళతరం చేయాలని సూచించారు.నిరుద్యోగ బీసీ యువతకు,సంప్రదాయ కుల వృత్తులపై ఆధారపడిన వారికి ఎలాంటి షరతులు లేకుండా సబ్సిడీతో కూడిన రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుల గణనలో బీసీలకు సంబంధించిన నివేదికను తక్షణమే బహిర్గతం చేయాలని కోరారు.కేవలం నినాదాలతో కాకుండా,నిధులతో కూడిన చట్టబద్ధమైన బీసీ సబ్ ప్లాన్ ద్వారానే బీసీలకు నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.

## ఫారెస్ట్ అధికారులు ఎక్కడ??

**-కార్పెంటర్ షాపులలో తనిఖీలు కరువు..**

**-అక్రమ కలప రవాణా పట్టింపు లేదా**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 8

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో కలప అక్రమ రవాణాకు అడ్డూ అదుపూ లేకుండా పోయింది. దీంతో కొందరు వృక్ష సంపదను నిలువునా నరికేస్తూ పచ్చదనం లేకుండా పర్యావరణానికి ముప్పు వాటిల్లేలా చేస్తున్నారు. ఈ అక్రమార్కుల దాటికి విలువైన వేప, టేకు, మామిడి, చిగురు, మర్రి, చింత, నీలగిరి, ఊడుగ, రోజ్వుడ్ తదితర వృక్షాలు నేలకొరుగుతున్నాయి. పగటి పూట వృక్షాలను యంత్రాలతో కత్తిరించి చీకటి పడగానే ట్రాక్టర్లలో సామిల్లులకు, బట్టీలకు తరలిస్తున్నారు.అంతేకాకుండా కొన్ని గ్రామాల్లో ప్రభుత్వ భూముల్లో. మరియు గ్రామాల్లో ఇరువైపులా హరితహారం లో పెట్టిన చెట్లు కూడా కొందరు వ్యక్తులు గుట్టుచప్పుడు కాకుండా కత్తరించి సొమ్ము చేసుకుంటున్నారని ప్రజలు పెదవి విరుస్తున్నారు. కలప ను డీసీఎం, ట్రాక్టర్లలో అటవీ, రెవెన్యూ శాఖ అధికారుల కళ్లముందు వెళుతున్నా పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీంతో విలువైన కలప.. కొందరు వ్యక్తులు గుట్టు చప్పుడు కాకుండా కార్పెంటర్ షాపులు, సమ్మర్ మిల్లులలో అక్రమ



కలప తరలిస్తున్నారు. ఏ ఒక్కరోజు కూడా ఫారెస్ట్ అధికారులు తనిఖీలు చేసిన దాఖలు ఎక్కడ కనిపించడం లేదని ప్రజలు మండిపడుతున్నారు.

## గడపగడపకి కాంగ్రెస్ శ్రీరామ కాలనీలో పర్యటించిన కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ రఫీక్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 8 తెలంగాణ పత్రిక

రామంతాపూర్ శ్రీరామ కాలనీ లో పర్యటించిన మహమ్మద్ రఫీక్ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రామంతపూర్ లో ఉత్సాహంగా సాగుతోంది ఇందులో పాల్గొన్న రామంతపూర్ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమంటూ రామంతపూర్ డివిజన్ అధ్యక్షుడు మొహమ్మద్ రఫీక్ ప్రతి గడపకు వెళ్లి వారికి సంక్షేమాభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారు రామంతాపూర్ శ్రీరామ కాలనీ వెలుబుచ్చిన ప్రధాన సమస్యలు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తాగునీటి సమస్య గుంతలుగా ఉన్న రోడ్లు వెయ్యాలని కోరారు మహ్మద్ రఫీక్ మాట్లాడుతూ సమస్యలన్నిటిని ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అధికారులతో చర్చించి సమస్యలన్నిటిని శాశ్వత పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని తెలియడం జరిగింది ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రతినిధి మొహమ్మద్ తోఫిక్ రామంతపూర్ డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సంధ్యారాణి మల్లికార్జున దేవస్థానం చైర్మన్ నామ్ రాజిరెడ్డి పూస సత్తయ్య మొగిలి లింగం బెస్త భాస్కర్ అంగాల సందీప్ గాయత్రి గౌడ్ టాబ్బస్సుమ్



బేగం లఘుసాని శ్రీనివాస్ గౌడ్ భాషపతి కేబుల్ అశోక్ బుగ్గ పరమేష్ చిన్న మమ్మద్ నయీమ్ చోటు బాయ్ శివరాక్ ఎండీ జాంగిర్ ఎన్ ఎస్ యు ఐ సాయి అరబింద్ యాదవ్ ఎండీ షఫీ ఎండీ సిద్దిక్ ఎండీ రియాజ్ తదితరులు

## కాంగ్రెస్ మంత్రులు చేసిన వ్యాఖ్యలను ఖండించిన బీఆర్ఎస్ అధ్యక్షులు జీవీ రామకృష్ణ రావు

కరీంనగర్ టౌన్,జనవరి8(తెలంగాణ పత్రిక)

మానకొండూర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో జీవి రామకృష్ణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ కేటీఆర్‌ను విమర్శిస్తూ చేస్తున్న హడావుడి పూర్తిగా ద్వంద్వ ప్రమాణాలకు నిదర్శనం 'బుద్ధి చెప్పి గడ్డి తినుడు'నే గుర్తుకు తెస్తోందని,అసభ్య పదజాలాన్ని రాజకీయాల్లో మొదటిగా ప్రవేశపెట్టింది కేటీఆర్ కాదని ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా రేవంత్ రెడ్డే కేసీఆర్‌పై అనుచిత భాష వాడుతున్నాడు.రేవంత్ రెడ్డి కేసీఆర్‌పై అసభ్య వ్యాఖ్యలు చేసినప్పుడు కాంగ్రెస్‌కు భాష, నైతికత గుర్తుకురాలేదా,సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారు అనడం తెలంగాణ ఉద్యమాన్ని అవమానించడమే



అదే లాజిక్ ప్రకారం భారత స్వాతంత్ర్యం కూడా లండన్ ఇచ్చిందని అనాలా, తెలంగాణ ఎవరి దయతో కాదు కేసీఆర్ నాయకత్వంతో వచ్చిందని అన్నారు.రాహుల్ గాంధీని కేటీర్ విమర్శించడం లో తప్పేముందని ప్రజలకు ఇచ్చిన హామీలపై ప్రశ్నించడం ప్రతిపక్ష ధర్మం.వరంగల్ సభలో రాహుల్ ఇచ్చిన హామీలు రైతులకు రూ.15,000, భూమిలేనివారికి రూ.12,000, కౌలు రైతులకు ఎకరాకు రూ.15,000, రుణమాఫీ.ఇవి కాంగ్రెస్ వాగ్దానాలే కేటీఆర్ కల్పించలేదు.కాంగ్రెస్ హామీలు మర్చిపోతుంది బీఆర్ఎస్ కాదు.కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రతి రోజు ప్రశ్నిస్తుందని,ప్రశ్నలకు సమాధానం చెప్పలేక అసహనం చూపిస్తోంది కాంగ్రెస్,గాంధీ కుటుంబ నిజాయితీపై ప్రజల్లో అనేక ప్రశ్నలు ఉన్నాయి.నేషనల్ హెరాల్డ్ కేసు న్యాయస్థానాల్లో ఉన్న వాస్తవం కాదా అని,ఇది వ్యక్తిగత దాడి కాదు ప్రజాస్వామ్య ప్రశ్న అని అన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం

**-కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కొలుగూరి సుమంత్**

నర్సంపేట /దుగ్గొండి జనవరి 08 తెలంగాణ పత్రిక

కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తయారు చేయాలన్నదే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని అన్నారు. దుగ్గొండి మండలంలోని రేకంపల్లి గ్రామంలో మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కొలుగూరి సుమంత్...ఈసందర్భంగా కొలుగూరి సుమంత్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణ సౌకర్యం



కల్పిస్తోందన్నారు. ఆర్టీసీ బస్సులను అద్దెకు నడుపుకోడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహిళా సంఘాలకు అవకాశం ఇచ్చారన్నారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లను సంఘాలకు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడంతో పాటు సంఘంలో ఎవరైనా సభ్యురాలు మరణిస్తే ప్రభుత్వం నుంచి రూ.10 లక్షల బీమాను అందిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని ప్రభుత్వాన్ని అభినందించారు... ఈ కార్యక్రమంలో సిఏ రజిత వివో అధ్యక్షురాలు రజిని మహిళలు తదితరులు పాల్గొన్నారు...

## అశోక్ నగర్‌లో నిరుద్యోగుల అరెస్టు.. కాంగ్రెస్ ప్రభుత్వంపై కవిత తీవ్ర విమర్శలు

**-నిరుద్యోగుల అరెస్టు అప్రజాస్వామికమన్న కవిత**
**-అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ అడ్డగోలు హామీలు ఇచ్చిందని విమర్శ**
**-వెంటనే జాబ్ క్యాలెండర్ ప్రకటించి, అందుకు అనుగుణంగా నోటిఫికేషన్లు ఇవ్వాలని డిమాండ్**

జనవరి 08 తెలంగాణ పత్రిక

రెండు లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేయాలంటూ ఆందోళన చేస్తున్న నిరుద్యోగులను అరెస్టు చేయడం దారుణమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ, నిరుద్యోగుల అరెస్టు అప్రజాస్వామికమని అన్నారు. అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ పార్టీ హామీలు గుప్పించిందని విమర్శించారు. ప్రస్తుతం జాబ్ క్యాలెండర్ కోసం నిరుద్యోగులు ఆందోళన



చేస్తుంటే వారిని అరెస్టు చేయడం దుర్మార్గమని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను నమ్మించి మోసం చేసిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినా ఇప్పటివరకు 20 వేలకు మించి ఉద్యోగాలు ఇవ్వలేదని అన్నారు. వెంటనే జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించి, దానికి అనుగుణంగా నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన నిరుద్యోగులను వెంటనే విడుదల చేయాలని ఆమె కోరారు. కాగా, అశోక్ నగర్‌లోని సెంట్రల్ లైబ్రరీ వద్ద నిరుద్యోగులు ఆందోళన చేపట్టారు. వెంటనే జాబ్ క్యాలెండర్‌ను, నోటిఫికేషన్లను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గ్రంథాలయం నుంచి అశోక్ నగర్ చౌరస్తాకు ర్యాలీగా వచ్చారు. పోలీసులు వారిని అడ్డుకోవడంతో తోపులాట జరిగింది. ఆందోళనకారులను చెదరగొట్టిన పోలీసులు కొందరిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

# దర్శి పట్టణ శివారులో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన దర్శి పోలీసులు

**సరైన పత్రాలు లేని 67 మోటార్‌సైకిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.**

జనవరి 08 తెలంగాణ పత్రిక

శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడే లక్ష్యంగా మార్కాపురం జిల్లా ఇంచార్జి ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్., ఆదేశాల మేరకు దర్శి డిఎస్పి బి.లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో దర్శి పట్టణ శివారులోని శివరాజ్ నగర్ ఏరియాలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది. ఈ సెర్చ్ లో దర్శి సీఐ వై. రామారావు సర్కిల్ పరిధిలోని దర్శి, ముండ్లమూరు, కురిచేడు, దొనకొండ ఎస్సైలు మరియు దర్శి ట్రాఫిక్ ఎస్ఐ ఎం మురళి కె కమలాకర్ శివ మరియు త్యాగరాజు, భాషా లు అలాగే సుమారు 50 మంది పోలీసు సిబ్బందితో కలిసి శివరాజ్ నగర్ ను జల్లెడ పట్టడం జరిగింది. ఈ తనిఖీల్లో భాగంగా ముఖ్యంగా గంజాయి గురించి, అలాగే మత్తు పదార్థాల గురించి తనిఖీలు చేయడం జరిగింది.





శివరాజ్ నగర్ ప్రాంతానికి సంబంధించిన అన్ని ఇళ్లలో తనిఖీలు చేపట్టి, సరైన డాక్యుమెంట్లు మరియు నంబర్ ప్లేట్లు లేనటువంటి 67 వాహనం గుర్తించి, ఆ వాహన యజమానులకు కొంతమందికి చలనాలు వేయటం అలాగే రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కల్పించడం కూడా జరిగింది. తదనంతరం దర్శి డిఎస్పి బి. లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సిఐ మరియు ఎస్సైలు మరియు సిబ్బంది అందరూ కలిసి డ్రగ్స్ వద్దు బ్రో అనే నినాదంతో స్థానిక శివరాజ్ నగర్ ప్రజలందరినీ మమేకం చేసి శివరాజ్ నగర్ లోని రోడ్ల నందు గంజాయికి వ్యతిరేకంగా ర్యాలీని కూడా నిర్వహించి, తదుపరి అక్కడి యువత, ఆటో డ్రైవర్లు, వ్యాపారులు, ప్రజల పెద్ద ఎత్తున పాల్గొని డ్రగ్స్ నిర్మూలనకు, గంజాయిని పారదులుదాం"అంటూ ప్రతిజ్ఞ కూడా చేయించడం జరిగింది.గంజాయి మరియు మాదకద్రవ్యాలు వినియోగం వల్ల వ్యక్తిగత జీవితం మాత్రమే కాకుండా కుటుంబాలు, సమాజం మొత్తం నష్టపోతుందని అధికారులు వివరించారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి చదువు, క్రీడలు, ఉపాధి వంటి సానుకూల మార్గాలపై దృష్టి సారించాలని సూచించారు. డ్రగ్స్, గంజాయి విక్రయం లేదా వినియోగానికి పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో యువతులకు ఊరట కల్పించిన ఎమ్మెల్యే

జనవరి 08 తెలంగాణ పత్రిక

మండల తహశీల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో చర్ల రైతు వేదిక నందు ఏర్పాటుచేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్ల వెంకట్రావు హాజరై వారి చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను 29 మంది లబ్ధిదారులకు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు, కళ్యాణ లక్ష్మి పథకాలను



కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రతిష్టంగా తీసుకుందని, ప్రతి నిరుపేదకు ఈ పథకాలు అందే విధంగా చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ పూజారి సామ్రాజ్యం, ఉపసర్పంచ్ కాపుల కృష్ణ , ఏవో లావణ్య, కృష్ణార్జున్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చీమలమర్రి మురళీకృష్ణ, కాపుల నాగరాజు, లంక రాజు, బ్రహ్మానంద రెడ్డి, గుండెపుడి భాస్కర్ రావు, ముమ్మినేని అరవింద్, బండి వేణు, సతీష్ , చీమకుర్తి భద్రం, వల్లి శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అప్పులు తీర్చాలని పురుగుమందు డబ్బాలతో బాధితుల ఆందోళన



చిలుకూరు జనవరి08: ( తెలంగాణ పత్రిక )

మండలం లోని జెర్రిపోతులగూడెం గ్రామాని కి చెందిన తానం రవీందర్ రెడ్డి గ్రామంలో కొంత మంది దగ్గర సుమారు ⁻కోటి అప్పులు చేశాడు. అప్పుల బాధతో నాలుగు నెలల క్రితం ఆత్మహత్య చేసుకున్నాడు. ఆరోజు అప్పులు ఇచ్చిన వారు ఆందోళన చేయడంతో మృతుని తండ్రి అమృతా రెడ్డి నెమ్మదిగా అప్పులు తీర్చుతామని హామీ ఇవ్వడంతో సద్దుమణిగారు. నాలుగు నెలలైనా తమ అప్పులు తీర్చకపోవడంతో బాధితులు గురువారం అమృతా రెడ్డి ఇంటి ఎదుట టెంట్ వేసి ఆందోళన నిర్వహించారు. తమకు న్యాయం చేయకపోతే తామూ చస్తామంటూ పురుగుమందుల డబ్బాలతో ఆందోళన చేశారు. పరిస్థితి గమనించిన జేపీగూడెం, బేతవోలుకు చెందిన కొందరు పెద్దలు జోక్యం చేసుకుని పెద్ద మనుషుల ద్వారా సమస్యను పరిష్కరించుకుందాం అని బాధితులను శాంతపరిచారు. వచ్చే ఆదివారం వారు ఈ సమస్యకు పరిష్కారం సూచించనట్టు సమాచారం.

## నేడు అర్ధవీడులో 'ప్రజా దర్బార్ కార్యక్రమం




జనవరి08: ( తెలంగాణ పత్రిక )

మార్కాపురం జిల్లా గిద్దలూరు నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గౌరవ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి శుక్రవారం ఉదయం 9.30 లకు అర్ధవీడు మండల కేంద్రంలో 'ప్రజా దర్బార్' కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అర్ధవీడు ఎంపీడీఓ కార్యాలయం వేదికగా జరిగే ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి స్వయంగా ప్రజల నుండి అర్జీలను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకోనున్నారు. ప్రజా దర్బార్ కార్యక్రమం లో అర్ధవీడు మండలం క్లస్టర్-1 లోని అర్ధవీడు, బొల్లుపల్లి, దొనకొండ, పాపినేనిపల్లి,పెద్దకందుకూరు ఐదు గ్రామాల ప్రజలు ప్రజా దర్బార్ లో పాల్గొని తమ గ్రామంలోని మౌలిక వసతులు, గ్రామ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావచ్చును. అర్జీదారులు తమ సమస్యకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తుతో పాటు, తప్పనిసరిగా ఆధార్ కార్డు జిరాక్స్ కాపీని మరియు ఇతర సంబంధిత పత్రాలను, ఫోన్ నెంబర్ వేసి జత చేయవలెను.ప్రజల వద్దకే పాలనను తీసుకువెళ్లి, వారి కష్టాలను ప్రత్యక్షంగా తెలుసుకొని అక్కడికక్కడే పరిష్కార మార్గాలను చూపేందుకు నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ లో ఐదు గ్రామాల ప్రజలు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ కార్యాలయం వారు తెలియజేశారు.

## పాదసేవనమే నిజమైన, స్వచ్ఛమైన భక్తి.

**-పొన్నూరు వెంకట శ్రీనివాసులు.**
**-జ్యోతులతో స్వామి నిరాజనలు సమర్పించిన భక్తులు.**

జనవరి08: ( తెలంగాణ పత్రిక )

భగవంతుని పాదాలకు శరణాగతి సమర్పించి మంగళ నీరాజనాలు అర్పించడమే భగవంతునిపై భక్తుల నిజమైన ప్రేమకు నిదర్శనమని టీటీడీ ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. గాంధీరోడ్డులోని గీతా మందిరంలో తిరుప్పావై ప్రవచనాలలో గీతా మందిరం భక్త బృందం జ్యోతులతో స్వామీవారికి మంగళ నీరజనాలు సమర్పించారు. తిరుప్పావై పాశు రాలలో "పోత్తి" పాశురం విశిష్టమైనదని పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. లోకాలను రక్షించే శ్రీకృష్ణ పరమాత్మకు రక్షణ కల్పించాలన్న భక్తుల ప్రేమకు నిదర్శనం ఈ పాశురంలోని అంతరార్థమని వివరించారు. గీతా మందిరం మహిళా భక్త బృందంస్త్ర రాధాకృష్ణులు, గోదాదేవి వేషధారణతో అలరించారు. శ్రీకృష్ణుడు ముందు పూలతో చిట్టి పాదాలను ఏర్పాటు చేసి వాటి చుట్టూ జ్యోతుల వెలిగించి భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. టిటిడి ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో సంతపేటలోని వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న తిరుప్పావై ప్రవచనంలో భాగంగా ఆండాళ్ గోష్టి ఆధ్వర్యంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేంకటేశ్వర స్వామి వారికి జ్యోతులు వెలిగించి మంగళ హారతులు సమర్పించారు.